అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

బుధవారం 14-2-2024 | సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 | సంచిక : 44 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 18 పేజీలు | వెల : 6.50



రైతులపై టియర్ గ్యాస్

జల ఫిరంగుల ప్రయోగం

అష్టదిగ్బంధంలో దేశ రాజధాని

- బారికేడ్లు, సిమెంట్ దిమ్మలతో పోలీసులు అడ్డుకునే యత్నం
- రోడ్లపై ఇనుప మేకులు..సరిహద్దులు మూసివేత
- భారీగా బలగాల మోహరింపు
- ఉద్రిక్తంగా 'ఢిల్లీ చలో'

న్యూఢిల్లీ : అన్నదాతల 'ఢిల్లీ చలో' కార్యక్రమం మంగళవారం ఉద్రిక్తతలకు దారితీసింది. పలు చోట్ల పోలీసుల కన్నుగప్పిన రైతులు బారికేడ్లను ఛేదించుకొని రాజధానిలో ప్రవేశించారు. మరోవైపు వారిని చెదరగొట్టేందుకు పోలీసులు నీటి ఫిరంగులు, భాష్పవాయు గోళాలు ప్రయోగించారు. ముఖ్యంగా హర్యానా-పంజాబ్ సరిహద్దులోనూ, రాజధానిలో ప్రవేశించే ప్రాంతాల్లోనూ యుద్ధ వాతావరణం కన్పించింది. అంబాలాలోని షంభూ సరిహద్దు వద్ద బారికేడ్లను తోసుకొని ఢిల్లీ వైపు దూసుకెళుతున్న యువకులపై పోలీసులు భాష్పవాయు గోళాలను విసిరారు. కొందరు రైతులను అడ్డుకొని నిర్బంధించారు. పంజాబ్, హర్యానా సరిహద్దుల్లో పోలీసులు, పారా మిలటరీ దళాలు పెద్ద ఎత్తున మోహరించాయి. అల్లర్లను అదుపు చేయడానికి వాహనాలను సిద్ధంగా ఉంచారు. భద్రతా వలయాన్ని ఛేదించుకొని పంజాబ్ నుంచి రాజధానికి వస్తున్న రైతులపై హర్యానాలోని జింద్ జిల్లాలో పోలీసులు జులుం ...18లో

తక్షణమే బలగాలను ఉపసంహరించుకోవాలి

- రైతులపై అణచివేతకు ఎస్కేఎం ఖండన
- ఫిబ్రవరి 16న దేశవ్యాప్త నిరసనకు పిలుపు ...17లో



రైతులపై డ్రోన్లతో భాష్పవాయుగోళాల ప్రయోగం



వెంట పడ్తాం.. వేటాడ్తాం..

తెలంగాణ తెచ్చిన కేసీఆర్‌నే తిరగనివ్వరా

- నన్ను చంపితే మీరు ఉంటరా..
- నా కట్టె కాలేవరకు తెలంగాణ కోసం పోరాడుతా..
- మళ్లీ డబుల్ స్పీడ్‌తో అధికారంలోకి వస్తాం..
- అసెంబ్లీ తీర్మానం సరే.. అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలి
- సంపూర్ణమైన నీటి వాటా వచ్చే వరకు కొట్లాడుతాం
- దమ్ముంటే మేడిగడ్డ నుంచి నీళ్లు ఎత్తిపోయాలి
- అసెంబ్లీ అయ్యాక మేం కూడా సందర్శిస్తాం
- రాష్ట్రంలో దద్దమ్మల రాజ్యం
- ఇది రాజకీయ సభకాదు..ఉద్యమ సభ.. : మాజీ సీఎం కేసీఆర్



నవతెలంగాణ-మిర్యాలగూడ(నల్లగొండ)

కృష్ణా జలాల వాటా వచ్చే వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను వెంటపడి వేటాడ్తాం.. అది సాధించే వరకు నిద్రపోనియం.. తెలంగాణ తెచ్చిన కేసీఆర్‌నే తిరుగనివ్వరా.. నా కట్టె కాలే వరకు తెలంగాణ కోసం పోరాడుతా.. అని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. కృష్ణాజలాల వాటా సాధన కోసం మంగళవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని మర్రిగూడ బైపాస్ వద్ద ...3లో

సుద్దపూస మాటలొద్దు

అవినీతి సొమ్ముకక్కిస్తాం

- నల్లగొండకు కాదు.. ముందు అసెంబ్లీకి రండి
- కేసీఆర్ కుట్రలను ప్రజలందరూ తిప్పికొట్టాలి
- తెలంగాణ ప్రజలు, కవులు, కళాకారులు ఆలోచించాలి
- బీఆర్ఎస్ అవినీతికి బీజేపీ కొమ్ము కాస్తోంది
- ఆ రెండు పార్టీలు చీకటి మిత్రులు
- మేడిగడ్డలో నిర్మాణ లోపంతోపాటు, నిర్వహణ లోపం ఉంది : సీఎం రేవంత్

మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజీనుంచి
బి. బసవపున్నయ్య

"కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో జరిగిన అవినీతిని కక్కిస్తాం. రెవెన్యూ యాక్ట్ ప్రకారం నిధులను రికవరీ చేస్తాం. మాజీ ముఖ్యమంత్రి నల్లగొండకు పోవడం కాదు... ముందు అసెంబ్లీకొచ్చి ప్రజల తరపున సమస్యలపై మాట్లాడాలి. సుద్దపూస లాగా బయట కూర్చొని మాట్లాడొద్దు" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి... మాజీ సీఎం కేసీఆర్‌కు చురకలు అంటించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లోని మేడిగడ్డ, అన్నారం సుందిళ్ల, బ్యారేజీలపై బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుట్రలను తిప్పికొట్టాలని ఆయన ప్రజలకు, కవులు, కళాకారులకు పిలుపునిచ్చారు. కేసీఆర్ అవినీతికి కొమ్ముకాస్తున్న బీజేపీని సైతం తిరస్కరించాలని ఆయన కోరారు. ప్రాజెక్టుల్లో ...6లో





పలుకే బంగారమాయెరా..

- లోక్‌సభలో పెదవి విప్పని 9 మంది ఎంపీలు
- వారిలో ఆరుగురు బీజేపీ వారే
- జాబితాలో సన్నీ డియోల్, శతృఘ్న సిన్హా

న్యూఢిల్లీ : 17వ లోక్‌సభలో అసలే పెదవే విప్పని ఎంపీలు ఉన్నారంటే ఆశ్చర్యం కలుగుతుంది కదూ! అవును మరి. వారి పలుకే బంగారం అయిపోయింది. రాజకీయవేత్తలుగా మారిన సినీ నటులు సన్నీ డియోల్, శతృఘ్న సిన్హా కూడా లోక్‌సభలో ఒక్క మాట కూడా మాట్లాడలేదట. ఇలా లోక్‌సభలో తమ గొంతుక వినిపించని ఎంపీలు మొత్తం తొమ్మిది మంది. గురుదాస్‌పూర్ నుండి తొలిసారి బీజేపీ తరపున ఎంపీగా ఎన్నికైన సన్నీ డియోల్ కొన్ని లిఖితపూర్వక అభ్యర్థనలు మాత్రం చేశారట. తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన శతృఘ్న సిన్హా అయితే అది కూడా లేదు. ఆయన ఒక్క మాట మాట్లాడలేదు సరికదా లిఖితపూర్వక అభ్యర్థనలు కూడా అందజేయలేదు.

2019 మేలో సార్వత్రిక ఎన్నికలు జరిగిన తర్వాత 17వ లోక్‌సభ జూన్ 17న తొలిసారిగా సమావేశమైంది. సభలో 543 మంది ఎంపీలు ఉండగా వారిలో తొమ్మిది మంది గత ఐదు సంవత్సరాల కాలంలో ఏ చర్చలోనూ, ఏ సంప్రదింపులలోనూ పాల్గొనలేదు. ఈ జాబితాలో బీజేపీకి చెందిన వారు ఆరుగురు ఉండగా తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన వారు ఇద్దరు, బీఎస్పీకి చెందిన వారు ఒకరు ఉన్నారు. రమేష్ చందప్ప జిగాజినగీ (బీజపూర్-కర్నాటక), ప్రస్తుతం జైలులో ఉన్న అతుల్ కుమార్ సింగ్ (ఘోసీ-యూపీ), దివ్యేందు అధికారి (తమ్లుక్-పశ్చిమ బెంగాల్), బీఎస్ బాచెగౌడ (చిక్కబళ్లాపూర్-కర్నాటక), ప్రధాన్ బారువా (లఖింపూర్-అసోం), సన్నీ డియోల్ (గురుదాస్‌పూర్-పంజాబ్), అనంత్ కుమార్ హెగ్డే (ఉత్తర కన్నడ-కర్నాటక), వి.శ్రీనివాస ప్రసాద్ (చామరాజనగర్-కర్నాటక), శతృఘ్న సిన్హా (అసన్‌సోల్-పశ్చిమ బెంగాల్) లోక్‌సభ చర్చల్లో భాగస్వాములు కాలేదని దిగువసభ రికార్డులు చెబుతున్నాయి. వీరిలో ఆరుగురు లిఖితపూర్వక అభ్యర్థనలు అందజేయగా శతృఘ్న సిన్హా, అతుల్ కుమార్ సింగ్, చందప్ప మాత్రం ఆ పని కూడా చేయలేదు.

తొలిసారి సభకు ఎన్నికైన సభ్యులతో మాట్లాడించేందుకు స్పీకర్ ఓం బిర్లా ప్రయత్నించినా వారి నుండి ఎలాంటి స్పందన రాలేదు. 17వ లోక్‌సభ సమావేశాలు ఈ నెల 9న వాయిదా పడిన విషయం తెలిసిందే.

రాష్ట్రం నుంచి వాళ్లను వెళ్లగొడతాం..


- మణిపూర్ సీఎం మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు



వివరాలు 17లో

నల్ల చట్టాలతో మోడీ దగా

- బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా 16న గ్రామీణ బంద్, సమ్మె : కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి
- ఇందిరాపార్కు వద్ద మహాధర్నాను జయప్రదం చేయాలని పిలుపు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రధాని మోడీ నల్ల చట్టాలతో దేశంలోని రైతుల్ని మోసం చేశారని కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు ఎమ్.కోదండరెడ్డి విమర్శించారు. అన్నదాతల ఆందోళనతో సాగు చట్టాలను వెనక్కి తీసుకున్నట్టు ప్రకటించిన మోడీ...ఆ తర్వాత సంబంధిత బిల్లులను వెనక్కి తీసుకోలేదని విమర్శించారు. ఇలాంటి విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 16న రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు. అదేరోజు హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద రైతు, కార్మిక, కూలీ సంఘాలు నిర్వహించే మహాధర్నాను జయప్రదం చేయాలని కోరారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో కిసాన్ కాంగ్రెస్ చైర్మెన్ అన్వేష్‌రెడ్డి అధ్యక్షతన వివిధ రైతు, కార్మిక, కూలీ సంఘాలు సమావేశమయ్యాయి. ఈనెల 16న నిర్వహించతలపెట్టిన గ్రామీణ బంద్, సమ్మె తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ...3లో

కేజీబీవీ కాంట్రాక్టు ఉద్యోగులకు టైంస్కేల్?

సాధ్యాసాధ్యాలు పరిశీలించనున్న విద్యాశాఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల (కేజీబీవీ)ల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు మినిమం టైంస్కేల్‌ను వర్తింపచేయాలని ప్రభుత్వం సమాలోచన చేస్తున్నట్టు తెలిసింది. వారిని రెగ్యులరైజ్ చేయడం లేదంటే మినిమం టైంస్కేల్‌ను వర్తింపజేసే అంశాల పట్ల సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని పాఠశాల విద్యాశాఖ కమిషనర్‌ను ప్రభుత్వం ఆదేశించింది. నిబంధనల ప్రకారం ఎలాంటి చర్యలు తీసుకుంటే బాగుంటుందో చూడాలని కోరింది. అయితే కేజీబీవీల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు సిబ్బందిని రెగ్యులరైజ్ చేయాలనీ, మినిమం టైంస్కేల్ వర్తింపచేయాలంటూ గతేడాది డిసెంబర్ తొమ్మిదిన తెలంగాణ స్టేట్ గెజిటెడ్ హెడ్మాస్టర్ల సంఘం (టీఎస్‌జీహెచ్ఎంఏ) రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో 495 కేజీబీవీలున్నాయి. 245 కేజీబీవీల్లో ఇంటర్ వరకు, మిగిలిన ...6లో

జేఈఈ మెయిన్స్‌లో మెరిసిన తెలుగు తేజాలు

- ఫలితాలు విడుదల
- 23 మందికి 100 శాతం స్కోరు
- తెలంగాణ నుంచి ఏడుగురు, ఏపీ నుంచి ముగ్గురు



వివరాలు 17లో

గాజా యుద్ధంలో అదానీ డ్రోన్లు !

- ఇజ్రాయిల్‌కు విక్రయించిన హైదరాబాద్ కంపెనీ
- ఇప్పటికే 20కి పైగా యూవీపీల సరఫరా



వివరాలు 17లో

సాగర్ సురక్షితమా..?

- డ్యామ్‌ను సందర్శించిన నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ బృందం
- వారి వెంట ఆంధ్ర, తెలంగాణ నీటిపారుదల శాఖ అధికారులు
- మూడ్రోజుల పాటు కొనసాగనున్న పరిశీలన



వివరాలు 9లో..

వడ్డించేవారు మనవారైతే...

వైద్యారోగ్యశాఖలో డిప్యూటేషన్లు రద్దైనా అక్కడే..!

వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగుల వర్క్ఆర్డర్లు, డిప్యూటేషన్లు రద్దు చేస్తూ ఆ శాఖ కార్యదర్శి క్రిస్టినా ఆరు రోజుల కిందట మెమో జారీ చేశారు. ఈ పరిణామం ఆ శాఖ ఉద్యోగులను ఆందోళనకు గురిచేసింది. అయినా కొందరు మాత్రం ఉన్నచోటనే తిష్ట వేయడం చర్చనీయాంశంగా మారింది. వాస్తవానికి ఇతర ప్రభుత్వ శాఖల కంటే వైద్య ఆరోగ్యశాఖలోనే డిప్యూటేషన్లపై అత్యధికంగా వైద్యులు, నర్సులు, సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. ఇటీవల వరకు డీపీహెచ్‌గా పనిచేసిన డాక్టర్ గడల శ్రీనివాసరావు తమ పరిధిలోని వైద్యులు, ఉద్యోగులకు వారు కోరిన విధంగా డిప్యూటేషన్లు, వర్క్ ఆర్డర్లు ఇచ్చినట్టు ఆరోపణలున్నాయి.

- జాబితా పంపే క్రమంలో అధికారుల మాయాజాలం
- ఉన్నతాధికారులను పక్కదోవ పట్టించేలా లిస్టు
- ఏండ్ల తరబడి స్థానచలనం లేకపోవడంపై అనుమానాలు

ప్రభుత్వం మెమో జారీ చేసినా అంతేనా?

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి / ఖమ్మం

డీపీహెచ్, డీఎంఈలను ఆ పోస్టుల నుంచి బదిలీ చేసిన వెంటనే ప్రభుత్వం డిప్యూటేషన్లు రద్దు చేసింది. పాత అధికారుల వద్ద పనిచేసిన సిబ్బంది కొందరు రూ.లక్షలు తీసుకుని డిప్యూటేషన్లు, వర్క్ఆర్డర్లు ఇప్పించారనే అనుమానాలున్నాయి. తిరిగి ఆ ఉద్యోగుల చేతుల్లోకే జిల్లా అధికారులు పంపించిన బదిలీల జాబితాలు వెళ్లడంతో వారు 'వడ్డించేవారు మనవారైతే...' అనే రీతిలో అసలు విషయాలను కప్పి పెట్టి అధికారులు పంపిన జాబితాలనే ఫైనల్ ...17లో



16న సమ్మెకు సంఘీభావంగా
ఎల్ఐసీ ఏజెంట్ల నిరసనలు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కేంద్ర కార్మిక సంఘాలు-సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఫిబ్రవరి 16న దేశవ్యాప్త సమ్మెకు మద్దతుగా ఎల్ఐసీ ఏజెంట్లుగా సంఘీభావ కార్యక్రమాలు చేపట్టాలని ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా తెలంగాణ శాఖ పిలుపునిచ్చింది. మంగళవారం హైదరాబాద్‌లోని ఎల్ఐసి బ్రాంచ్‌ల వద్ద యూనియన్ రాష్ట్ర నాయకులు ప్రచార క్యాంపెయిన్ నిర్వహించారు. అందులో ఎల్ఐసీ ఏఓఐ గౌరవాధ్యక్షులు జె. వెంకటేష్, ఏఐఐఇఎ జోనల్ ప్రధాన కార్యదర్శి రవీంద్రనాథ్, జోనల్ సంయుక్త కార్యదర్శి జి. తిరుపతయ్య, హైదరాబాద్ డివిజన్ నాయకులు శ్రీనివాస్, గిరిధర్, మద్దిలేటి తదితరులను ఎల్ఐసీ ఏజెంట్ల సంఘం ప్రధాన కార్యదర్శి తన్నీరు కుమార్, రాష్ట్ర కార్యదర్శి సంగం వెంకటేశ్వర్లు, హైదరాబాద్ డివిజన్ కన్వీనర్ గూడూరు ఆదిత్య, తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వరంగ పరిరక్షణకు, రైతాంగ సమస్యల పరిష్కారానికి, దేశంలో కోట్లాది శ్రమజీవుల హక్కుల కోసం సాగుతున్న ఈ ఉద్యమానికి ఏఐఐఇఎ అండగా ఉంటుందని ప్రకటించారు. ఈ సందర్భంగా రవీంద్రనాథ్, జె.వెంకటేశ్ మాట్లాడుతూ.. కేంద్ర బిజెపి ప్రభుత్వం దేశంలో అవలంబించిన ఆర్థిక విధానాలు, వ్యూహాత్మక అమ్మకాలు, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు, నేషనల్ మానిటైజేషన్ పైప్‌లైన్ చర్యలతో కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలు బలహీనపడుతున్నాయన్నారు. ఎల్ఐసీలో పెండింగ్‌లో ఉన్న వేతన సవరణ తక్షణం చేయాలనీ, ఇన్సూరెన్స్ ప్రీమియంపై విధిస్తున్న జీఎస్‌టిని రద్దు చేయాలని, ప్రభుత్వ ఖాళీలలను భర్తీ చేయాలని, నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారతదేశ స్వావలంబనను బీజేపీ ప్రభుత్వం తూట్లు పొడిచిందని విమర్శించారు. ప్రభుత్వరంగం అంటే కేవలం ఆయా సంస్థల్లో పనిచేసే కార్మికుల ప్రయోజనాల వరకేనని భావించడం సరికాదని అన్నారు. తన్నీరు కుమార్ మాట్లాడుతూ దేశ మౌలిక సదుపాయాల కల్పనతో పాటు ప్రజలకు నాణ్యమైన సరుకులు సరసమైన ధరలకు లభ్యమవుతున్న అంశాన్ని విశాల దృష్టితో చూసి ఇన్సూరెన్స్‌తో సహా ప్రభుత్వరంగ సంస్థలను కాపాడుకోవడం పౌరుల బాధ్యతనీ, ఈ లక్ష్యంతో ఫిబ్రవరి 16న జరగనున్న కార్మికుల సమ్మె-గ్రామీణ భారత్ బంద్‌కు ప్రజలు మద్దతునివ్వాలని కోరారు.

అది బీఆర్ఎస్ అబద్ధాల సభ

- కేసీఆర్ ఇప్పటికైనా నిజాలు చెప్పాలి : రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

చలో నల్లగొండ పేరిట బీఆర్ఎస్ నిర్వహించింది అబద్దాల సభ అని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎద్దేవా చేశారు. రెండు నెలల తర్వాత ఎట్టకేలకు ప్రజల ముందుకొచ్చిన కేసీఆర్ నిజాలు మాట్లాడుతారని భావించామనీ, కానీ తన సహజ పద్ధతిలోనే ఆయన అబద్ధాలు మాట్లాడారని మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో విమర్శించారు. కృష్ణా జలాలపై అసెంబ్లీలో జరిగిన చర్చకు రాకుండా పిల్లిలా పారిపోయిన కేసీఆర్‌ను పులి అంటారా? పిల్లి అంటారా? అని ప్రశ్నించారు. గడిచిన పదేండ్లలో తెలంగాణ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన కేసీఆర్ తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

అధికారం కోల్పోయిన తర్వాత ప్రజల ఉద్వేగాలను, మనోభావాలను మరోసారి ఆయన రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. రాజకీయ ప్రయోజనాల కోసమే కొత్తగా కేఆర్ఎంబీ అంశాన్ని తెరపైకి తెచ్చారని విమర్శలు గుప్పించారు. ఉల్టా చోర్ కొత్వాల్ డాంటే అన్నట్టు ఆయన వ్యవహార శైలి ఉందన్నారు. ప్రజలు తిరగబడి బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయని హెచ్చరించారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో కల్వకుంట్ల కుటుంబం తప్ప ఎవరూ బాగుపడలేదని గుర్తు చేశారు. ఇప్పటికైనా కేసీఆర్ తన పద్ధతి మార్చుకోవాలని హితవు పలికారు.

పోలీసు నియామక మేళా

- నేడు సీఎం చేతులమీదుగా పత్రాల అందజేత

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్రంలో కొత్తగా ఎంపిక కాబడిన కానిస్టేబుళ్లతో పాటు ఆర్డీఏ కానిస్టేబుల్స్, ఫైర్ సర్వీసెస్‌కు చెందిన ఫైర్‌మెన్‌లకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి చేతుల మీదుగా బుధవారం నియమాక పత్రాలను అందజేయనున్నారు. ఎల్బీస్టేడియంలో జరిగే ఈ నియమాక ఉత్సవంలో మొత్తం 15,750 మందికి సివిల్, ఏఆర్, టీఎస్ఎస్పీ, పీటీవో, ఎస్పీఎఫ్, ఐటీ కానిస్టేబుళ్లతో పాటు రవాణా, ఫైర్ సర్వీసులకు చెందిన కానిస్టేబుళ్లకు నియమాక పత్రాలు అందజేయనున్నారు. ఇందుకోసం పోలీసు యంత్రాంగం ఎల్బీస్టేడియంలో ప్రత్యేక ఏర్పాట్లుచేసింది. ముఖ్యంగా స్టాల్స్ వారీగా కానిస్టేబుళ్లను విభజించి ప్రణాళికబద్ధంగా నియమాక పత్రాలను అందజేసేలా ఉన్నతాధికారులు ఏర్పాట్లను పూర్తిచేశారు. ఈ కార్యక్రమంలో డీజీపీ రవిగుప్తా, రాష్ట్ర హెూంశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ జితేందర్‌తో సహా పలువురు సీనియర్ ఐపీఎస్ అధికారులు పాల్గొంటున్నారు. ఉదయం 9గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభమయ్యేలా అధికారులు ఏర్పాట్లను పూర్తిచేశారు.

రైతులపై మోడీ ప్రభుత్వ దమననీతి : ప్రజాపంథా

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఢిల్లీలో రైతులపై మోడీ ప్రభుత్వం దమననీతిని ప్రదర్శించిందని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా విమర్శించింది. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగా రావు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

రైతాంగ పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలనీ, రుణాలు రద్దు చేయాలంటూ సంయుక్త కిసాన్ మోర్చాలోని కొన్ని సంఘాలు చలో ఢిల్లీకి పిలుపునిచ్చాయని తెలిపారు. హర్యానా, ఢిల్లీ పోలీసులు సరిహద్దులను దిగ్బంధనం చేసి రైతులను దేశ రాజధానికి రానీయకుండా నిర్బంధాన్ని ప్రయోగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు.



ప్రాజెక్టులపై కేసీఆర్‌ మోసం

డీసీసీ అధ్యక్షుడు కేతావత్‌ శంకర్‌నాయక్‌

- నల్లగొండలో కాంగ్రెస్‌ వినూత్న నిరసన
- ఖాళీ కుర్చీపై పింక్ టవల్‌, కేసీఆర్‌ ఫొటో

నవతెలంగాణ- నల్లగొండ కలెక్టరేట్‌

పదేండ్లు అధికారంలో ఉన్న కేసీఆర్‌ ప్రభుత్వం ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ప్రాజెక్టులను పూర్తి చేయకుండా ప్రజలను మోసం చేసిందని డీసీసీ అధ్యక్షుడు కేతావత్‌ శంకర్‌ నాయక్‌ విమర్శించారు. నల్లగొండలో కేసీఆర్‌ బహిరంగ సభ నేపథ్యంలో నిరసిస్తూ మంగళవారం కాంగ్రెస్‌ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో క్లాక్‌టవర్‌ సెంటర్‌లో వినూత్న రీతిలో నిరసన చేపట్టారు. ఖాళీ కుర్చీలో పింక్‌ టవల్‌ వేసి కేసీఆర్‌ ఫొటో పెట్టి.. కేసీఆర్‌ సీఎంగా ఉన్నప్పుడు ఇచ్చిన హామీలను ఎండగడుతూ ఎల్‌ఈడి స్క్రీన్‌ ఏర్పాటు చేశారు. కేసీఆర్‌ గోబ్యాక్‌ అంటూ పార్టీ శ్రేణులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా శంకర్‌ నాయక్‌ మాట్లాడుతూ.. కేసీఆర్‌వన్నీ దొంగ హామీలని విమర్శించారు. బీఆర్‌ఎస్‌ పదేండ్లు అధికారంలో ఉండి శ్రీశైలం టన్నెల్‌ను కిలోమీటర్‌ కూడా పూర్తి చేయలేదని ఆరోపించారు. డిండి ఎత్తిపోతల, పాలమూరు- రంగారెడ్డి, బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టులను పూర్తి చేయకుండా నిర్లక్ష్యం వహించారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో ఏ ఒక్క ప్రాజెక్టును పూర్తి చేయని కేసీఆర్‌కు నల్లగొండలో అడుగుపెట్టే హక్కు లేదన్నారు. పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌ రెడ్డి మాట్లాడుతూ.. కుర్చీ వేసుకుని ప్రాజెక్టులు పూర్తి చేస్తానని, దత్తత తీసుకొని నల్లగొండలో అభివృద్ధి చేస్తానని చెప్పి ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చెప్పిన విధంగా కేసీఆర్‌ ముక్కు నేలకు రాసి ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్‌ చేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ మున్సిపల్‌ చైర్మెన్‌ బుర్రి శ్రీనివాస్‌ రెడ్డి, వైస్‌ చైర్మెన్‌ అబ్బగోని రమేష్‌ గౌడ్‌, జెడ్పీటీసీ వంగూరు లక్ష్మయ్య, ఎంపీపీ మనిమిద్దె సుమన్‌, కాంగ్రెస్‌ పార్టీ తిప్పర్తి మండల అధ్యక్షుడు జూకూరి రమేష్‌, ఎంపీపీ నాగులవంచ విజయలక్ష్మి, డీసీసీబీ డైరెక్టర్‌ పాశం సంపత్‌రెడ్డి, పట్టణ మహిళా కాంగ్రెస్‌ అధ్యక్షులు నాంపల్లి భాగ్య, నాయకులు నర్సింగ్‌ శ్రీనివాస్‌, రేఖల భద్రాద్రి, బషీర్‌, కరుణాకర్‌ రెడ్డి, కేసాని వేణుగోపాల్‌ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇసుక కదిలితే కూలిపోయేలా పేకమేడలు కట్టారా?



కాళేశ్వరం అద్భుతం కదా..కేసీఆర్‌ ముందుండి వివరించాలి

- కారు, బస్సుల్లో రాలేకపోతే హెలికాప్టర్‌ రెడీగా ఉంది
- తెలంగాణ సమాజానికి వాస్తవాలు తెలియాలి
- తప్పుకు కారకులెవ్వరు? శిక్ష ఏమిటి? తేలాల్సిందే
- త్వరలో సభలో కాళేశ్వరంపై శ్వేతపత్రం: అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్‌

'ఇసుక కదిలితే కూలిపోయేలా పేకమేడలుగా కాళేశ్వరం బ్యారేజీలు కట్టారా?' అని గత ప్రభుత్వాన్ని సీఎం ఎ.రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. కాళేశ్వరం అద్భుతం కదా..అందువల్ల బీఆర్‌ఎస్‌ ఎల్పీ నేత కేసీఆర్‌ ముందుండి దాని గురించి వివరించాలని కోరారు. కారు, బస్సుల్లో ఆయన రాలేకపోతే హెలికాప్టర్‌ను కూడా బేగంపేటలో సిద్ధంగా ఉంచామని చెప్పారు. తెలంగాణ సమాజానికి కాళేశ్వరంపై వాస్తవాలు తెలియాలనీ, బుధవారమో, గురువారమో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌ రెడ్డి శ్వేతపత్రం విడుదల చేస్తారని ప్రకటించారు. కాళేశ్వరం కథేంటి? జరిగిన వాస్తవాలు తెలంగాణ ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందా? లేదా? తప్పు జరిగిందా లేదా? జరిగితే కారణం ఎవరు? శిక్ష ఏమిటి? అనే దానిపై సభలో చర్చించాల్సిన అవసరముందని స్పష్టం చేశారు. మేడిగడ్డ పర్యటనకు ముందు మంగళవారం శాసనసభలో సీఎం మాట్లాడారు. నీళ్ల కోసం నిప్పులు చెరిగేలా తెలంగాణ సమాజం పోరాటం చేసిందన్నారు. డాక్టర్‌ వైఎస్‌ రాజశేఖర్‌రెడ్డి హయాంలో దేవేందర్‌గౌడ్‌ పాదయాత్ర చేశారనీ, ప్రాణహిత చేవెళ్ల ద్వారా తెలంగాణ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలని ఆయన డిమాండ్‌ చేశారని గుర్తుచేశారు. ప్రజల ఆలోచనను దృష్టిలో పెట్టుకుని ఆ ప్రాజెక్టును మొదలుపెట్టారనీ, మొదట 12 వేల ఎకరాలు అనుకుని ఆ తర్వాత 14 లక్షలకుపైగా ఎకరాలకు సాగునీరు అందించేందుకు 38,500 కోట్ల రూపాయలతో 2008లో టెండర్లు పిలిచారని తెలిపారు. సీనియర్‌ నేత వెంకటస్వామి సూచనతో ఆ ప్రాజెక్టుకు డాక్టర్‌ బీఆర్‌ అంబేద్కర్‌ పేరు పెట్టారని గుర్తుచేశారు. చేవెళ్లలో వేల కోట్ల రూపాయల పనులు కూడా పూర్తయ్యాయన్నారు. బీఆర్‌ఎస్‌ ప్రభుత్వం వాళ్లు రీడిజైన్‌ అనే ఒక బ్రహ్మపదార్థాన్ని కనిపెట్టారనీ, తుమ్మిడిహెట్టి దగ్గర మొదలుపెట్టాల్సిన పనులను వివిధ మార్పులకు, చేర్పులకు గురుచేశారని విమర్శించారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు కట్టి లిఫ్టులు కట్టి నీళ్లు ఎత్తిపోస్తామనీ, మిడ్‌మానేరు నుంచి మిగతా ప్రాంతాలకు నీళ్లు తరలిస్తామని చెప్పిన విషయాన్ని సీఎం ఈసందర్భంగా గుర్తుచేశారు. ప్రాజెక్టు వ్యయాన్ని 1,47,000 వేల కోట్ల రూపాయలకు పెంచారని విమర్శించారు. దానికి డీపీఎల్‌ (ప్రాజెక్టు పూర్తి రిపోర్టు) ఉందా అంటే అదీ లేదన్నారు. భవిష్యత్తులో 2.5 లక్షల కోట్లతో పూర్తి అవుతుందా? ఇంకా ఎక్కువ ఖర్చుపెట్టాలా? అనే దానిపై ఆలోచన చేసే పరిస్థితి లేదన్నారు. ఇంజినీర్ల సూచనల మేరకు ప్రాజెక్టు కట్టారా? అని ప్రశ్నించారు. గత ప్రభుత్వం మేడిగడ్డ బ్యారేజీ కింద ఇసుక కదిలిందనీ, అందుకే ప్రాజెక్టు కుంగిందని చెప్పిందన్నారు.

ఇసుక కదిలితే కూలిపోయేలా పేకమేడలు కట్టారా? అని ప్రశ్నించారు. వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టిన ప్రాజెక్టు కుంగిపోతే అక్కడకు ఎవ్వరూ వెళ్లకుండా వాఘా సరిహద్దుల్లో లాగా పోలీసు భద్రత పెట్టాల్సిన అవసరం ఏమొచ్చిందని నిలదీశారు. కుంగిన బ్యారేజీని ఎవ్వరూ చూడకుండా దాచిపెట్టాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. పలు ఫిర్యాదులతో కేంద్ర ప్రభుత్వం నేషనల్‌ డ్యామ్‌ సేఫ్టీ అధికారులను పంపగా వారు అధ్యయనం చేసి ఒక రిపోర్టు ఇచ్చారనీ, దాన్నీ గత ప్రభుత్వం తొక్కిపెట్టిందని విమర్శించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొంత మంది అధికారులు ఫైళ్లను మాయం చేశారని మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం కావడంతో ప్రభుత్వం విజిలెన్స్‌ ఎన్‌ఫోర్స్‌మెంట్‌ అధికారులను పంపి విచారణ చేయించిందని వివరించారు.

ఏ ఫైళ్లు మాయమయ్యాయి? ఎవరెవరు మాయం చేశారు? తదితర అంశాలపై అధికారులు విచారణ జరిపించి ప్రాథమిక నివేదిక ఇచ్చారని తెలిపారు. ఇప్పటి వరకూ కాళేశ్వరంలో ఏం జరిగిందో? అక్కడ ఏమైందో సభలోని చాలా మంది సభ్యులకు తెలియదన్నారు. అందుకే మేడిగడ్డ రిజర్వాయర్‌ సందర్శనకు రావాలని సభలోని అన్ని పక్షాల నేతలకు లేఖలు రాశామన్నారు. కాళేశ్వరం ప్రపంచంలోనే అద్భుతమంటూ న్యూయార్క్‌ స్క్వేర్‌, డిస్కవరిలో ప్రచారం చేయించారు కదా..ఆ అద్భుతం గురించి తెలంగాణ శాసనసభ, శాసనమండలి సభ్యులకు ప్రజలకు వివరించేందుకు మాజీ సీఎం కేసీఆర్‌ ముందుకు రావాలని విన్నవించారు.

తెలంగాణ సమాజానికి తాజ్‌మహల్‌ అంత అద్భుతాన్ని ఆవిష్కరించారు కాబట్టి కేసీఆర్‌, మాజీ మంత్రులు హరీశ్‌రావు, కడియం శ్రీహరి వచ్చి మేడిగడ్డలో ఉన్న పరిస్థితులను నిష్పక్షపాతంగా వివరించాలని కోరారు. మాజీ సీఎం కేసీఆర్‌ కారులోగానీ, బస్సులోగానీ రాలేని పక్షంలో ప్రత్యేకంగా హెలికాప్టర్‌ కూడా సిద్ధంగా ఉంచామని చెప్పారు. కేసీఆర్‌ కుటుంబానికి కాళేశ్వరం ఏటీఎంగా మారిందనీ, కనకమేడలు గుప్పించింది అని తాము అనదలుచుకోలేదనీ, ప్రాజెక్టు గురించి కేసీఆర్‌ తన అనుభవాలను మేడిగడ్డలో అందరికీ వివరించాలని కోరారు. సీఎం ప్రసంగం అనంతరం స్పీకర్‌ గడ్డం ప్రసాద్‌ కుమార్‌ సభను బుధవారం ఉదయం 10 గంటలకు వాయిదా వేశారు. అనంతరం సీఎం నేతృత్వంలో మంత్రులు, కాంగ్రెస్‌, ఎంఐఎం, సీపీఐ సభ్యులు అక్కడకు వెళ్లారు.

ఓటాన్‌ అకౌంట్‌ బడ్జెట్‌పై చర్చకు డిప్యూటీ సీఎం ప్రతిపాదన

ఓటాన్‌ అకౌంట్‌ బడ్జెట్‌పై చర్చకు స్పీకర్‌ అనుమతి ఇవ్వాలని కోరుతూ డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్క సభ ముందు ప్రతిపాదించారు. అనంతరం శాసనసభ వ్యవహారాలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడుతూ..మేడిగడ్డ పర్యటనకు స్పీకర్‌ అనుమతివ్వాలని స్పీకర్‌ను కోరారు. ఇందుకోసం ప్రభుత్వం తరపున ముందస్తు అనుమతి తీసుకున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఆ పర్యటనకు అధికార పక్షంతో పాటు ప్రధాన ప్రతిపక్షం, ఇతర పక్షాల సభ్యులందరూ రావాలని విజ్ఞప్తి చేశారు. మేడిగడ్డ బ్యారేజీలో ప్రజాధనం వృథా అయ్యిందని విజిలెన్స్‌ రిపోర్టు వచ్చిందన్నారు. డ్యామ్‌ సేఫ్టీ అధికారులు కూడా ప్రాజెక్టు డిజైన్‌లో, నిర్మాణంలో, నిర్వహణలో లోపాలున్నాయని ఎత్తిచూపిన విషయాన్ని ప్రస్తావించారు.

వెంటపడ్తాం.. వేటాడ్తాం..

(మొదటి పేజీ తరువాయి)

మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో కేసీఆర్‌ ప్రసంగించారు. కృష్ణాజలాల ప్రాజెక్టును కేంద్రానికి అప్పగించడంపై అసెంబ్లీ తీర్మానం చేసిందని, దాంతో సరిపోదని, ఇక అసెంబ్లీ బంజేసి అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి కృష్ణా ట్రిబ్యునల్‌ ప్రకారం తెలంగాణకు రావాల్సిన జలాల వాటా వచ్చే వరకు ప్రధానిపై, కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు.మ కృష్ణాజలాల వాటా దక్కే విధంగా పోరాడాలన్నారు. కృష్ణాజలాల వాటా కోసం 24ఏండ్లుగా పోరాడుతున్నానని, తెలంగాణ రాష్ట్ర సాధన విషయంలో ప్రాధాన్యత ఇచ్చామని, ఇప్పటికీ కృష్ణా ట్రిబ్యునల్‌కు లేఖలు రాస్తునే ఉన్నామని చెప్పారు. తన హయాంలో కేంద్రం నుంచి అనేక బెదిరింపులు, ఒత్తిళ్లు వచ్చినా తట్టుకున్నాం.. కానీ కృష్ణాజలాలు అప్పగించలేదన్నారు. చివరకు మోటార్లకు మీటర్లు పెట్టాలని ఒత్తిడి చేసినా ఒప్పుకోలేదన్నారు. సంపూర్ణమైన నీటి వాటా వచ్చే వరకు కొట్లాడుతూనే ఉంటానన్నారు.

కాళేశ్వరం ఒక ఆట బొమ్మ కాదన్నారు. మేడిగడ్డలో ఏముందని, కాళేశ్వరం పెద్ద ప్రాజెక్టు అని అందులో 250 పిల్లర్లు ఉన్నాయని, 1200 కిలోమీటర్లు కాల్వ ఉందని, 19సబ్‌స్టేషన్లు ఉన్నాయని, 20 రిజర్వాయర్లు ఉన్నాయని చెప్పారు. అన్ని ఉన్నప్పుడు అందులో రెండు మూడు కుంగడం సహజమని, దానిని సరిచేసి నీల్లు ఇవ్వడం వదిలేసి ఏదో తప్పు జరిగిపోయిందని గగ్గోలు పెడుతున్నారని అన్నారు.

గతంలో నాగార్జునసాగర్‌, ఎస్సారెస్పీ, మూసీ ప్రాజెక్టులు కుంగిపోలేదా అని ప్రశ్నించారు. మేము కూడా అసెంబ్లీ అయ్యాక మేడిగడ్డను సందర్శిస్తామన్నారు. అహంకారంతో, దుర్మార్గంతో కాంగ్రెస్‌ నాయకులు మాట్లాడుతున్నారన్నారు. "మీరు అంత మగాళ్లా.. నన్ను చంపి మీరు ఉంటరా.. మీకు అంత దమ్ముందా..రా" అంటూ రాష్ట్ర కాంగ్రెస్‌ నేతలను హెచ్చరించారు. చేతగాక.. పాలన చేయలేక పొద్దుల్నేస్తే కేసీఆర్‌ను తిట్టడమే పనిగా పెట్టుకున్నారని, రాష్ట్రంలో దద్దమ్మల రాజ్యం కొనసాగుతోందని విమర్శించారు. "మేడిగడ్డ బొందల గడ్డకాదు.. కాళేశ్వరంలో నీళ్లు ఉన్నాయి.. మీకు దమ్ముంటే నీళ్లు ఎత్తిపోయండి" అని కేసీఆర్‌ సవాల్‌ విసిరారు. నీళ్ల విషయంలో వారికి అవగాహన లేదన్నారు. తెలివిలేకపోతే ఎవరినైనా అడిగి తెలుసుకోవాలని, ప్రతిపక్షంలో తనతోపాటు ఎంతో మంది సీనియర్‌ నాయకులు ఉన్నారని, కనీసం వారినైనా అడిగి తెలుసుకోవాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న పాలమూరు ఎత్తిపోతల పథకం, సీతారామం ప్రాజెక్టు, గురుకుల పాఠశాలల పెరుగుదల, కరెంట్‌, మంచినీళ్ల విషయంపై దృష్టిపెట్టి పూర్తి చేయాలన్నారు.

తాము అధికారంలో ఉన్నప్పుడు 24గంటలు కరెంట్‌, ఇంటింటికీ మంచినీరు అందించామన్నారు. రైతులకు కరెంట్‌, నీళ్లు పెట్టుబడి సాయం, సకాలంలో ఎరువుల పంపిణీ, పండించిన పంటను మద్దతు ధరకు కొనుగోలు చేశామని వివరించారు. కానీ కాంగ్రెస్‌ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వ్యవసాయానికి కరెంట్‌ బంద్‌ అయ్యిందని, రైతుబంధు ఇంతవరకు ఇవ్వలేదని ఆరోపించారు. అసెంబ్లీ సమావేశాల్లో జనరేటర్‌ పెట్టి నడిపించాల్సిన దుస్థితి వచ్చిందన్నారు. ఈ మధ్యనే మరో విషయం తెలిసిందని.. ధాన్యానికి మద్దతు ధర వస్తే బోనస్‌ రూ.500 ఇవ్వబోమని కాంగ్రెస్‌ చెబుతుందని ఇదేక్కడి దారుణమని అన్నారు. నాడు..నేడు ఎప్పుడూ తెలంగాణ హక్కుల సాధన కోసం కేసీఆర్‌ పోరాటాలు చేస్తూనే ఉంటాడని, కట్టె కాలేవరకు తెలంగాణ కోసం పోరాడుతానని చెప్పారు. కృష్ణా జలాల హక్కుల సాధన కోసం నల్లగొండ, ఖమ్మం, మహబూబ్‌నగర్‌, రంగారెడ్డి, హైదరాబాద్‌ జిల్లాల ప్రజలు పోరాడాలని, ఇది ఈ జిల్లాల ప్రజల జీవన్మరణ సమస్యని చెప్పారు. నల్లగొండ సభ కేవలం శ్రీకారమేనని, భవిష్యత్‌లో మరిన్ని పోరాటాలు ఉంటాయని, ఒక్క పిలుపుతోనే తెలంగాణ ప్రజలు తరలివచ్చి సైనికులుగా ఉద్యమించాలని సూచించారు. ఈ సభలో బీఆర్‌ఎస్‌ వర్కింగ్‌ ప్రెసిడెంట్‌ కేటీఆర్‌, ఎంపీలు కేశవరావు, నామ నాగేశ్వర్‌రావు, బడుగుల లింగయ్యాయాదవ్‌, మాజీ మంత్రులు హరీశ్‌రావు, కడియం శ్రీహరి, సబితాఇంద్రారెడ్డి, సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్‌, తలసాని శ్రీనివాస్‌, గంగుల కమలాకర్‌, సత్యవతి రాథోడ్‌, మాజీ ఎమ్మెల్యేలు, ప్రస్తుత ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

కేసీఆర్‌ గో బ్యాక్‌

- కేటీఆర్‌ బస్సుపై కోడి గుడ్లతో దాడి
- రంగంలోకి పోలీసులు

నవతెలంగాణ-నల్గొండటౌన్‌

నల్లగొండలో బీఆర్‌ఎస్‌ తలపెట్టిన మాజీ సీఎం కేసీఆర్‌ సభతో మంగళవారం కొంత ఉద్రిక్తత ఏర్పడింది. మాజీ మంత్రులు కేటీఆర్‌, హరీశ్‌రావు, ప్రస్తుత ఎమ్మెల్యేలకు పట్టణంలోని గుత్తా సుఖేందర్‌రెడ్డి నివాసానికి వచ్చారు. వారికి భోజనం ఏర్పాట్లు చేశారు. అది పూర్తి చేసుకుని సభా స్థలికి బస్సులో వెళ్తున్న సమయంలో ఎన్‌ఎస్‌యూఐ నాయకులు హైదరాబాద్‌ రోడ్డులోని హోటల్‌ మనోరమ ముందు అడ్డంగా వెళ్లారు. కేసీఆర్‌ గో బ్యాక్‌ అంటూ నినాదాలు చేస్తూ నల్లటి దుస్తులు ధరించి కోడిగుడ్లతో దాడి చేశారు. పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని ఆందోళనకారులను స్టేషన్‌కు తరలించారు.

నల్ల చట్టాలతో మోడీ దగా

(మొదటి పేజీ తరువాయి)

కోదండరెడ్డి మాట్లాడుతూ... రైతు తన భూమిని కార్పొరేట్‌ కంపెనీలకు కౌలుకు ఇచ్చిన తర్వాత అతని పరిస్థితేంటని ప్రశ్నించారు. గోదాముల్లో నిల్వలు ఉండొద్దనే చట్టాన్ని కూడా మోడీ ఎత్తేశారని విమర్శించారు. అదానీ, అంబానీకి లాభం చేసే పనిలో ప్రధాని ఉన్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం రైతులపై పెట్టిన కేసులను ఎత్తేయాలని డిమాండ్‌ చేశారు. టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు జగ్గారెడ్డి మాట్లాడుతూ...బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు రైతు చట్టాలు, రైతులను, కార్మికులను హత్య చేసేలా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులను రక్షించుకునేం దుకు అందరం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఇందిరాపార్కు వద్ద నిర్వహించబోమే మహాధర్నాకు మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా వస్తారని చెప్పారు. కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్యపద్మ సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు, ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి బాల్‌రాజు, ఐఎన్‌టీయూసీ నేత నాగయ్య మాట్లాడుతూ గ్రామీణ బంద్‌ను విజయవంతం చేసేందుకు ఇప్పటికే అనేక కార్యక్రమాలు నిర్వహించినట్టు తెలిపారు.

మేడిగడ్డ అవినీతిపై ఊరూరా ప్రచారం
టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్‌

మేడిగడ్డ ప్రాజెక్టు అవినీతిపై ఊరూరా ప్రచారం నిర్వహిస్తామని టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్‌ చెప్పారు. ప్రాజెక్టు కుంగుబాటుకు గురైతే, దాన్ని పరిశీలించేందుకు ఆనాటి బీఆర్‌ఎస్‌ సర్కారు అనుమతి ఇవ్వలేదన్నారు. కనీసం ఎమ్మెల్యేలకు కూడా అవకాశం కల్పించలేదని విమర్శించారు. కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టులో నెలకొన్న అవినీతి దేశానికే ఆదర్శంగా నిలిచిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌ ప్రభుత్వం రాకపోతే రాష్ట్రం కుక్కలు చింపిన విస్తరి అయ్యేదని వ్యాఖ్యానించారు. .

సాహిత్యంలో ఆలూరి విల్సన్‌ విశిష్టమైన శైలి

ప్రముఖ సాహితీవేత్త పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్‌



నవ తెలంగాణ - ముషీరాబాద్‌

ఆలూరి విల్సన్‌ స్వచ్ఛమైన మనిషి అని, నిరంతరం సమకాలీన కవిత్వం రాస్తూ తన దైన శైలిలో సాహిత్య సేవ చేస్తున్నారని ప్రముఖ సాహితీవేత్త పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్‌ అన్నారు. మంగళవారం హైదరాబాద్‌ నేషనల్‌ బుక్‌ ఫెయిర్‌ గద్దర్‌ ప్రాంగణంలో రవ్వా శ్రీహరి వేదికపై భూపతి వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఆలూరి విల్సన్‌ కవితా సంపుటి హరివిల్లు' ను ప్రముఖ సాహితీవేత్త పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్‌ ఆవిష్కరి ంచారు. ఈ కార్యక్రమంలో సినీ నిర్మాత మాణిక్య రెడ్డి, చొక్కాపు వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పోలీసు స్టేషన్‌లో సైబర్‌ వారియర్స్‌

నేరాల కట్టడే లక్ష్యంగా..

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్రంలో పెరుగుతున్న సైబర్‌ నేరాలను అరికట్టడానికి శిక్షణ పొందిన సైబర్‌ వారియర్లను రంగంలోకి దించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి పోలీసు స్టేషన్‌లో ఒక సైబర్‌ వారియర్‌ను నియమించారు. మొత్తం 858 మంది కానిస్టేబుళ్లు, హెడ్‌ కానిస్టేబుళ్లకు సైబర్‌ నేరాల నిరోధంపై దాదాపు రెండు వారాల పాటు శిక్షణనిచ్చారు.



రవ్వ శ్రీహరిపై విహంగ వీక్షణం

- తెలుగు సాహితీరంగంలో విశేష సేవలు అందించారు
- హైదరాబాద్‌ బుక్‌ ఫెయిర్‌ లో వక్తలు

నవతెలంగాణ - ముషీరాబాద్‌

తెలుగు సాహితీ రంగంలో విశేష సేవలు చేసిన వారిలో రవ్వ శ్రీహరి ది ప్రథమ స్థానం అని హైదరాబాద్‌ బుక్‌ ఫెయిర్‌లో వక్తలు అన్నారు. మహామహోపాధ్యాయుడు పుల్లెల శ్రీరామచంద్రుడు తర్వాత అంతటి మహనీయుడు ఆచార్య రవ్వా శ్రీహరి అని తెలిపారు. మంగళవారం ఎన్టీఆర్‌ స్టేడియంలోని గద్దర్‌ ప్రాంగణంలోని రవ్వా శ్రీహరి వేదికపై రవ్వా శ్రీహరి రచనలు - వీహంగ వీక్షణం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి హైదరాబాద్‌ బుక్‌ ఫేర్‌ కార్యదర్శి వాసు సమన్వయకర్తగా వ్యవహరించారు. రవ్వా శ్రీహరి వద్ద విద్యాభ్యాసం చేసిన నేటి తరం ఆచార్యులు సభలో పాల్గొని ఆయనతో తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్‌ పిల్లలమర్రి శ్రీరాములు మాట్లాడుతూ. బుక్‌ ఫెయిర్‌లోని వేదికకు ఆచార్య రవ్వా శ్రీహరి పేరుపెట్టడం తెలుగు శాఖకు, అధ్యాపక వర్గానికి ఆయన వద్ద శిక్షణ పొందిన విద్యార్థులకు గర్వించేలా ఆయన పేరు పెట్టినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తెలుగు విద్యార్థులను అత్యంత ప్రభావితం చేసిన మహా ఆచార్యుల్లో ప్రముఖుడు రవ్వా శ్రీహరి అని పేర్కొన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంతో పాటు... హైదరాబాద్‌ కేంద్రీయ విశ్వ విద్యాలయంలో కూడా తెలుగు శాఖలో విశిష్ట సేవలందించారన్నారు. ప్రొ.కె.యాదగిరి మాట్లాడుతూ. రవ్వా శ్రీహరిపై పరిశోధనను చేసే భాగ్యం తనకు దక్కడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు... సంస్కృతం సులువుగా నేర్చుకునేందుకు అవసరమైన చిట్కాలను ఆయన అనేకం కనుక్కున్నారని, అనర్గలంగా చెప్పేసత్తా ఉన్నా పాఠం చెప్పే సమయంలో పుస్తకం కూడా దగ్గర ఉంచుకొని మరీ బాధ్యతాయుతంగా విద్యను బోధించేవారన్నారు. సభా నిర్వాహకులు ఈ సందర్భంగా రవ్వాశ్రీహరి విజయం పుస్తకాన్ని హైదరాబాద్‌ బుక్‌ ఫెయిర్‌ అధ్యక్షులు గౌరీ శంకర్‌కు అందించారు. ఈ కార్యక్రమంలో డా.ఎస్‌. రఘు.ప్రొ. వారిజారాణీ, యాదగిరి తదితరులు రవ్వా శ్రీహరి గొప్పతనాన్ని వివరించారు.

సంపాదకీయం

దారిద్ర్యంలో ఆదివాసీలు

'జల్, జంగిల్, జమీన్ హమారా' ఇది ఆదివాసీల ఆత్మగౌరవ నినాదం. కానీ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నారు. ప్రభుత్వాలు ఎన్ని మారినా వారి బతుకుల్లో వెలుగు కనపడటం లేదు. విద్యా, వైద్య, ఉపాధి ఊసే లేదు. రెండు రోజుల కిందట ఆదిలాబాద్ జిల్లాలోని కేస్లాపూర్‌లో జరిగిన నాగోబా దర్బార్‌కు వెల్లువలా వచ్చి పడిన వినతులే దీనికి సజీవ సాక్ష్యాలు. ఏండ్లుగా ఇలాంటి దర్బారులు ఎన్ని జరిగినా తమ సమస్యలు పరిష్కరించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తొమ్మిది తెగలకు చెందిన నాయకులు మంత్రి సీతక్క ముందు తమ గోడు వెళ్లబుచ్చుకున్నారు.

ఇప్పటి వరకు గిరిజనుల అభివృద్ధి కోసమంటూ ఎన్నో దర్బార్లు జరుగుతూనే ఉన్నాయి. మనమూ చూస్తూనే ఉన్నాం. కానీ ఒక్క సమస్య కూడా పరిష్కారానికి నోచుకోలేదు. వినతులు అందుకున్నంత మాత్రానా సమస్యలకు పరిష్కారం దొరకుతుందనుకుంటే అది కేవలం మన భ్రమే. వారు సాగు చేసుకుంటున్న భూమి వారికే దక్కాలి. 'జల్, జంగిల్, జమీన్ హహారా' అనే వారి ఆత్మగౌరవ నినాదాన్ని దృష్టిలో పెట్టుకోవాలి. అడవిపై కన్నేసిన మోడీ ప్రభుత్వ పెత్తనాన్ని అణగదొక్కాలి. అడవి నుండి అన్యాయంగా తరిమేయబడుతున్న ఆదివాసీ బిడ్డలను అక్కున చేర్చుకోవాలి.

ఒక్క ఆదిలాబాద్‌లోనే కాదు రాష్ట్రంలోనే కాదు, దేశ వ్యాప్తంగా ఆదివాసీల దుస్థితి ఇది. అడవి బిడ్డల ప్రధాన సమస్య భూమి. వారు సాగు చేసే భూమికి హక్కు పత్రాలు కావాలి. 2006లో యూపీఏ 1 ప్రభుత్వ హయాంలో వామపక్షాల డిమాండ్లలో భాగంగా అటవీ హక్కుల గుర్తింపు చట్టం వచ్చింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పైసా ఖర్చు పెట్టకుండా అమలు చేయగలిగిన చట్టం ఇది. భూమి కోసం ఎక్కడో వెతకాల్సిన పని లేదు. ఎవరి దగ్గరో కొనాల్సిన అవసరం అంతకన్నా లేదు. ఇప్పటికే వారు సాగు చేసుకుంటున్న భూమిపై వారికి హక్కు కల్పించడం మాత్రమే ప్రభుత్వం చేయాల్సింది. అయినా ఇది ఎక్కడా అమలు చేయడం లేదు. అడవులను కార్పొరేట్లకు దోచి పెట్టడం కోసం జరుగుతున్న కుట్రలో భాగమే ఇది. మోడీ అయితే ఆయా రాష్ట్రాల్లో తన అనుంగు మిత్రులకు అటవి భూమిని అప్పనంగా పంచిపెడుతున్నాడు. దీనికి ఎలాంటి అడ్డంకులూ రాకుండా చట్టంలో అవసరమైన మార్పుచేర్పులు చేసుక్కుర్చున్నాడు. దీని వల్ల దేశ వ్యాప్తంగా లక్షలాది మంది ఆదివాసీలు అమ్మలాంటి అడవికి దూరమైపోతున్నారు.

ఇక ఏజెన్సీ ప్రాంతంలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ జీ.ఓ నెంబర్ 3 తీసుకొచ్చారు. కానీ బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత అది కోర్టుమెట్లెక్కి కూర్చుంది. అయితే పార్లమెంట్‌లో ఆర్డినెన్స్ తీసుకొచ్చి చిటికెలో దీన్ని అమలు చేసే సత్తా కేంద్ర ప్రభుత్వానికి ఉంది. తన వద్ద అంతటి భారీ మెజారిటీ ఉన్నా మోడీ ప్రభుత్వం ఆ ప్రయత్నం చేయడం లేదు. అంటే ఆదివాసీలంటే ఎంతటి చిన్న చూపుందో,



కార్పొరేట్లపై ఎంతటి మోజుందో తెలిసిపోతుంది. ఏది ఏమైనా నోరు లేని ఆదివాసీల అమాయకత్వాన్ని అడ్డు పెట్టుకొని కేంద్రం వారి హక్కులన్నీ కాలరాస్తున్నది. పచ్చని అడవులన్నీ మింగేస్తుంది. కార్పొరేట్లకు పంచిపెడుతూ గిరిపుత్రుల కడుపు కొడుతోంది. ఇప్పుడు రాష్ట్రం తరపున రేవంత్‌రెడ్డి ప్రభుత్వం దీని అమలుకై కేంద్రంపై ఒత్తిడి తీసుకురావల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆ నమ్మకంతోనే ఆదివాసీలు కాంగ్రెస్‌కు అధికారం ఇచ్చారనేది గుర్తు పెట్టుకోవాలి.

ఇక రాష్ట్రాన్ని మొన్నటివరకు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం హరితహారమంటూ ఆదివాసీలకు తీవ్ర నష్టం చేసింది. అలాగే వారి జీవనాధారమైన హక్కు పత్రాలు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించింది. రాష్ట్ర వ్యాప్తంగా పదమూడు లక్షల మందికి హక్కు పత్రాలు ఇవ్వాల్సి ఉండగా, నాలుగున్నర లక్షల మందికే ఇచ్చి చేతులు దులుపుకుంది. దానికి మూల్యం కూడా భారీగానే చెల్లించుకుంది. ఇప్పటి వరకు గిరిజనుల అభివృద్ధి కోసమంటూ ఎన్నో దర్బార్లు జరుగుతూనే ఉన్నాయి. మనమూ చూస్తూనే ఉన్నాం. కానీ ఒక్క సమస్య కూడా పరిష్కారానికి నోచుకోలేదు. వినతులు అందుకున్నంత మాత్రానా సమస్యలకు పరిష్కారం దొరకుతుందనుకుంటే అది కేవలం మన భ్రమే. వారు సాగు చేసుకుంటున్న భూమి వారికే దక్కాలి. 'జల్, జంగిల్, జమీన్ హహారా' అనే వారి ఆత్మగౌరవ నినాదాన్ని దృష్టిలో పెట్టుకోవాలి. అడవిపై కన్నేసిన మోడీ ప్రభుత్వ పెత్తనాన్ని అణగదొక్కాలి. అడవి నుండి అన్యాయంగా తరిమేయబడుతున్న ఆదివాసీ బిడ్డలను అక్కున చేర్చుకోవాలి. అడవి వారిదే అనే నమ్మకాన్ని కల్పించాలి. గిరిజనుల సమగ్రాభివృద్ధిపై దృష్టి పెట్టాలి. ఈ బాధ్యత పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వానిదే.

తెలంగాణ గడ్డ ఆదివాసీ పోరాటాల గడ్డ. ఆధిపత్యానికి వ్యతిరేకంగా రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్య వాదులతో పోరాడి ప్రాణాలర్పించిన రాంజీగోండు పుట్టిన నేల ఇది. తెలంగాణ ఆదివాసీల ఆత్మగౌరవ పతాక, సాయుధ తెలంగాణ పోరాట యోధులు కొమరం భీం, సోయం గంగూలు వారసులు వీరంతా. ఈ పోరాట చరిత్రను పాల కులు గుర్తు పెట్టుకోవాలి. ఇన్నేండ్లూ అభివృద్ధికి నోచుకోని ఆదివాసీలు ప్రస్తుత రేవంత్ ప్రభుత్వంపై గంపెడంత ఆశపెట్టుకున్నారు. దీన్ని నిలబెట్టుకోవల్సిన బాధ్యత కాంగ్రెస్‌దే. అలాగే తన ఎన్నికల ప్రచారాన్ని ఆదివాసీ ప్రాంతమైన ఇంద్రవెల్లి నుండి ప్రారంభించి ముఖ్యమంత్రైన విషయాన్ని ఆయన ఎన్నటికీ మర్చిపోరాదు. గిరిపుత్రుల పట్ల కేంద్ర అనుసరిస్తున్న వినాశనకర విధానాలకు వ్యతిరేకంగా తన గళాన్ని ఎక్కుపెట్టాలి. అలాగే తన ఎన్నికల మ్యానిఫెస్టోలో 'మేం అధికారంలోకి వస్తే అందరికీ హక్కు పత్రాలు అందిస్తాం' అని హామీ ఇచ్చారు. కాబట్టి పార్లమెంటు ఎన్నికల లోపు దీనికోసం ఓ రోడ్ మ్యాప్ తయారు చేసి లబ్దిదారులను గుర్తిసే అప్పుడు గిరిపుత్రుల విశ్వాసాన్ని పొందగలరు.

16న సమ్మె, గ్రామీణ భారత్ బంద్: మోడీకి ఓ హెచ్చరిక



పాలడుగు భాస్కర్
9490098033

కేంద్ర బీజేపీ ప్రభుత్వ కార్పొరేట్, మతతత్వ విధానాలను ధిక్కరిస్తూ ప్రతిఘటనకు కార్మికులు, కర్షకులు,కోట్లాది ప్రజానీకం సన్నద్ధమౌతున్నారు. కార్మిక, రైతు, ప్రజానుకూల ప్రత్యామ్నాయ విధానాలకై 2024 ఫిబ్రవరి 16న దేశ వ్యాప్తంగా కార్మికుల సమ్మె - గ్రామీణ భారత్ బంద్‌కు జాయింట్ ప్లాట్‌ఫారమ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్, సంయుక్త కిసాన్ మోర్చా పూనుకున్నది. మేము సైతం అంటూ తెలంగాణ రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు బంద్‌కు మద్దతునిచ్చి, ప్రత్యక్షంగా పాల్గొంటామని ప్రకటించాయి. భారతదేశ చరిత్రలోని కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు కలిసి ఉద్యమిస్తున్న అరుదైన ఉద్యమం ఇది. నయా ఉదారవాద, కార్పొరేట్ మతోన్మాద విధానాల దుష్ఫలితాల వల్ల ఇబ్బందులు పడే వర్గాలు ఇప్పటి వరకు విడివిడి పోరాటాలు చేశాయి. ఇతర వర్గాలు సంఘీభావంగా, మద్దతునిచ్చే దశ నుండి ఐక్య కార్యాచరణతో సమరశీల పోరాటాల అభివృద్ధి దిశగా కృషి సాగించడమే ఇందుకు నిదర్శనం. అయితే తలపెట్టిన ఈ ప్రతిఘటనా ఉద్యమం కేంద్రంలోని కార్మిక, రైతు వ్యతిరేక విధానాలు అవలంభిస్తూ కార్పొరేట్లకు ప్రజా సంపదను దోచిపెడుతున్న మోడీ ప్రభుత్వానికి ఓ హెచ్చరిక.

కేంద్ర బీజేపీ ప్రభుత్వం అధికారానికొచ్చి పదేండ్లకాలం పూర్తైంది. అయినా రైతాంగ, కార్మిక, ఉద్యోగ వర్గాల, ప్రజల సమస్యలను పరిష్కరించలేదు. భారత్ వెలిగిపోతుంది, అచ్చేదిన్ ఆయేగా, ఆత్మనిర్భర్ భారత్, మేకిన్ ఇండియా వంటి మోసపూరిత నినాదాలిచ్చినా ఈ పదేండ్ల కాలంలో సామాన్య ప్రజలకు ఒరిగిందేమీ లేదు. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాల వల్ల పేద, ధనిక, తారతామ్యాలు తీవ్రమౌతున్నాయి. ఆక్స్‌ఫాం నివేదిక ప్రకారం దేశంలో 139 కోట్ల మంది ప్రజల్లో ఎనభై కోట్ల మంది దారిద్ర్యరేఖకు దిగువన మగ్గిపోతున్నారు. వాటి దుష్ఫలితాల వల్ల నిరుద్యోగం దారిద్ర్యం పెరుగుతుంది. కనీస వేతనం ధరలకు అనుగుణంగా పెరగకపోవడం వల్ల కొనుగోలు శక్తి క్షీణిస్తుంది. శ్రామికుల నిజ వేతనాలు ఇరవై శాతం తగ్గిపోయాయి. బీజేపీ నరేంద్రమోడీ విధానాల వల్ల కార్పొరేట్ సంస్థల లాభాలు గరిష్ట స్థాయికి చేరాయి. 2019-2022 మధ్యకాలంలో ఒక శాతంగా ఉన్న బడా కార్పొరేట్ల వాస్తవ ఆదాయం 30 శాతం అభివృద్ధి చెందగా, పేదల వాస్తవ ఆదాయం పదకొండు శాతానికి పడిపోయింది. బీజేపీ అధికారంలోకి వస్తే ప్రతి యేటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీనిచ్చారు. కానీ నేడు ఉద్యోగ కల్పన క్షీణించి నిరుద్యోగం గత యాభై ఏండ్ల గరిష్ట స్థాయికి చేరింది.

స్విస్ బ్యాంకుల్లో నుండి నల్లధనాన్ని వెనక్కి తెచ్చి ప్రతి ఒక్కరి ఖాతాలో రూ.15 లక్షలు డిపాజిట్ చేస్తామన్న మాటను చునావీ జుమ్లా అన్నారు. 2023లో పాలకులు కార్పొరేట్లకు 2.14 లక్షల కోట్ల బ్యాంకు రుణాలను మాఫీ చేశారు.మోడీ విధానాల వల్ల మధ్య తరగతి ప్రజల జీవితాలు భారంగా మారాయి. ధరల్ని నియంత్రిస్తామని వాగ్దానం చేసిన బీజేపీ ప్రభుత్వ హయాం లోనే ధరలు కనీవినీ ఎరుగని రీతిలో 30 నుండి 56 శాతం వరకు పెరిగాయి. పెట్రోలు ఉత్పత్తులపై కేంద్ర ప్రభుత్వం పన్నుల వాటాను 243 శాతానికి పెంచింది.

ప్రభుత్వరంగ సంస్థలు, సహజ వనరులను కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల పరం చేస్తున్నది. వ్యూహాత్మక అమ్మకాల పేరుతో ప్రభుత్వరంగ సంస్థలను తెగనమ్ముతున్నది. నేషనల్ మానిటైజేషన్ పైప్‌లైన్ (ఎన్ఎంపి) పాలసీ ద్వారా మౌలిక వసతులను లీజు పేరుతో ప్రయివేటీకరిస్తున్నది. ఉద్యోగుల కష్టార్జితమైన పిఎఫ్, పెన్షన్ నిధులను ప్రయివేటు ఇన్సూరెన్స్, మ్యూచువల్ ఫండ్ సంస్థలకు కట్టబెడుతున్నది. సింగరేణిలోని 4 బొగ్గు బ్లాకులను వేలం వేయడానికి విశ్వ ప్రయత్నం చేస్తున్నది. కార్మికులు, మధ్యతరగతి ప్రజల్లో అత్యధికులు పాలసీదార్లుగా వున్న ఎల్ఐసి వాటాలను అమ్మేందుకు తెగబడింది. కార్పొరేట్లు ఎగ్గొట్టిన రుణాలతో ప్రభుత్వరంగ బ్యాంకులను నిర్వీర్యం చేస్తున్నది. ఈ విధానాలు ఉద్యోగుల భద్రతతో పాటు దేశ ఆర్థిక స్వావలంబనకే ముప్పు తెస్తున్నాయి.

రిలయన్స్ వంటి కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసం అనేక త్యాగాలతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది. వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లను తెచ్చింది. కనీస వేతనాలు నిర్ణయించే విధానానికి స్వస్తి పలికింది. సమ్మె హక్కును కాలరాస్తున్నది. పిఎఫ్, ఇఎస్ఐ, వెల్ఫేర్ బోర్డులను నిర్వీర్యం చేస్తున్నది. ఎనిమిది గంటల పని దినం స్థానంలో తిరిగి 12గంటల పని విధానం అమల్లోకి తెస్తున్నది. కాంట్రాక్టు లేబర్ విధానం అన్ని రంగాల్లో మరింత పెంచి శ్రమదోపిడీకి గురి చేస్తున్నది. కనీస వేతనం నెలకు రూ.26వేలు నిర్ణయించేందుకు కేంద్ర బీజేపీ ప్రభుత్వం అంగీకరించటం లేదు. కోట్లాది మంది కార్మికులకు వర్తించే ఇపిఎస్‌ను నెలకు రూ.10 వేలకు పెంపు, పాత పెన్షన్ (ఓపిఎస్) స్కీం పునరుద్ధరణకు పూనుకోవడం లేదు. కేంద్ర ప్రభుత్వోద్యోగులకు 8వ పే కమిషన్‌ను నియమించకుండా జాప్యం చేయడం, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయకపోవడాన్ని కార్మికవర్గం నిరసిస్తున్నది.

2014లో స్వామినాథన్ కమిషన్ సిఫారసుల మేరకు రైతులు పండించిన పంటకు ఎంఎస్‌పి (మినిమం సపోర్ట్ ప్రైస్) చెల్లిస్తామన్న హామీని బీజేపీ ప్రభుత్వం నిలబట్టుకోలేదు. చారిత్రాత్మకమైన రైతాంగ పోరాట ఫలితంగా మూడు వ్యవసాయ చట్టాలను ఉపసంహరిస్తూ కేంద్ర ప్రభుత్వం రైతులకు రాతపూర్వక హామీల్చింది. ఈ కాలంలో వాటిని అమలు చేయకపోగా వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ సంస్థలు టాటా, బిర్లా, అదానీ, రిలయన్స్, ఐటిసి, బేయర్ లాంటి సంస్థలకు కట్టబెట్టింది. వ్యవసాయోత్పత్తులను తగ్గించి ఏటా రూ. 4లక్షల కోట్ల విలువగల నూనెలు, పప్పులు తదితర పంటలను దిగుమతులు చేసుకుంటున్నారు. కార్పొరేట్లకు మరిన్ని లాభాలు చేకూర్చేందుకు మోడీ ప్రభుత్వం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నది. రైతులపై పెట్టిన కేసులు ఉపసహరించుకోలేదు. పోరాట సందర్భంగా చనిపోయిన 750 మంది రైతు కుటుంబాలకు పరిహారం చెల్లించలేదు. కేరళ తరహా రుణవిమోచన చట్టం తీసుకురావాలని, అన్ని బ్యాంకింగ్ సంస్థల నుండి ఒకేసారి రుణమాఫీ చేయాలని, విద్యుత్ (సవరణ) బిల్లు ద్వారా విద్యుత్ రంగ ప్రయివేటీకరణ నిలుపుదల చేయాలని కౌలు రైతులకు రక్షణ చర్యలు తీసుకోవాలని సుదీర్ఘ కాలంగా రైతాంగం చేస్తున్న డిమాండ్ పట్ల బీజేపీ ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నది. గ్రామీణ ప్రాంతాల్లో కొద్దోగొప్పో ఉపాధి కల్పనకు సుదీర్ఘ ప్రజా పోరాటాలు పార్లమెంట్‌లో వామపక్షాల కృషి వల్ల ఉపాధి హామీ పథకం వచ్చింది. ఈ పథకాన్ని ఎత్తివేయాలని బీజేపీ ప్రభుత్వం కుట్రలు పన్నుతున్నది.ఈ పథకానికి బడ్జెట్ తగ్గించేసింది. ఉపాధి హామీ పథకాన్ని పట్టణాలకు విస్తరించేందుకు నిరాకరిస్తున్నది. ప్రతి వ్యక్తికి 200 రోజుల పని, రూ.600లు రోజువారీ వేతనం ఇవ్వాలన్న డిమాండ్‌ను ఖాతరు చేయడం లేదు. పేదవాడి నోటికాడి బువ్వలాగే ప్రయత్నం చేస్తున్నది.

2014లో స్వామినాథన్ కమిషన్ సిఫారసుల మేరకు రైతులు పండించిన పంటకు ఎంఎస్‌పి (మినిమం సపోర్ట్ ప్రైస్) చెల్లిస్తామన్న హామీని బీజేపీ ప్రభుత్వం నిలబట్టుకోలేదు. చారిత్రాత్మకమైన రైతాంగ పోరాట ఫలితంగా మూడు వ్యవసాయ చట్టాలను ఉపసంహరిస్తూ కేంద్ర ప్రభుత్వం రైతులకు రాతపూర్వక హామీల్చింది. ఈ కాలంలో వాటిని అమలు చేయకపోగా వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ సంస్థలు టాటా, బిర్లా, అదానీ, రిలయన్స్, ఐటిసి,బేయర్ లాంటి సంస్థలకు కట్టబెట్టింది. వ్యవసాయోత్పత్తులను తగ్గించి ఏటా రూ. 4లక్షల కోట్ల విలువగల నూనెలు, పప్పులు తదితర పంటలను దిగుమతులు చేసుకుంటున్నారు. కార్పొరేట్లకు మరిన్ని లాభాలు చేకూర్చేందుకు మోడీ ప్రభుత్వం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నది. రైతులపై పెట్టిన కేసులు ఉపసహరించుకోలేదు. పోరాట సందర్భంగా చనిపోయిన 750 మంది రైతు కుటుంబాలకు పరిహారం చెల్లించలేదు.



ప్రభుత్వరంగ సంస్థలు, సహజ వనరులను కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల పరం చేస్తున్నది. వ్యూహాత్మక అమ్మకాల పేరుతో ప్రభుత్వరంగ సంస్థలను తెగనమ్ముతున్నది. నేషనల్ మానిటైజేషన్ పైప్‌లైన్ (ఎన్ఎంపి) పాలసీ ద్వారా మౌలిక వసతులను లీజు పేరుతో ప్రయివేటీకరిస్తున్నది. ఉద్యోగుల కష్టార్జితమైన పిఎఫ్, పెన్షన్ నిధులను ప్రయివేటు ఇన్సూరెన్స్, మ్యూచువల్ ఫండ్ సంస్థలకు కట్టబెడుతున్నది. సింగరేణిలోని 4 బొగ్గు బ్లాకులను వేలం వేయడానికి విశ్వప్రయత్నం చేస్తున్నది. కార్మికులు, మధ్యతరగతి ప్రజల్లో అత్యధికులు పాలసీదార్లుగా వున్న ఎల్ఐసి వాటాలను అమ్మేందుకు తెగబడింది. కార్పొరేట్లు ఎగ్గొట్టిన రుణాలతో ప్రభుత్వరంగ బ్యాంకులను నిర్వీర్యం చేస్తున్నది. ఈ విధానాలు ఉద్యోగుల భద్రతతో పాటు దేశ ఆర్థిక స్వావలంబనకే ముప్పు తెస్తున్నాయి.

కార్పొరేట్ అనుకూల, నయా ఉదారవాద ఎజెండాను దూకుడుగా ముందుకు తీసుకెళ్తూనే కార్పొరేట్, మతోన్మాద శక్తుల వైఫల్యాలు, ప్రజల రోజువారీ సమస్యలను దృష్టి మళ్లించేందుకు బరితెగించింది. రామాలయ నిర్మాణం, ప్రాణ ప్రతిష్ఠ, అక్షింతల పంపిణీ పేర్లతో భావోద్వేగాలను రెచ్చగొట్టి కార్మికవర్గ ఐక్యతకు భంగం కల్గిస్తున్నది. ప్రభుత్వ యంత్రాంగాన్ని ఉపయోగించి తమకు వ్యతిరేకంగా గొంతెత్తిన ప్రతిపక్షాలను, ఉద్యమకారులను అణిచివేస్తున్నది. సిబిఐ, ఈడీ, ఐటి వంటి సంస్థలను వారి జేబు సంస్థలుగా ఉపయోగించుకొని వాటి స్వయం ప్రతిపత్తిని దెబ్బ తీస్తున్నది. ప్రశ్నించే మీడియాను లొంగదీసుకుని అణచివేస్తున్నది. హక్కులకై పోరాడే వారిపై నిర్బంధం ప్రయోగిస్తూ ఉపా లాంటి చట్టాలను ప్రయోగించి నిర్బంధ పాలన సాగిస్తున్నది. ప్రజా స్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నది.

దేశంలో పెట్టుబడిదారి విధానం తీవ్ర సంక్షోభంలోకి చేరుకుంది. పెట్టుబడిదారులు పాలకవర్గాలు ఈ సంక్షోభం నుండి బయటపడాలంటే కార్మిక వర్గ హక్కులు, సంక్షేమాలకు కోతలు పెట్టడం అనివార్యం. ప్రజలపై భారాలు మోపడం సహజం. వీరికి ఇవి తప్ప మరో మార్గం లేదు. దీనిని కోసం కార్మిక చట్టాల రద్దు, పని భారాలు పెంచడం, వేతనాలు పెరగన్వికుండా చేయడం, రైతాంగాన్ని దివాళ తీయించడం వంటి చర్యలు తీసుకోవడం అనివార్యం. ఈ కోణంలోనే కార్పొరేట్, మతోన్మాద శక్తులకు కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఊడిగం చేస్తున్నది. కార్మిక వర్గం గత హక్కులను నిలుబెట్టుకోవాలన్న ప్రస్తుతం పొందుతున్న సౌకర్యాలు దిగజారకుండా ఉండాలన్న కేంద్ర బీజేపీ కార్పొరేట్ మతతత్వ విధానాలను ప్రతిఘటించడమే పరిష్కార మార్గం. ఈ విధానాల వల్ల నష్టపోయే సమస్త శ్రామిక వర్గాన్ని ఐక్యం చేసి పోరాటాలను ఉధృతం చేయాలి. అందులో భాగమే 2024 ఫిబ్రవరి 16 దేశ వ్యాప్త కార్మికుల సమ్మె-గ్రామీణ భారత్ బంద్ పిలుపు. కొనసాగింపుగా 2024లో జరగబోయే పార్ల మెంట్ ఎన్నికల్లో కార్పొరేట్, అవినీతికర మతోన్మాద బీజేపీని ఓడించడమే లక్ష్యంగా కృషి కొనసాగాలి. అందుకు కార్మికుల, కర్షకులు, సామాన్య ప్రజానీకం తమ రాజకీయా అనుబంధాలకు అతీతంగా దేశ విశాల ప్రయోజనాల కోసం ఐక్య పోరుకు సిద్ధపడాలి.

దేశంలో పెట్టుబడిదారి విధానం తీవ్ర సంక్షోభంలోకి చేరుకుంది. పెట్టుబడిదారులు పాలకవర్గాలు ఈ సంక్షోభం నుండి బయటపడాలంటే కార్మిక వర్గ హక్కులు, సంక్షేమాలకు కోతలు పెట్టడం అనివార్యం. ప్రజలపై భారాలు మోపడం సహజం. వీరికి ఇవి తప్ప మరో మార్గం లేదు. దీనిని కోసం కార్మిక చట్టాల రద్దు, పని భారాలు పెంచడం, వేతనాలు పెరగన్వికుండా చేయడం, రైతాంగాన్ని దివాళ తీయించడం వంటి చర్యలు తీసుకోవడం అనివార్యం. ఈ కోణంలోనే కార్పోరేట్, మతోన్మాద శక్తులకు కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఊడిగం చేస్తున్నది. కార్మిక వర్గం గత హక్కులను నిలుబెట్టుకోవాలన్న ప్రస్తుతం పొందుతున్న సౌకర్యాలు దిగజారకుండా ఉండాలన్న కేంద్ర బీజేపీ కార్పోరేట్ మతతత్వ విధానాలను ప్రతిఘటించడమే పరిష్కార మార్గం.

నివాళి

నిష్క్రమించిన విజ్ఞాన శిఖరం ప్రొ.ఆదినారాయణ

ప్రశ్న ఎంత చిన్నదైనా, జటిలమైనా, అది రసాయన చర్య వేగమా, క్వాంటం సిద్ధాంతమా లేక మూఢ నమ్మకాల గుట్టు విప్పే ప్రకృతి రహస్యమైనా ఆయన సమాధానం 'వెరీ సింపుల్' అనే మాట ఆయన నోటి నుండి వచ్చేది.ఆ మాటే వినే వాడిలో కొండంత విశ్వాసాన్ని నింపేది. జవాబు ఎంత సింపుల్‌గా ఇస్తాడో అంతకంటే సింపుల్‌గా ఉండే మనిషి అతడు ప్రొఫెసర్ ఆదినారాయణ. మూడు దశాబ్దాలకు పైగా క్లిష్టతరం అనుకునే రసాయన శాస్త్రాన్ని యూనివర్సిటీలో బోధించిన ప్రొఫెసర్ అంటే నమ్మలేం. తానొక ప్రొఫెసర్‌నన్న స్పృహగాని, అత్యంత ప్రతిష్టాత్మక పరిశోధనా సంస్థ జర్మనీలో ఏండ్ల పాటు పరిశోధనలు చేశానన్న గర్వంగాని, డిఎన్ఏ రిపేరు వంటి ఆధునిక విషయాలను శోధిస్తున్నానన్న దర్పంగాని ఏ కోశానా కనిపించేవి కావు. నిన్న మొన్ననే నల్లగొండ జిల్లా నల్లబండగూడెం నుండి వచ్చిన రైతు బిడ్డలా నలుగురితో కలిసిపోతాడు. దశాబ్దాలుగా తెలుగులో రసాయనశాస్త్ర పాఠ్య గ్రంథాల రచయిత, సంపాదకుడుగాను, ప్రయోగాలు చేస్తూ పిల్లలకు సైన్సును బోధించాలనే ఆలోచనలకనుగుణంగా కొత్త పుస్తకాలు తేవటంలో ప్రొ.ఆది నారాయణ చేసిన కృషికి నేడు రెండు తెలుగు రాష్ట్రాల సైన్సు పుస్తకాలే సాక్ష్యం.ఎన్ని కొత్త పద్ధతులు, పుస్తకాలు ప్రవేశ పెట్టినా శిక్షణ పొందిన ఉపాధ్యాయులు లేకపోతే ఫలితం శూన్యమని నమ్మినవాడు ఆది



నారాయణ సార్. అందుకోసం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మాలాంటి వారిని కలుపుకొని తరగతిగది బోధనకు తోడ్పడే ప్రయోగ దీపికలను తెచ్చినవాడు. ఉమ్మడి రాష్ట్రంలో ఉపాధ్యాయులను సమాయత్తం చేయడానికి వారం రోజుల శిక్షణ కార్యక్రమాలు దాదాపు వంద వరకు నిర్వహించడంలో కీలకపాత్ర ఆయనది. రంప చోడవరం నుండి ఇచ్ఛోడ వరకు ఆదివాసీ ఆశ్రమ పాఠశాల పిల్లలకు బాలోత్సవాలు నిర్వహించి, వారిలో వైజ్ఞానిక స్పృహను నింపిన నిజమైన ప్రజా సైన్సు ఉద్యమకారుడు. పిల్లలు ఎక్కడున్నా, ఎక్కడకు రమ్మన్నా ఆనందంగా అడుగులు వేసిన పసిమనస్కుడు ఆయన. జీవితంలో ఎన్ని కష్టాలొచ్చినా నిబ్బరంగా ఎదుర్కొని ముందుకు నడిచిన దిశాళి. నమ్మిన దానికోసం, నిక్కచ్చిగా, నిజాయితీగా, నిబద్ధతతో ముందుకు సాగటం ఆయన నైజం. సైన్సు ఉద్యమంలో తనతో నడిచిన మిత్రులపై- శిష్యులపై చెరగని ముద్ర వేసిన ఆయనే మన ప్రొ. ఆది నారాయణ. ఉపాధ్యాయ శిక్షణా తరగతులకు హాజరైన విశాఖ, విజయనగరం, మిత్రులు వెలిబుచ్చిన అభిప్రాయాన్నొకదాన్ని ఇక్కడ గుర్తు చేయకుండా ఉండలేను. 'ఎప్పుడో సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను ఆయన శిష్యులు గుర్రం బగ్గీలో స్వయంగా లాగుతూ స్టేషన్‌కు తీసుకు పోయారని విన్నాం. ఈ రోజు అంతటి గురువును కళ్లారా చూశాం' అని చెప్పటం నా చెవుల్లో మారుమోగుతూనే ఉంది. బోర్డుమీద రాసేందుకు కుడి చేయి లేవకుంటే రెండో చేత్తో పట్టి లేపి పాఠం చెప్పిన గొప్ప గురువు. చెకుముకి అంటే ఆయనకు ప్రాణం. ఆయన ప్రయోగాలతో 'క్విజ్'కు వన్నె తెచ్చాడు. అదే చెకుముకి సంబరాలు, భువనగిరి వేదిక, రోజంతా పిల్లలతో చిరునవ్వులు చిందించిన ఆదినారాయణ, ఇక సెలవంటూ నిష్క్రమించాడు. తాను ప్రేమించిన పనిలో పాల్గొంటూ తనువు చాలించిన ఆది నారాయణ ధన్యజీవి.

- ప్రొ.కట్టా సత్యప్రసాద్

ఆదర్శ వివాహాలు - సామాజిక బాధ్యత



స్కైలాబ్‌బాబు
9177549646

ప్రపంచంలో ఎక్కడా లేని కులవ్యవస్థ కేవలం మన దేశంలో మాత్రమే ఉంది. మూడు వేల ఏండ్ల కిందటి మనుస్మృతి మానసిక చట్టాల ఫలితంగా ఏ కులంలో పుట్టినవాడు ఆ కులంలోనే వివాహం చేసుకోవాలి, ఆ కులంలో చావాలి. ఇది మన భారతదేశంలో మాత్రమే ఉన్న ఒక దుర్మార్గపు మానసిక నిబంధన. రాజ్యాంగ చట్టాలు మనుషులందరికి తెలియదు. కేవలం 'లా' చదివినవారికి మాత్రమే తెలుసు. కానీ, మనుస్మృతి మానసిక చట్టాలు వేల ఏండ్లుగా వంశపారంపర్యంగా అక్షరాస్యులు, నిరక్షరాస్యులు అని తేడా లేకుండా అమలు చేస్తు న్నారు. దీంతో కులం భారతదేశంలో క్యాన్సర్‌కంటే ప్రమాదకరమైన జబ్బుగా మారింది. కులం కట్టుబాట్లను తొలగించడానికి దేశంలో అనేక ఆలోచనలు, ప్రణాళికలు రూపొందించబడ్డాయి. కుల నిర్మూలన జరగాలని కలలుకన్న వారి ఆశయాలు నేటికి నెరవేర్చబడలేదు. జ్యోతిబాపూలే, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కమ్యూనిస్టు నేతలు, నాస్తిక వాదులవంటి అనేకమంది మహనీయులు కుల నిర్మూలన కోసం అనేక త్యాగాలు చేశారు. వంశపారంపర్యంగా కుల వ్యవస్థ కొనసాగింపు వివాహవ్యవస్థలోనే దాగి ఉందని గ్రహించారు.

కుల నిర్మూలన జరగాలని భారత రాజ్యాంగం నిర్దేశించుకున్నది. కుల నిర్మూలనకు కులాంతర వివాహాలు ఓ మెట్టులాగా ఉంటాయని భావించింది. కులాంతర వివాహాలను చేసుకున్న వారిని ప్రోత్సహిస్తూ ప్రభుత్వం కొన్ని పారితోషకాలు కూడా ఇస్తున్నది. అందుకే ఆ రోజుల్లోనే జ్యోతిబాపూలే పూజారి లేని ఆదర్శ వివాహాలను పూలదండలు మార్చడం ద్వారా జరిపించారు. వారి అడుగుజాడల్లో నేటి పౌర సమాజం ఆదర్శ వివాహాలను ప్రోత్సహించే సామాజిక బాధ్యతను గుర్తించాల్సిన అవసరం ఉన్నది.వివాహానికి 21 ఏండ్లు నిండిన యువకుడు, 18 ఏండ్లు నిండిన యువతి ఉంటే చాలు. కులమేదైనా, మతమేదైనా, ప్రాంతమేదైనా, భాష వేరైనా, దేశం వేరైనా ప్రేమించుకొని జీవిత భాగస్వాములుగా సహజీవనం గడిపే హక్కు రాజ్యాంగబద్ధంగా కల్పించబడింది. వివాహానికి ముందు చూడాల్సింది కులం, మతం కాదు.ఆస్తులు అంతస్తులు అంతకన్నా కాదు. కట్నాలు, డబ్బులు అవసరమే లేదు, గుణం గొప్పదై ఉండాలి. మతం కంటే మానవత్వం ఉండాలి.మల్లె పువ్వు లాంటి మనసు కష్టసుఖాల్లో ఒకరికొకరు కంటికి రెప్పలా కాపాడుకోగలరా అనే ఆత్మవిశ్వాసం ఉండాలి. జీవిత కాలం కలిసి ఉండడానికి జీవనోపాధి తప్పనిసరి. కేవలం కులం కారణంగానే రెండు మనసులు కలిసి మానసిక ఐక్యత సాధించిన వ్యక్తులు దూరం కాకూడదు. పరస్పరం చర్చించుకుని వాటిపై అంగీకారం కుదిరితే ఆదర్శ వివాహం చేసుకోవడానికి అభ్యంతరం ఉండకూడదు ఏ అర్హతలు లేకపోయినా పర్వాలేదు కానీ, మా కులం వాడైతే చాలు అది బాల్యవివాహమైన లక్షల రూపాయల కట్నాలు పోసి అయినా, మా కులం వాడికే ఇచ్చి వివాహం చేస్తాను. మా కులం కానీ వాడిని ప్రేమిస్తే ఊరుకోం, అవసరమైతే కన్నబిడ్డనైనా కడతేరుస్తాం అనే కసాయిమూకలు జీవిస్తున్న సమాజమిది. లక్షలాది రూపాయల కట్నాలు పోసి పెళ్లిళ్లు జరిపి తమ కులం వాడైతే కట్నం ఎంతిస్తారు? ఆస్తిపాస్తులు ఎన్ని ఉన్నాయి?అవి మాత్రమే చూడడంతో తమ జీవిత భాగస్వామిని చూసుకునే అవకాశం నేటి యువతరానికి దక్కడం లేదు. నూరేళ్ల జీవితం తమ తల్లి దండ్రులపై కట్టబెడితే ఎలా? పెళ్లి రోజు మాత్రమే మొహాలు చూసుకునే వారు ఆ రోజు నుండి మాత్రమే ఒకరినొకరు ఎలా అర్థం చేసుకుంటారు. దీని వల్ల అపార్థం చేసుకోవడం, పరస్పరం తమ మనసులను గాయపరచుకోవడంపై కేంద్రీకరణ జరుగుతున్నది. ఆప్యాయత అనురాగాలతో జీవించాల్సిన యువతరం కులం కుదిర్చినపెండ్లిళ్లు, కట్న కానుకలు పుచ్చుకున్న పెండ్లిళ్లను చూస్తుంటే కుల మతాంతర వివాహాలు ఎంతో ఆదర్శవంతమైనవిగా గుర్తించాలి.

పురాతన కాలం నుండి కుల మతాంతర వివాహాలు జరిగాయి. మహాముని వశిష్టుడే దళితురాలిని వివాహమాడారు. వేంకటేశ్వరుడు బీబీ నాంచారిని ప్రేమించి వివాహమాడాడు. కానీ వేంకటేశ్వరుడిని ప్రతీ రోజు పూజించే వాళ్లు కూడా తమ కూతురు తక్కువ కులం వాడిని ప్రేమించి పెళ్లి చేసుకున్నదని, తమ కూతురికి భర్తగా ఉన్న వ్యక్తిని, అంటే తన అల్లుడిని సుఫారీ ఇచ్చి నరికి చంపుతున్నటువంటి ఉదంతాలను కండ్లారా చూస్తున్నాం. ప్రేమికులపై ఎందుకింత కుల,మత విద్వేషాలు? నేడు దేశంలో కులదురంహకార హత్యలు పెరిగి పోయాయి. ఆధిపత్య కులరక్కసి విషపు నాగులాగా బుసలు కొడుతున్నప్పుడు కుల దురహంకార హత్యలు పెచ్చరిల్లుతున్నాయి. సమాజాభివృద్ధిని కాంక్షించే సామాజిక ప్రజా సంఘాలు, కమ్యూనిస్టు పార్టీలు ఆదర్శ వివాహాలకు అండగా నిలుస్తున్నప్పటికీ మెజారిటీ సమాజం మనువాద కుల సంస్కృతి అడ్డుగోడల్ని ఛేదించలేకపోతున్నది. ఇది మారాల్సిన అవసరం ఉన్నది. రాజకీయ పార్టీలు కూడా సామాజిక బాధ్యతతో వ్యవ హరించాలి. ప్రేమించుకున్న వారిని చేరదిసి ఆదర్శ వివాహాలను జరిపించాలి. కుల, మతాంతర పెండ్లిళ్లను ప్రోత్సహించడం కోసం ఎన్నికల మ్యానిఫెస్టోలో చేర్చాలి. కులదురహంకారుల వంచన చేరి ప్రేమికులను దూరం చేయరాదు. ఎందుకంటే తెలంగాణ రాష్ట్రంలో సుమారు వందకు పైగా కుల దురహంకార హత్యలు జరిగాయి.



నల్లగొండ పట్టణంలో మాజీ సీఎం కేసీఆర్ సభ నేపథ్యంలో ట్రాఫిక్‌ను క్లియర్ చేస్తుండగా రోడ్డు ప్రమాదంలో హోంగార్డు ప్రాణం కోల్పోయారు. ఈ ఘటన నల్లగొండ మండల పరిధిలోని చర్లపల్లి వద్ద మంగళవారం జరిగింది. నల్లగొండ రూరల్ ఎస్ఐ శివ తెలిపిన వివరాల ప్రకారం.. చర్లపల్లి బైపాస్ వద్ద బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సభ నిర్వహించారు. సభ అనంతరం ట్రాఫిక్ క్లియర్ చేస్తున్న సమయంలో హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్‌కు వెళ్తున్న నెంబర్లేని కారు హోంగార్డు కిషోర్‌ను ఢీకొట్టి పల్టీ కొట్టింది. అదే సమయంలో బహిరంగ సభ ముగించుకొని హైదరాబాద్‌కు వెళ్తున్న ఎమ్మెల్యే కారు కింద కిషోర్ పడ్డాడు. దీంతో కిషోర్ అక్కడికక్కడే మృతిచెందాడు. మరో హోంగార్డు కు తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తులో ఉంది.

రాజకీయ ప్రయోజనాల కోసమే ఆ రెండు పార్టీల తాపత్రయం

- బీజేపీ ఎమ్మెల్యే శంకర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రాజకీయ ప్రయోజనాల కోసం బీఆర్ఎస్ నల్లగొండ సభ, కాంగ్రెస్ కాళేశ్వరం ప్రాజెక్టు పర్యటన పెట్టాయని బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ విమర్శించారు. మంగళవారం అసెంబ్లీలోని మీడియా పాయింట్ వద్ద పాల్వాయి హరీశ్‌బాబుతో కలిసి ఆయన మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ అడిగిన ప్రశ్నలకు గత ప్రభుత్వం, ఇప్పటి ప్రభుత్వం ఎందుకు సమాధానం ఇవ్వటం లేదని ప్రశ్నించారు. నిజంగా అవినీతి జరిగి ఉంటే సీబీఐ విచారణను ఎందుకు కోరటం లేదో చెప్పాలన్నారు.

అమెరికా ఆమోదంతో రఫాలో ఇజ్రాయిల్ మానవ హననం

నెల్లూరు నరసింహారావు

గాజాకు దక్షిణాగ్రంలోవున్న రఫా నగరంపై ఇటీవల ఇజ్రాయిల్ పెద్ద ఎత్తున వైమానిక దాడులను ప్రారంభించింది. ఈ దాడుల్లో 100మందికిపైగా పాలస్తీనా ప్రజలు మృతిచెందారు. సోమవారం నాడు తెల్లవారగానే చెల్లాచెదురైన పసిపిల్లల దేహాలకు సంబంధించి హృదయ విదారకమైన దృశ్యాలను చూచిన ప్రపంచం నివ్వెరపోయింది. రానున్న రోజుల్లో మరోసారి ఇజ్రాయిల్ నరమేధం కొనసాగే సూచనలు కనిపిస్తున్నాయి.

రఫా నగరంమీద పూర్తి స్థాయి యుద్ధం చేయనున్నామని గత వారాంతంలో ఇజ్రాయిలీ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ప్రకటించారు. గాజా భూ భాగంలో నివసించే ప్రజల్లో సగానికి పైగా అంటే 10లక్షల మందికి పైగా రఫా నగరంలో అత్యంత దుర్భర పరిస్థితుల్లో తలదాచుకుంటున్నారు. అక్కడ వారు నివసిస్తున్న చిరిగిపోయిన టెంట్లలో మంచినీటి సదుపాయంగానీ, కనీస ఆహారం అందుబాటులో ఉండటంగానీ, మురుగునీటి వ్యవస్థగానీ లేవు. ఇజ్రాయిల్ బాంబుదాడుల్లో ఆస్పత్రులు నేలమట్టం అవటంతో రోగాలు ప్రబలుతున్నాయి. కరువు తాండవిస్తున్నది. ప్రపంచంలో ఆకలికి అలమటించే ప్రతి ఐదుగురిలో నలుగురు గాజాలో నివసిస్తున్నారని ఐక్యరాజ్యసమితి పేర్కొంది. రఫాపైన జరుగుతున్న దాడితో గాజాలో సంభవించే మరణాల సంఖ్య మరింతగా పెరిగే అవకాశముంది. గత నాలుగు నెలలుగా ఇజ్రాయిల్ చేస్తున్న క్రూర వైమానిక బాంబు దాడులలో ఇప్పటికే 35000మందికి పైగా పాలస్తీనా ప్రజలు చనిపోయారు.



రఫాలో జరుగుతున్న మానవ హననం అమెరికా అధ్యక్షుడి అనుమతి తీసుకున్నాకే మొదలైంది. పాలస్తీనా ప్రజలపైన దాడులు ఆపాలి అన్న బైడెన్ తన మాటను మార్చి అవి 'ఒక పథకం' ప్రకారం సాగాలని చెబుతున్నారు. ఇజ్రాయిలీ ప్రజల భద్రత కోసం పాలస్తీనా ప్రజలను చంపటం అవసరం అన్నట్టుగా ఉంది అమెరికా వైఖరి. అమెరికా, ఇజ్రాయిల్ రూపొందించిన 'పథకం' ప్రకారం 15క్యాంపు ప్రదేశాలనుంచి 25,000 టెంట్లలో నివసించే ప్రజలను రఫా నుంచి తరలించాలనే ప్రయత్నం జరుగుతున్నట్టు ఒక ఈజిప్ట్ అధికారి చెప్పాడని వాల్ స్ట్రీట్ జర్నల్ రాసింది. ఈ టెంట్ నగరాలకు అమెరికా, మధ్యప్రాచ్యంలోని దాని మిత్ర దేశాలు నిధులను సమకూరుస్తాయి. వీటి నిర్మాణం ఈజిప్ట్ నియంత ఎల్ - సీసీ నేతృత్వంలో సాగుతుంది.

ఈ విషయాన్ని మరోవిధంగా చెప్పాలంటే అమెరికా ప్రత్యక్ష ప్రమేయంతోను, నిధులతోను ఆకలితో అలమటించే, ఆరోగ్యం సరిగాలేని, నిస్సత్తువ ఆవహించిన 10 లక్షల మంది ప్రజలను ఎడారికి ఆవల టెంట్ల నగరాల్లో కుక్కనున్నారు. రఫా నుంచి ప్రజలను తరలించే పనిలో తాము పాల్గొనబోమని ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్ అంటోనియో గుటర్రెస్ అధికార ప్రతినిధి స్టీఫానే డుజర్రిక్ చెప్పింది. ఇలా రఫాలో తలదాచుకుంటున్న పాలస్తీనా ప్రజలను బలవంతంగా తరలించే కిరాతక చర్యలో అమెరికా భాగస్వామిగా ఉంది. గత 48గంటలుగా జరుగుతున్న ఘటనలను చూశాక అమెరికా సామ్రాజ్యవాదం గాజా మానవ హననంలో ప్రత్యక్షంగా పాలుపంచుకుంటోందని ఎవరికైనా తెలుస్తుంది. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఆమోదంలేకుండా ఇజ్రాయిల్ ఏ పనీ చేయటం లేదు. గాజాలో ఇజ్రాయిల్ చేస్తున్న మానవ హననానికి కావలసిన నిధులను, ఆయుధాలను అమెరికా సరఫరా చేస్తోంది.

గాజాలో జరుగుతున్న మానవ హననానికి బైడెన్ ఇస్తున్న షరతులులేని మద్దతువల్ల అమెరికాలో ఆయనకున్న ప్రజామోదం బాగా క్షీణించింది. అమెరికా ఇజ్రాయిల్‌కు ఇస్తున్న మద్దతు అత్యంత హేయంగా ఉందని ఉప జాతీయ భద్రతా సలహాదారు జాన్ ఫైనర్ గతవారం అరబ్ అమెరికన్ రాజకీయ నాయకులతో మిచిగన్‌లోని డియర్‌బోర్న్‌లో జరిగిన సమావేశంలో చెప్పాడని గతవారం న్యూయార్క్ టైమ్స్ రాసింది. పాలస్తీనా ప్రజల ప్రాణాలకు అమెరికా అధ్యక్షుడు, ఆయన పాలనా యంత్రాంగం అసలేమాత్రం విలువ ఇవ్వటంలేదని కూడా ఆయన చెప్పాడని టైమ్స్ రాసింది. ఇజ్రాయిల్ గాజాలో నివసిస్తున్న పాలస్తీనా ప్రజలను జంతువులతో పోలుస్తుంటే అమెరికన్ అధికారులు నోరు మెదపటం లేదని కూడా ఫైనర్ చెప్పాడు. అయితే బైడెన్ చర్యల ప్రభావం ఫైనర్ చెప్పినదానికంటే చాలా ఎక్కువగా ఉంది. మరోవైపు ఐరోపాలోని అమెరికా కూటమి దేశాలు ఇజ్రాయిల్‌ను విమర్శిస్తున్నట్టుగా నటిస్తూనే ఆర్థిక సహాయం చేస్తూ గాజాలో ఇజ్రాయిల్ పాల్పడుతున్న మానవ హననానికి తమ మద్దతును కొనసాగిస్తున్నాయి.

అమెరికా మధ్య ప్రాచ్య వ్యూహంలో గాజాలో ఇజ్రాయిల్ చేస్తున్న మానవ హననం ఒక ప్రధాన అంశంగా ఉంది. ఇప్పటికే ఇరాక్, సిరియా, యెమెన్‌ల మీద అమెరికా వైమానిక దాడులు చేసింది. ఈ పరిస్థితి అమెరికా ఇరాన్‌తో ప్రత్యక్షంగా తలపడటానికి దారితీసేలా ఉంది. ఆధిపత్యం కోసం చైనా, రష్యాలపైన అమెరికా చేస్తున్న పోరులో ఇరాన్‌తో ఘర్షణకు దిగటం కూడా ఒక భాగం. ప్రపంచంపై అమెరికా ఆధిపత్యాన్ని నిలబెట్టుకోవటానికి ఈ దశాబ్దం "నిర్ణయాత్మక దశాబ్దం" అవుతుందని బైడెన్ పాలన పేర్కొంటోంది. ప్రపంచం పైన అమెరికా ఆధిపత్యాన్ని చెలాయించటానికి, మారకపు మీడియంగా డాలర్‌ను నిలబెట్టటానికి అమెరికా సామ్రాజ్యవాదం యుద్ధాన్ని ప్రధాన సాధనంగా ఎంచుకుంటోంది. గాజాలో పాలస్తీనా ప్రజల పైన జరుగుతున్న మానవ హననం అమెరికా సామ్రాజ్యవాదం క్రూరచర్యల పర్యవసానం ఎలావుంటుందో మానవాళికి అర్థమయ్యేలా చేస్తోంది. గత నాలుగు నెలలుగా పాలస్తీనా ప్రజలపైన నిర్విరామంగా జరుగుతున్న అమానుష దాడులను ఐక్యరాజ్య సమితి ఖండిస్తున్నప్పటికీ, ఆ దాడులను ఆపలేని దాని నిష్క్రియాపరత్వం స్పష్టంగా కనిపిస్తూనే ఉంది. అది సామ్రాజ్యవాద దేశాల ఆధీనంలో పనిచేస్తున్న విషయం కూడా సుస్పష్టమే.

బిజినెస్

జనవరిలో స్థిర రిజిస్ట్రేషన్లు : నైట్‌ఫ్రాంక్ ఇండియా

హైదరాబాద్ : ప్రస్తుత ఏడాది జనవరిలో హైదరాబాద్‌లో నివాస రిజిస్ట్రేషన్లు స్థిరంగా నమోదయ్యాయని నైట్ ఫ్రాంక్ ఇండియా ఓ రిపోర్ట్‌లో తెలిపింది. గడిచిన నెలలో నగరంలో 5,411 రెసిడెన్షియల్ ప్రాపర్టీలు నమోదయ్యాయని పేర్కొంది. వీటి విలువ రూ.3,279 కోట్లుగా ఉందని తెలిపింది. గతేడాదితో పోల్చితే విలువలో మాత్రం 24 శాతం పెరుగుదల చోటు చేసుకున్నట్టు పేర్కొంది. 2024 జనవరిలో నమోదయిన గృహాలలో 71 శాతం కూడా 1,000 - 2,000 చదరపు అడుగుల పరిమాణంలోనివని పేర్కొంది. రూ.1 కోటి, అంతకంటే ఎక్కువ ధర కలిగిన ఆస్తుల రిజిస్ట్రేషన్లలో భారీ పెరుగుదల చోటు చేసుకుందని వెల్లడించింది. 2023లో అధిక ధర కలిగిన నివాసాల వాటా 8 శాతంగా ఉండగా.. 2024 జనవరిలో ఈ వాటా 14 శాతానికి చేరినట్లు తెలిపింది.

టోటల్ ఎనర్జీస్‌తో ఎంఐబీఎల్ ఒప్పందం

ముంబయి : వినియోగదారులకు కారు బీమా సేవలను అందించడానికి టోటల్ ఎనర్జీస్‌తో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు మహీంద్రా ఇన్సూరెన్స్ బ్రోకర్ లిమిటెడ్ (ఎంఐబీఎల్) తెలిపింది. ఈ ఒప్పందం ద్వారా టోటల్ ఎనర్జీస్ క్వార్ట్జ్ ఆటో సర్వీసెస్ వర్క్‌షాప్‌లలో సమగ్ర బీమా సేవలను అందించనున్నట్టు తెలిపింది. దీంతో కారు యాజమానుల బీమా ప్రక్రియను సులభంగా పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపింది. దేశంలోని 235 టోటల్ ఎనర్జీస్ క్వార్ట్జ్‌ల్లో తమ సేవలు లభించనున్నాయని పేర్కొంది.

హెచ్‌ఎంఎ అగ్రో ఇండస్ట్రీస్‌కు రూ.1252 కోట్ల రెవెన్యూ

హైదరాబాద్ : ఎఫ్ఎంసీజీ కంపెనీ హెచ్‌ఎంఏ అగ్రో ఇండస్ట్రీస్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో రూ.1251.72 కోట్ల ఆదాయాన్ని నమోదు చేసినట్టు ప్రకటించింది. ఇంతక్రితం ఏడాది ఇదే సమయంలో రూ.768 కోట్ల రెవెన్యూ ఆర్జించింది. గడిచిన క్యూ3లో సంస్థ నికర లాభాలు 56.36 శాతం పెరిగి రూ.46.11 కోట్లుగా చోటు చేసుకుందని ఆ కంపెనీ పేర్కొంది. 2022-23 ఇదే క్యూలో రూ.29.49 కోట్ల లాభాలు నమోదు చేసింది.

మీషో బ్రాండ్ దుర్వినియోగంపై చర్యలు

హైదరాబాద్ : ఇ-కామర్స్ వేదిక మీషో బ్రాండ్‌ను దుర్వినియోగం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోనున్నట్టు ఆ సంస్థ ఓ ప్రకటనలో తెలిపింది. తమ పేరును ఉపయోగించుకొని కొందరు వినియోగదారులను మోసగిస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని పేర్కొంది. మీషో బ్రాండు పేరుతో నకిలీ లాటరీ లెటర్లు సృష్టించి ఉచితంగా కారుతో సహా ఆకర్షణీయమైన వాటిని ఆఫర్ చేస్తూ వినియోగదారుల కష్టార్జితాన్ని దోచుకుంటున్నారని పేర్కొంది. అలాంటి మోసగాళ్లపై ఇప్పటికే కోల్‌కతా, రాంచీలో కేసులు నమోదు చేసినట్లు తెలిపింది.

టీ-హబ్‌తో ఆల్ట్‌రాండ్ భాగస్వామ్యం

హైదరాబాద్ : టీ-హబ్‌తో తమ భాగస్వామ్యాన్ని విస్తరించినట్టు ఆల్ట్‌రాండ్ ఫౌండేషన్ తెలిపింది. ఇందులో భాగంగా తమ అల్గోభారత్ కార్యక్రమంలో స్టార్టప్ ల్యాబ్ ప్రోగ్రామ్‌ను అధికారికంగా ప్రారంభించినట్టు పేర్కొంది. ఇది ఇరవై ఎంపిక చేసిన వెబ్3 స్టార్టప్‌ల ఉత్పత్తి, మార్కెట్, నిధుల సంసిద్ధత దిశలో ఉన్నప్పుడు ఇంటెన్సివ్ టెక్నికల్ మరియు బిజినెస్ మెంటార్‌షిప్, ప్రీ-సీడ్ ఫండింగ్‌ను అందజేయనున్నట్టు పేర్కొంది. స్టార్టప్ టీమ్‌ల కోసం 2024 మార్చి 15 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు తెలిపింది. కీలకమైన మైలురాళ్లను సాధించిన స్టార్టప్‌లు ఇండియా ఫండ్‌లో భాగంగా అల్గోరాండ్ ఫౌండేషన్ నుండి ప్రీ-సీడ్ ఫండింగ్‌కు అర్హులని తెలిపింది.

ఎస్‌టిఇఎల్ లాభాల్లో 57శాతం వృద్ధి

హైదరాబాద్ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబర్‌తో ముగిసిన తృతీయ త్రైమాసికం (క్యూ3)లో ఈపీసీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంపెనీ సలాసర్ టెక్నో ఇంజనీరింగ్ లిమిటెడ్ (ఎస్‌టీఈఎల్) 56 శాతం వృద్ధితో రూ.16.76 కోట్ల నికర లాభాలు సాధించినట్టు ప్రకటించింది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.10.69 కోట్ల లాభాలు నమోదు చేసింది. ఇదే సమయంలో రూ.204.93 కోట్లుగా ఉన్న ఆదాయం.. గడిచిన క్యూ3లో రూ.304.35 కోట్ల ఆదాయాన్ని సాధించింది.

యూపీ రాజ్యసభ అభ్యర్థులను ప్రకటించిన సమాజ్‌వాది పార్టీ

లక్నో : అఖిలేష్ యాదవ్ నేతత్వంలోని సమాజ్ వాది పార్టీ (ఎస్‌పీ) మంగళవారం ఉత్తరప్రదేశ్ రాజ్యసభకు తమ అభ్యర్థులను ప్రకటించింది. రామ్‌జీలాల్ సుమన్, జయాబచ్చన్, మాజీ ఐఏయస్ అధికారి అలోక్ రంజన్‌లను నామినేట్ చేసింది. ప్రస్తుతం ఎంపీగా ఉన్న జయాబచ్చన్‌ను మరోసారి నామినేట్ చేయగా, అలోక్ రంజన్‌ను మొదటిసారి ఎంపిక చేసింది. రామ్‌జీ లాల్, జయా బచ్చన్, అలోక్ రంజన్‌లు తమ పార్టీ తరఫున రాజ్యసభ అభ్యర్థులని, వారు నేడు నామినేషన్లు సమర్పించనున్నట్టు ఎస్‌పీ ప్రతినిధి రాజేంద్ర చౌదరి తెలిపారు. ఉత్తరప్రదేశ్ అసెంబ్లీలో 2017లో 47 మంది ఎమ్మెల్యేలుండగా, ప్రస్తుతం ఆ సంఖ్య 108కి పెరిగింది. దీంతో ఎస్‌పీ ముగ్గురు సభ్యులను రాజ్యసభకు నామినేట్ చేసే అవకాశం ఉంది. 15 రాష్ట్రాల్లోని 56 రాజ్యసభ స్థానాలకు ఫిబ్రవరి 27న ఎన్నికలు జరగనుండగా, నామినేషన్ల దాఖలుకు ఫిబ్రవరి 15 చివరితేదీ. ఫిబ్రవరి 27న పోలింగ్ నిర్వహించి, అదే రోజు ఫలితాలు వెల్లడించనున్నారు.

ఈసీ తీర్పుపై సుప్రీంకోర్టుకు శరద్‌పవార్

ముంబయి : ఎలక్షన్ కమిషన్ (ఇసి) తీర్పుని సవాలు చేస్తూ నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సిపి) వ్యవస్థాపకుడు శరద్‌పవార్ మంగళవారం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఇటీవల శరద్‌పవార్ మేనల్లుడు అజిత్‌పవార్ నేతత్వంలోని ఎమ్మెల్యే వర్గమే నిజమైన ఎన్‌సిపిగా గుర్తిస్తున్నట్లు ఇసి ప్రకటించింది. అలాగే ఎన్నికల గుర్తు 'గోడ గడియారం' ను కూడా వారికే కేటాయిస్తున్నట్లు వెల్లడించింది. అయితే డిప్యూటీ సిఎం అజిత్ పవార్ ఇప్పటికే సుప్రీంకోర్టులో కేవియట్ పిటిషన్‌ను దాఖలు చేశారు. శరద్ పవార్ దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌పై ఏవైనా ఉత్తర్వులు జారీ చేసే ముందు విచారణ జరపాలని కోరారు. శరద్ పవార్‌పై తిరుగుబాటు ప్రకటిస్తూ.. అజిత్ పవార్ వర్గం మహారాష్ట్రలో అధికారంలో ఉన్న ఏక్‌నాథ్ షిండే-దేవేంద్రఫడ్నవీస్ (శివసేన -బిజెపి) సంకీర్ణ ప్రభుత్వంలో చేరిన సంగతి తెలిసిందే.

కోటాలో కొనసాగుతున్న విద్యార్థుల మరణాలు..

- జేఈఈ అభ్యర్థి ఆత్మహత్య

కోటా : రాజస్థాన్‌లోని కోటాలో విద్యార్థుల మరణాలు కొనసాగుతున్నాయి. 12వ తరగతి చదువుతూనే జేఈఈకి శిక్షణ తీసుకుంటున్న విద్యార్థి తన గదిలో ఫ్యాన్‌కు ఉరివేసుకున్నాడు. ప్రతిరోజూ ఉదయాన్నే ఇంటికి ఫోన్ చేసే కుమారుడి నుంచి ఫోన్ కాల్ రాకపోవడంతో అనుమానించి వార్డెన్‌కు ఫోన్ చేయడంతో విషయం వెలుగులోకి వచ్చింది. వార్డెన్ వెళ్లి చూస్తే విద్యార్థి ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించాడు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మతదేహాన్ని కిందికి దింపి పోస్టుమార్టానికి తరలించారు.ఈ ఏడాది ఇది నాలుగో కేసు కాగా, గతేడాది 29 మంది ఆత్మహత్య చేసుకున్నారు. విద్యార్థుల ఆత్మహత్యలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వాలు ఎన్ని చర్యలు తీసుకుంటున్నప్పటికీ ఫలితం ఉండడం లేదు.

వీసీ పోస్టులకు 1,382 దరఖాస్తులు

- 312 మంది ప్రొఫెసర్లు అప్లై
- అంబేద్కర్ వర్సిటీకి అధికంగా 208 అప్లికేషన్లు
- అత్యల్పంగా ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీకి 51 దరఖాస్తులు
- ముగిసిన సమర్పణ గడువు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని పది విశ్వవిద్యాలయాలకు ఉపకులపతుల (వీసీ) పోస్టులకు భారీగా దరఖాస్తులొచ్చాయి. పది వర్సిటీలకు కలిపి 320 మంది ప్రొఫెసర్లు 1,382 దరఖాస్తులను సమర్పించారు. సోమవారంతో దరఖాస్తు సమర్పణ గడువు ముగిసిన విషయం తెలిసిందే. అత్యధికంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం (బీఆర్‌ఏఓయూ)కు 208, ఉస్మానియా విశ్వవిద్యాలయం (ఓయూ)కు 193, పాలమూరు విశ్వవిద్యాలయం (పీయూ)కు 159, శాతవాహన విశ్వవిద్యాలయం (ఎస్‌యూ)కు 158, మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం (ఎంజీయూ)కు 157, కాకతీయ విశ్వవిద్యాలయం (కేయూ)కు 149, తెలంగాణ విశ్వవిద్యాలయం (టీయూ)కు 135, జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం (జేఎన్టీయూ) హైదరాబాద్ కు 106, పొట్టి శ్రీరాములు తెలుగు వర్సిటీ (పీఎస్‌టీయూ) 66 దరఖాస్తులొచ్చాయి. అత్యల్పంగా జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయం (జేఎన్‌ఏఎఫ్‌ఏయూ)కు 51 దరఖాస్తులను సమర్పించారు. వీసీల నియామకానికి రాష్ట్ర ప్రభుత్వం కొత్త విధానానికి శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. టీఎస్‌పీఎస్సీ చైర్మెన్, సభ్యుల నియామకానికి అనుసరించిన విధానాన్నే వీసీల నియామకానికి వర్తింపచేసింది. అర్హులైన వారి నుంచి దరఖాస్తులను స్వీకరించింది. ఆ పది వర్సిటీలకు 2021, మే 22న వీసీలను నియమించిన విషయం తెలిసిందే. వారి పదవీకాలం ఈ ఏడాది మే 21న ముగియనుంది. దరఖాస్తులు రావడంతో త్వరలోనే వర్సిటీల వారీగా సెర్చ్ కమిటీలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది. వర్సిటీల వారీగా వచ్చిన దరఖాస్తులను ఆ కమిటీ పరిశీలిస్తుంది. అర్హులైన వారి జాబితాను రూపొందిస్తుంది. అనంతరం ముగ్గురు ప్రొఫెసర్ల పేర్లను రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసు చేస్తుంది. వాటిని గవర్నర్ ఆమోదానికి ప్రభుత్వం పంపిస్తుంది. ఆ తర్వాత వీసీలను ప్రకటిస్తుంది.

పర్యావరణ పరిరక్షణ కోసం సీఎం క్యాంప్ ఆఫీస్‌కు పాదయాత్ర

- ప్రారంభించిన ఎల్.చంద్రశేఖర్



నవతెలంగాణ-సంగారెడ్డి

పర్యావరణ పరిరక్షణ కోసం పర్యావరణవేత్తలు మంగళవారం సంగారెడ్డి నుంచి సీఎం క్యాంప్ ఆఫీస్ వరకు పాదయాత్ర చేపట్టారు. రాష్ట్రంలో పర్యావరణ పరిరక్షణ, జీవాయువును పెంచేందుకు చేస్తున్న పాదయాత్రను ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్, బయోడీజిల్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు లింగంపల్లి చంద్రశేఖర్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ కోసం చేస్తున్న ఈ కార్యక్రమానికి అందరూ సహకరించి కాలుష్య నియంత్రణకు తమ వంతు కృషి చేయాలన్నారు. ప్రతి సిటీని, గల్లీని, రోడ్లను పరిశుభ్రంగా ఉంచడంలో కీలకపాత్ర పోషిస్తున్న పారిశుధ్య కార్మికులను సన్మానించామని తెలిపారు. ఐబిలోని వివేకానంద విగ్రహానికి, డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్, మహాత్మ జ్యోతిరావు పూలేల విగ్రహాలకు పూలమాలలు వేసి పాదయాత్రను ప్రారంభించారు. ఈ పాదయాత్రకు తెలంగాణ జర్నలిస్టు యునియన్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు డి.అశోక్ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు యాదయ్య, సభ్యులు రాములు, కొండయ్య, మల్లేష్, రవిరాజు, వేణుగోపాల్ బాలకృష్ణారెడ్డి, ఇందూరి క్రిష్ణ, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రొ.ఆదినారాయణ అంత్యక్రియలు పూర్తి

- చెకుముఖి తాతకు పలువురి నివాళులు..



నవతెలంగాణ-ఓయూ

జేవీవీ రాష్ట్ర మాజీ అధ్యక్షులు ప్రొఫెసర్ ఎం.ఆదినారాయణ అంత్యక్రియలు మంగళవారం పూర్తయ్యాయి. ఆయన ఆదివారం తెల్లవారుజామున మృతిచెందిన విషయం విదితమే. హైదరాబాద్ తార్నాకలోని కిమితి కాలనీలో ఆయన నివాసం నుంచి ఉదయం 11 గంటల సమయంలో మృతదేహాన్ని మల్లాపూర్ శ్మశాన వాటికకు తరలించారు. ఆదినారాయణ కుమారుడు అశోక్ అంత్యక్రియలు చేశారు. అంతకుముందు పలువురు జేవీవీ నేతలు, ప్రజా సంఘాల నాయకులు, ఓయూ సైన్స్ కళాశాల ప్రొఫెసర్లు ఆదినారాయణ మృతదేహానికి నివాళ్లర్పిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఆయనతో ఉన్న గత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. నివాళ్లర్పించిన వారిలో సీసీఎంబీ మాజీ డైరెక్టర్ డా. మోహన్‌రావు, జేవీవీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కోయ వెంకటేశ్వరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్, కోశాధికారి రావుల వరప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి రాజా, రాష్ట్ర నాయకులు జితేందర్, చెలిమెల రాజేశ్వర్, జేవీవీ హైదరాబాద్ నగర అధ్యక్ష, కార్యదర్శులు చంద్రశేఖరరావు, లింగస్వామి, ఔటా అధ్యక్షుడు ప్రొ.మనోహర్ తదితరులు ఉన్నారు.

గౌరయపల్లిలో దొంగల బీభత్సం

- ఒక్క రోజే ఆరు ఇండ్లల్లో చోరీ
- నెలల వ్యవధిలో ఒక ఇంట్లో రెండు సార్లు..



నవతెలంగాణ-కొమురవెల్లి

మెదక్ జిల్లా కొమురవెల్లి మండలంలోని గౌరయపల్లి గ్రామంలో ఒకే రోజు ఆరు ఇండ్లలో దొంగలు బీభత్సం సృష్టించారు. సోమవారం అర్ధరాత్రి ఆరు ఇండ్లలో భారీగా నగదు, బంగారం దోచుకెళ్లారు. తాళాలు వేసిన ఇళ్లను టార్గెట్ చేసుకొని అర్ధరాత్రి ఇండ్ల తాళాలు పగులగొట్టి బంగారు, వెండి ఆభరణాలతో పాటు నగదును అపహరించుకుపోయారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం..

గౌరయపల్లి గ్రామానికి చెందిన నీల కనకయ్య ఇంట్లో 10తులాల బంగారం, బొచ్చు లక్ష్మి ఇంట్లో తులం బంగారం, 6 తులాల వెండి, రూ.21 వేలు, బండి మల్లవ్వ ఇంట్లో 25 తులాల వెండి, తులం బంగారం, రూ.4 వేలు ఎత్తుకెళ్లారు. సన్నపురి రాములవ్వ ఇంట్లో 20 తులాల వెండి పట్టాగొలుసులు, రూ.6 వేలు, నరెడ్ల మల్లవ్వ ఇంట్లో సుమారు రూ.20 వేలు, దొంతరబోయిన భిక్షపతి ఇంట్లో రూ.2 లక్షల 80 వేలను ఎత్తుకెళ్లారు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న చేర్యాల సీఐ ఎల్.శ్రీను, కొమురవెల్లి ఎస్ఐ నాగరాజు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. క్లూస్ టీం ఏఎస్ఐ క్రాంతి ఆధారాలు సేకరించారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ ఘటనలపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు.

నీల కనకయ్య ఇంట్లో సుమారు 11 నెలల కిందట దొంగలు పడి కిలో వెండి ఆభరణాలు, మూడు తులాల బంగారం దోచుకెళ్లారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని వదిలేశారని బాధిత కుటుంబం తెలిపింది. ఆ కేసును ఛేదించక ముందే మరోసారి ఇంట్లో దొంగలు పడి బంగారం ఎత్తుకెళ్లడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. పోలీసులు ఇప్పుడైనా దర్యాప్తు చేసి దొంగలను పట్టుకుని తమకు న్యాయం చేయాలని వాపోయారు.

మంత్రి పదవికి సెంథిల్ బాలాజీ రాజీనామా..!

చెన్నై: తమిళనాడు మంత్రి సెంథిల్ బాలాజీ తన పదవికి రాజీనామ చేశారు. మనీలాండరింగ్ కేసులో అరెస్టయిన ఆయన ప్రస్తుతం జైలులో ఉన్న విషయం తెలిసిందే. అయితే బెయిల్ కోసం ఆయన దాఖలు చేసిన పిటిషన్ మరో రెండు రోజుల్లో మద్రాస్ హైకోర్టు ముందుకు రానున్నది. ఈ నేపథ్యంలో సెంథిల్ మంత్రి పదవికి రాజీనామా చేయడం గమనార్హం. కాగా, న్యాయపరమైన చిక్కుల వల్లే బాలాజీ తన మంత్రి పదవికి రాజీనామా చేయాల్సి వచ్చినట్లు తెలుస్తున్నది. గత ఏడాది జూన్ 14న మనీలాండరింగ్ కేసులో బాలాజీని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) అరెస్టు చేసింది. జైలులో ఉన్నప్పటికీ బాలాజీని సీఎం స్టాలిన్ తన మంత్రివర్గంలోనే కొనసాగించారు. అయితే ఏ శాఖను కేటాయించలేదు. అయితే దీనిపై హైకోర్టు ఇటీవల అసంతృప్తి వ్యక్తంచేసింది. బాలాజీని మంత్రి పదవిలో కొనసాగించే విషయమై మరోసారి ఆలోచించాలని సీఎం స్టాలిన్‌కు కోర్టు సూచించింది. దీంతో బెయిల్ పిటిషన్ రెండోసారి హైకోర్టు ముందు విచారణకు రానున్న నేపథ్యంలో బాలాజీ మంత్రి పదవికి రాజీనామా చేశారు.

సాగర్ సురక్షితమా...?

- సందర్శించిన నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ బృందం
- వారి వెంట ఆంధ్ర, తెలంగాణ నీటిపారుదల శాఖ అధికారులు
- మూడ్రోజుల పాటు కొనసాగనున్న పరిశీలన

నవతెలంగాణ-మిర్యాలగూడ

నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ ప్రాజెక్టు డ్యామ్‌ను మంగళవారం నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ బృందం పరిశీలించింది. 14, 15వ తేదీల్లో కూడా ఈ పరిశీలన కొనసాగనుంది. బందం సభ్యులు సోమవారం సాగర్ విజయవిహార్ అతిథి గృహానికి చేరుకున్నారు. వారికి నీటిపారుదల శాఖ ఎస్ఈ నాగేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ మల్లికార్జున్ పలువురు అధికారులు స్వాగతం పలికారు. అనంతరం విజయ విహార్ అతిథి గృహంలో నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సభ్యులు, సీడబ్ల్యూసీ, కృష్ణా రివర్ బోర్డు సభ్యులు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఇరిగేషన్ అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించారు. అనంతరం సీడబ్ల్యూసీ, కేఆర్ఎంబీ, ఏపీ, తెలంగాణ ఇరు రాష్ట్రాల నీటిపారుల శాఖ అధికారులతో కలిసి సాగర్ ప్రధాన డ్యాం, గేట్లు, గ్యాలరీ, కుడికాలువ, హెడ్ రెగ్యులేటర్, జలవిద్యుత్ కేంద్రం, క్రస్ట్‌గేట్లను, 220, 420 గ్యాలరీలను వాక్‌వే మీద నుంచి స్పిల్‌వేను పరిశీలించారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు జలాశయం కెఆర్ఎంబి పరిధిలోకి తీసుకురానున్న నేపథ్యంలో డ్యాం భద్రత, నీటి నిల్వలు, వినియోగంపై పూర్తిస్థాయిలో నిపుణుల బృందం అధ్యయనం చేసింది. జలాశయం భద్రత, నీటి నిల్వలు, నీటి వినియోగంపై సమగ్రంగా పరిశీలించి సాగర్ డ్యాం జలాశయం వివరాలను నీటిపారుదల శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. 2009లో వచ్చిన వరదలకు ఎంతమేర నీటి ప్రవాహం వచ్చింది, జలాశయం నుంచి ఎన్ని వేల క్యూసెక్కుల వరదనీరు గేట్ల ద్వారా విడుదల చేశారు.. గేట్ల ద్వారా వరదనీరు విడుదల చేస్తున్న సమయంలో ఏమైనా ఇబ్బంది కలిగిందా అంటూ ఆరా తీశారు. డ్యామ్ జలాశయానికి సంబంధించిన ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో వివరాలు తెలుసుకున్నారు. జలాశయానికి సంబంధించిన గేట్స్, గ్యాలరీ, రోప్స్‌ను పరిశీలించారు. గత నెల 9న కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి నేతృత్వంలో తెలంగాణ, ఏపీతో సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమల్లో భాగంగా.. సీడబ్ల్యూసీ డైరెక్టర్ రమేష్ కుమార్ ఆధ్వర్యంలో ఎన్‌డిఎస్ఎ, కేఆర్ఎంబీ, సీడబ్ల్యూసీ ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్ర నీటుపారుల శాఖకు సంబంధించిన 13 మంది బృందం సభ్యులు జలాశయాన్ని సందర్శించారు. ఎన్‌డిఎస్ఏ చైర్మెన్, సీడబ్ల్యూసీ డైరెక్టర్ రమేష్ కుమార్, సిఈ ప్రమీల, ఎస్.ఈ శ్రీనివాస్, ఈఈ విజయలక్ష్మి తెలంగాణ నీటిపారుదల శాఖ అధికారులు సీఈ విజయ్ కుమార్, ఎస్ఈ నాగేశ్వరరావు, ఈఈ మల్లికార్జున, డిఈ శ్రీనివాస్ రావు, పాపారావు, ఏఈ కృష్ణయ్య, సత్యనారాయణ, ఆంధ్రప్రదేశ్ నీటిపారుల శాఖ అధికారులు సిఈ మురళీధర్ రెడ్డి, ఎస్ఈ వరలక్ష్మి, ఈఈ శ్రీహరి, డిఈ మురళీధర్, సీఆర్‌పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్, నాగార్జునసాగర్ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్, అసిస్టెంట్ కమాండెంట్, ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బిల్డర్లకు 'రెరా' షోకాజ్‌లు

- నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు :'రెరా' కార్యదర్శి పీ యాదిరెడ్డి హెచ్చరిక



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (రెరా) రిజిస్ట్రేషన్ లేకుండా ఇష్టం వచ్చినట్టు ప్రకటనలు జారీ చేస్తూ, మార్కెటింగ్ కార్యకలాపాలకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని ఆ సంస్థ కార్యదర్శి పీ యాదిరెడ్డి హెచ్చరించారు. ఈ మేరకు మంగళవారంనాడొక పత్రికా ప్రకటన విడుదల చేశారు. 'రెరా' నిబంధనలు ఉల్లంఘించిన పలు సంస్థలకు షోకాజ్ నోటీసులు జారీ చేశామనీ, 15 రోజుల్లో సంజాయిషీ ఇవ్వకుంటే చర్యలు తప్పవని పేర్కొన్నారు. ఈ మేరకు హఫీజ్‌పేటలో ప్రీ-లాంచ్ కార్యక్రమాలకు పాల్పడుతున్న బిల్డాక్స్ రియల్ ఎస్టేట్ కంపెనీకి ఇప్పటికే షోకాజ్ నోటీసు జారిచేశామనీ, అయితే వారు ఇచ్చిన సంజాయిషీ సంతృప్తికరంగా లేదన్నారు. దీనితో తగిన ఆధారాలతో కొనుగోలుదారు నుండి డబ్బు తీసుకుని రశీదు ఇచ్చినట్లు ఆధారాలు లభించాయనీ, అందువల్ల మరోసారి సంజాయిషీ నోటీసు ఇచ్చామని తెలిపారు. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం జింకల తండాలో జీఆర్ఆర్ విశ్రాంతి రిసార్ట్స్ కూడా 'రెరా' రిజిస్ట్రేషన్ లేకుండా వ్యాపార ప్రకటనలు జారీ చేసి, మార్కెటింగ్ కార్యక్రమాలు నిర్వహించడంతో షోకాజ్ నోటీస్ జారీ చేశామన్నారు. అదే జిల్లా కూసుమంచి మండలం జీలచెరువు గ్రామంలోనూ జీఆర్ఆర్ హైవే కౌంటీ ప్రాజెక్ట్ కూడా ఇదే తరహా ఉల్లంఘనలకు పాల్పడుతున్నట్టు తమ దృష్టికి వచ్చిందనీ, వారికి కూడా నోటీసు ఇచ్చామన్నారు. కూసుమంచి మండలం మునిగేపల్లి గ్రామంలో వెంచర్ వేసిన ఇండో ఖతార్ ప్రాజెక్ట్, అబ్దుల్లాపూర్ మండలం అంబం పేట మున్సిపాలిటీ పరిధిలోని తట్టిఅన్నారంలోని అనంత వనస్థలి హిల్స్ ప్రాజెక్ట్, హైదరాబాద్‌లో పలు ప్రాజెక్టులు చేపట్టేందుకు వ్యాపార ప్రకటనలు జారీ చేస్తున్న గో గ్రీన్ గ్రూప్ ప్రాజెక్టుకు కూడా నోటీసులు జారీ చేశామన్నారు. జీహెచ్ఎంసీ, హెచ్ఎమ్‌డీఏ, డీటీసీపీ, యూడీఏతో పాటు స్థానిక సంస్థల నుండి అన్ని అనుమతులు పొంది, ఆ తర్వాత 'రెరా'లో రిజిస్టర్ కావాలని, ఆయా సంస్థల వ్యాపార ప్రకటనలు, మార్కెటింగ్ సమయంలో తప్పనిసరిగా ఆ రిజిస్ట్రేషన్ నంబర్‌ను ప్రదర్శించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

కేంద్రం విధానాలపై విద్యార్థి లోకం ఉద్యమించాలి

- వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు :దేశవ్యాప్త సమ్మెకు మద్దతు
- 16న రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు, నిరసన ప్రదర్శనలకు పిలుపు



నవతెలంగాణ-ముషీరాబాద్

మోడీ ప్రభుత్వ విద్యార్థి వ్యతిరేక విధానాలపై విద్యార్థి లోకం ఉద్యమించాలని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. 16న దేశవ్యాప్త గ్రామీణ బంద్, సమ్మెకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. మంగళవారం హైదరాబాద్ విద్యానగర్‌లోని పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యాలయంలో వామపక్ష విద్యార్థి సంఘాల నాయకుల సమావేశం జరిగింది. పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు పి.మహేష్ మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పది సంవత్సరాలుగా విద్యార్థి వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య కాషాయీకరణ, ప్రయివేటీకరణ, కార్పొరేటీకరణ చేస్తూ విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే విధంగా నూతన జాతీయ విద్యావిధానాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. విద్యారంగానికి బడ్జెట్‌లో నిధులు ఇవ్వకుండా, స్కాలర్‌షిప్ ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ.. విద్యా వ్యాపారీకరణ, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీలకు సామాజిక న్యాయం దూరం చేసే విధంగా నూతన జాతీయ విద్యావిధానం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. భిన్నత్వంలో ఏకత్వానికి బదులు హిందూత్వ రాజ్యాన్ని స్థాపించడానికి బాటలు వేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ.. 16వ తేదీన సమ్మెలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అజాద్, పీడీఎస్‌యూవీ రాష్ట్ర కార్యదర్శి విజయ్, ఏఐడీఎస్ఓ రాష్ట్ర కార్యదర్శి మల్లేష్, ఏఐఎస్‌బీ నాయకులు హకీమ్ నవీద్, వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు కంచనపల్లి శ్రీనివాస్, అశోక్ రెడ్డి, ప్రవీణ్, గౌతమ్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్‌లో శ్రీచైతన్య విద్యార్థుల హవా

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

జేఈఈ మెయిన్ ఫలితాల్లో శ్రీచైతన్య విద్యార్థులు సత్తా చాటారని శ్రీచైతన్య విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ సుష్మశ్రీ తెలిపారు. 300కుగాను 300 మార్కులతో 100 పర్సంటైల్‌తోపాటు రెండు సబ్జెక్టుల్లోనూ 13 మంది శ్రీచైతన్య విద్యార్థులు 100 పర్సెంటైల్ సాధించారని మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అదే విధంగా మ్యాథ్స్‌లో 34 మంది, ఫిజిక్స్‌లో 68 మంది, కెమిస్ట్రీలో 58 మంది చొప్పున 100 పర్సంటైల్ పొందారని వివరించారు. మొత్తం సబ్జెక్టుల్లో వంద పర్సెంటైల్ 162 మంది విద్యార్థులు సాధించారని తెలిపారు. శ్రీచైతన్యకు పోటీ లేదనీ, పర్సెంటైల్‌లో తిరుగులేదని విద్యార్థులు నిరూపించారని పేర్కొన్నారు. అందుకే మెరుగైన ఫలితాలు వచ్చాయని తెలిపారు. ఐఐటీ, ఎన్ఐటీ ప్రవేశాల కోసం దేశ వ్యాప్తంగా విద్యార్థులు శ్రీచైతన్య వైపు చూస్తున్నారని పేర్కొన్నారు. తమ విద్యార్థులు స్కూల్ స్థాయి నుంచే మంచి ప్రగతిని కనబర్చుతున్నారని తెలిపారు.

ఆకాష్ బైజూస్ విద్యార్థి రిషి శేఖర్ శుక్లాకు వంద పర్సెంటైల్

జేఈఈ మెయిన్ మొదటి విడత ఫలితాల్లో హైదరాబాద్‌కు చెందిన ఆకాష్ బైజూస్ విద్యార్థి రిషి శేఖర్ శుక్లా 100 పర్సంటైల్ సాధించాడని ఆకాష్ బైజూస్ రీజినల్ డైరెక్టర్ ధీరజ్ మిశ్రా తెలిపారు. ఇది ఆదర్శమైన విజయమనీ, విద్యార్థులకు సమగ్ర కోచింగ్, వినూత్న అభ్యాస పరిష్కారాలతో సాధికారత కల్పిస్తున్నామని పేర్కొన్నారు. తద్వారా పోటీ పరీక్షల్లో రాణించేలా చేయడంలో ఆకాష్ బైజూస్ నిబద్ధతను చాటుతున్నదని వివరించారు. ఐఐటీ జేఈఈ కోచింగ్‌ను పలు కోర్సుల ఫార్మాట్‌లలో అందిస్తున్నామని తెలిపారు. మాక్ టెస్ట్‌లు వాస్తవ పరీక్షల వాతావరణం ప్రతిబింబించడం వల్ల, పరీక్షలను ఎదుర్కోవడంలో విద్యార్థులకు అవసరమైన విశ్వాసం అందిస్తున్నామని పేర్కొన్నారు.

యూఏఈ పర్యటనలో ప్రధాని మోడీ.

అబుదాబి: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మూడు రోజుల పర్యటన కోసం మంగళవారం యూఏఈకి చేరుకున్నారు. మంగళవారం ఉదయం భారత్ నుంచి బయలుదేరిన ప్రధాని మోడీ సాయంత్రం యూఏఈ రాజధాని అబుదాబికి చేరుకున్నారు. అబుదాబిలో అడుగుపెట్టిన ప్రధానికి ఘన స్వాగతం లభించింది. యూఏఈ సైన్యం ప్రధానికి గౌరవ వందనం సమర్పించింది. అనంతరం యూఏఈ అధ్యక్షుడు షేక్ బిన్ జాయేద్ అల్ నహ్యాన్.. ప్రధాని మోడీని ఆలింగనం చేసుకుని అబుదాబిలోని తన అధికారిక నివాసంలోకి

పోలీసు నియమాక మేళా

- నేడు సీఎం చేతులమీదుగా పత్రాల అందచేత

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్రంలో కొత్తగా ఎంపిక కాబడిన కానిస్టేబుళ్లతో పాటు ఆర్టీఏ కానిస్టేబుల్స్, ఫైర్ సర్వీసెస్‌కు చెందిన ఫైర్‌మెన్‌లకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి చేతుల మీదుగా బుధవారం నియమాక పత్రాలను అందజేయనున్నారు. ఎల్బీస్టేడియంలో జరిగే ఈ నియమాక ఉత్సవంలో మొత్తం 15,750 మందికి సివిల్, ఏఆర్, టీఎస్ఎస్పీ, పీటీవో, ఎస్పీఎఫ్, ఐటీ కానిస్టేబుళ్లతో పాటు రవాణా, ఫైర్ సర్వీసులకు చెందిన కానిస్టేబుళ్లకు నియమాక పత్రాలు అందజేయనున్నారు. ఇందుకోసం పోలీసు యంత్రాంగం ఎల్బీస్టేడియంలో ప్రత్యేక ఏర్పాట్లుచేసింది. ముఖ్యంగా స్టాల్స్ వారీగా కానిస్టేబుళ్లను విభజించి ప్రణాళికబద్ధంగా నియమాక పత్రాలను అందజేసేలా ఉన్నతాధికారులు ఏర్పాట్లను పూర్తిచేశారు. ఈ కార్యక్రమంలో డీజీపీ రవిగుప్తా, రాష్ట్ర హోంశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ జితేందర్‌తో సహా పలువురు సీనియర్ ఐపీఎస్ అధికారులు పాల్గొంటున్నారు. ఉదయం 9గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభమయ్యేలా అధికారులు ఏర్పాట్లను పూర్తిచేశారు.

ప్రతి పోలీసు స్టేషన్‌లో సైబర్ వారియర్స్

- నేరాల కట్టడే లక్ష్యంగా..

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్రంలో పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టడానికి శిక్షణ పొందిన సైబర్ వారియర్లను రంగంలోకి దించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి పోలీసు స్టేషన్‌లో ఒక సైబర్ వారియర్‌ను నియమించారు. మొత్తం 858 మంది కానిస్టేబుళ్లు, హెడ్ కానిస్టేబుళ్లకు సైబర్ నేరాల నిరోధంపై దాదాపు రెండు వారాల పాటు శిక్షణనిచ్చారు. రాష్ట్ర సైబర్ నేరాల నిరోధక విభాగం ఆధ్వర్యంలో వీరికి శిక్షణ ఇచ్చారు. సైబర్ నేరాలు పసిగట్టడం వాటి రూపురేఖలపై ప్రజలను చైతన్యపర్చడం, ఆ నేరాలు జరిగినప్పుడు ఆ కేసును పకడ్బందీగా ఏ విధంగా దర్యాప్తు చేయాలి, నేరస్తులను ఏ విధంగా గుర్తించాలి, వారి నేరాలకు సంబంధించి ఆధారాలు ఏ విధంగా సేకరించాలి తదితర అంశాల్లో వీరికి సమగ్రంగా శిక్షణనిచ్చారు. వీరు ఈ నేరాల దర్యాప్తులో ఆయా స్టేషన్ల పోలీసు ఉన్నతాధికారులకు సహకరించి ఆ కేసు కోర్టులో పకడ్బందీగా చార్జ్‌షీట్ అయ్యేవరకూ వారి విధులను నిర్వర్తిస్తారని పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు

వారందరినీ రాష్ట్రం నుంచి వెళ్లగొడతాం..

- మణిపూర్ సీఎం మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు

ఇంఫాల్: మణిపూర్ రాష్ట్ర ముఖ్యమంత్రి బీరెన్ సింగ్ మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. 1961 తర్వాత రాష్ట్రంలోకి వచ్చి జీవనం సాగిస్తున్న వారందరినీ గుర్తించి పంపించి వేస్తామని ప్రకటించారు. ఇంఫాల్‌లో ఒక స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. కులం, మతంతో సంబంధం లేకుండా అలాంటి వారిని రాష్ట్రం నుంచి వెళ్లగొడతామని పేర్కొన్నారు. మణిపూర్‌కు చెందిన తెగల ఉనికిని కాపాడేందుకే ఈ చర్యలు చేపడుతున్నామని బీరెన్ సింగ్ చెప్పుకున్నారు. కాగా, మణిపూర్‌లో గత ఆరు నెలలు నుంచి కొనసాగుతున్న హింసాకాండకు అక్రమ వలసదారులు ముఖ్యంగా మయన్మార్ నుంచి వచ్చిన శరణార్థులు కారణమని ముఖ్యమంత్రి బీరెన్ సింగ్ గతంలో వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు ప్రస్తుతం కష్టకాలంలో ఉన్నాం.. ఇక్కడ ఉనికి కోసం పోరాటం జరుగుతోంది అని ప్రకటించారు. ప్రస్తుతతరం అభద్రతాభావంతో ఉందని, ఈ తరం ఎదుర్కొంటున్న అభద్రతాభావం ముందు తరాలకు ఉండకూడదు అని బీరెన్‌సింగ్ అన్నారు.

కాళేశ్వరంపై విచారణ చేసి సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

- పార్లమెంటు ఎన్నికల్లో లబ్దిపొందేందుకే ఆ సమస్యను వాడుకుంటున్నారు
- మాజీ మంత్రి టి హరీశ్‌రావు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కాళేశ్వరం సమస్యపై విచారణ చేసి సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవాలనీ, అలా కాకుండా..వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో లబ్దిపొందేందుకే ఆ సమస్యను కాంగ్రెస్ వాడుకుంటున్నదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్యే టి హరీశ్‌రావు విమర్శించారు. మంగళవారం అసెంబ్లీలోని మీడియా పాయింట్ వద్ద మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, వేముల ప్రశాంత్‌రెడ్డి, కడియం శ్రీహరి, చామకూర మల్లారెడ్డి, సునితా లక్ష్మారెడ్డితో కలిసి మాట్లాడారు. శాసన సభలో సభా సంప్రదాయాలను ఉల్లంఘించారని విమర్శించారు. అధికారపక్షం మాట్లాడిన తర్వాత ప్రతిపక్షానికి అవకాశం ఇవ్వకపోవటం సభా సంప్రదాయాలకు విరుద్ధమని చెప్పారు. మేడిగడ్డ పర్యటన ద్వారా తమపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల లబ్దిపొందిన ప్రజలను అడగాలని ప్రభుత్వానికి సూచించారు. కాళేశ్వరం అంటే ఒక్క మేడిగడ్డనే కాదనీ... అది మూడు బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 19 సబ్ స్టేషన్లు, 21 పంప్ హౌస్‌లు, 203 కిలోమీటర్ల సొరంగాలు, 1,531 కిలోమీటర్ల గ్రావిటి కెనాల్, 98 కిలోమీటర్ల ప్రెజర్ మెయిన్స్, 141 టీఎంసీల స్టోరేజ్ కెపాసిటీ, 530 మీటర్ల ఎత్తుకు లిఫ్ట్, 240 టీఎంసీల ఉపయోగం కలగలిసిన సమూహమేనని చెప్పారు. ఒక్క బ్యారేజీలో ఒకటి రెండు కుంగిపోతే బూతద్దంలో పెట్టి చూపెడుతున్నారనీ, కోడిగుడ్డు మీద ఈకలు పీకుతున్నారని విమర్శించారు. మేడిగడ్డ సందర్శనలో భాగంగా మీరు వెళ్లే దారిలో ఉన్న రంగనాయక సాగర్, మల్లన్నసాగర్, కుడెల్లి వాగు, పచ్చటి పొలాలు చూడాలని వారికి సూచించారు. కాళేశ్వరం ఫలితాలను గురించి రైతులను అడిగి తెలుసుకోవాలన్నారు. కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రంగనాయకసాగర్‌ను చూసి అద్భుతమని మెచ్చుకున్నారని గుర్తు చేశారు. ప్రాజెక్టును సరిదిద్దే ప్రయత్నం చేయాలని సూచించారు. కాంగ్రెస్ హయాంలో పంజాగుట్ట ఫ్లై ఓవర్ కూలి 20 మంది చనిపోయారనీ, దేవాదుల పైపులు పేలి నీళ్లు ఆకాశమంత ఎగిరాయన్నారు. అలాంటి ఘటనలు జరగడం బాధాకరమని చెప్పారు. కానీ తాము ముందుకు వెళ్లాం కదా అని తెలిపారు. ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించొద్దని తాము నిద్ర లేపితే లేచారనీ, ఈ రోజు బీఆర్ఎస్ సభకు పోటీ కార్యక్రమం పెట్టారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ నీతిని ప్రజలందరూ గమనిస్తున్నారని తెలిపారు.



హైదరాబాద్ నేషనల్ బుక్ ఫెయిర్‌లో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో కళాకారుల బోనాల ప్రదర్శన. నవతెలంగాణ-ముషీరాబాద్

ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగించుకోవాలి

ఎలక్ట్రిసిటీ ఎస్ఈ బ్రహ్మం , డీఈ కమల్ కుమార్



నవతెలంగాణ-అంబర్‌పేట:

అర్హులైన వారందరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని ఎలక్ట్రిసిటీ ఎస్ఈ బ్రహ్మం, డీఈ కమల్ కుమార్ అన్నారు. మంగళవారం అంబర్ పేట డివిజన్ పరిధిలోని పటేల్ నగర్ కమ్యూనిటీ హాల్లో 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌పై ప్రజలకు అవగాహన కల్పించి అర్హులైన వారందరూ ఉచిత విద్యుత్‌నీ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఆధార్ కార్డు కరెంట్ బిల్లు, తెల్ల రేషన్ కార్డు, ప్రజా పరిపాలన దరఖాస్తు, తీసుకునిరావాలని కోరారు. ఎవరు కూడా దళారులను నమ్మవద్దని ఎలక్ట్రిసిటీ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటారని ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా కలవొచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డిఈ కమలాకర్, ఏడిఈ శ్రీనయ్య, ఏఈ సిహెచ్ శ్రీనివాస్ తదితర అధికారులు పాల్గొన్నారు.

కంటోన్మెంట్ బోర్డ్‌లో కారుణ్య నియామకాలపై నిర్లక్ష్యమా?

- వెంటనే నియామకాలు చేపట్టాలి
- కేంద్రమంత్రి జీ.కిషన్‌రెడ్డికి సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి ఎం.శ్రీనివాస్ బహిరంగ లేఖ



నవతెలంగాణ-సిటీబ్యూరో

కంటోన్మెంట్ బోర్డ్‌లో కారుణ్య నియా మకాలపై ఇంత నిర్లక్ష్యమా అంటూ సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి ఎం. శ్రీనివాస్ మంగళవారం కేంద్రమంత్రి జీ. కిషన్‌రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్‌లో వివిధ హోదాల్లో పనిచేస్తూ 102 మంది ఉద్యోగులు మృతిచెందారని, వారిలో 80 శాతం మంది పారిశుధ్య విభాగంలో పనిచేస్తున్నారని లేఖలో పేర్కొన్నారు. మృతి చెందిన వారు బలహీనవర్గాల కుటుంబాలకు చెందిన వారన్నారు. బాధిత కుటుంబాలకు చెందిన వారిని కారుణ్య నియామకం కింద ప్రతి ఏటా 5 శాతం మందిని నియమించాలని ఆదేశాలు ఉన్నప్పటికీ గత పదేండ్ల బీజేపీ పాలనలో ఒక్కరిని కూడా నియమించకుండా కేంద్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేసిందన్నారు. కంటోన్మెంట్ బోర్డు ఉద్యోగుల సంఘం ఆందోళనలు చేసిన సందర్భంగా తక్షణమే నియామకాలు చేపడతామని వాగ్దా నం చేసిన రక్షణ శాఖ అధికారులు వారి మాటను నిలబెట్టుకోలేదని లేఖలో పేర్కొన్నారు. కారుణ్య నియా మకాల వెంటనే చేపట్టాలంటూ 2022లో సీపీఐ (ఎం) నగర కమిటీ ఆధ్వర్యంలో విజ్ఞాపన పత్రం ఇచ్చామని, అయినా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదన్నారు. బాధిత కుటుంబ సభ్యులు నియామకాల కోసం కంటోన్మెంట్ బోర్డు అధికారుల చుట్టూ తిరుగుతూ తీవ్ర ఆవే దనకు గురవుతున్నారన్నారు. త్వరలోనే నియా మకాలు చేపడతామని సమాధానం ఇస్తున్న అధికారులు కాలం వెల్లబుచ్చుతున్నారే తప్పా చర్య లు తీసుకోవడం లేదని లేఖద్వారా తెలిపారు. పార్ల మెంట్ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిందంటే తమ నియా మకాలు ఆగిపోతాయని బాధిత కుటుంబ సభ్యులు ఆందోళన చెం దుతున్నారని, ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే కారుణ్య నియా మకాలు చేపట్టాలని లేఖలో డిమాండ్ చేశారు.

నాలా అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

- కమిషనర్ రోనాల్డ్ రోస్



హైదరాబాద్-సిటీబ్యూరో

వరద ముంపు నివారణకు చేపట్టిన నాలా అభివృద్ధి పనులను పూర్తి చేయాలని కమిషనర్ రోనాల్డ్ రోస్ అధి కారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం లింగో జిగూడ కార్పొరేటర్ రాజశేఖర్ రెడ్డి, అదనపు కమి షనర్ లేక్స్, సీసీపీ, ఎస్సీస్ లేక్స్, ఎల్‌బి నగర్ జోన్ ఎస్.ఈ ఇతర శాఖల అధికారులతో సరూర్ నగర్ సర్కిల్ లోని తపోవన్ కాలనీ, గ్రీన్‌పార్క్ కాలనీ లలో కమిషనర్ పర్య టించి పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. సరూర్ నగర్ చెరువు అప్ స్ట్రీమ్, ఇన్ లెట్ల ను పరిశీలించారు. నాలా, బ్రిడ్జి వద్ద ఇరువైపులా పూడిక చేయాలని అధి కారులను ఆదేశించారు. సరూర్‌నగర్ చెరువు అభివృద్ధి పనులపై లేక్స్ అధికారులతో చర్చించి అసంపూర్తి పను లను వెంటనే పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. చెరువు సమీపంలోని కాలనీ గ్రీన్‌పార్క్, తపోవన్ కాలనీ ఎఫ్.టి.ఎల్ సమస్యను, సరూర్ నగర్ సరస్సు మురు గునీటి ప్రవేశం హెచ్.ఎం.డి.ఏ నిర్వహిస్తున్న ఎస్.టి.పి పూర్తిచేయాలని, ఎస్.ఎన్.డి.పి క్రింద నిర్మించిన శంకేశ్వర్ మసీదు వద్ద స్మార్ట్ వాటర్ డ్రైన్ యొక్క. అవుట్ లెట్ సమస్య తీర్చాలని కార్పొరేటర్ కమిషనర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ లేక్స్ శివ కుమార్ నాయుడు, యస్ సి లేక్స్ ఆనంద్, సీసీపీ రాజేంద్ర ప్రసా ద్ నాయక్, ఎల్ బి నగర్ ఎస్సీ అశోక్ రెడ్డి, సర్కిల్-4, సర్కిల్-5 డిప్యూటీ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

హృదయ స్పందన పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం



నవతెలంగాణ-కల్చరల్

కవితలు నాట్యం గానం అంశాలలో హృదయ స్పందన పేరిట నిర్వహించిన పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం వై.ఎస్.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వహణలో ట్రస్ట్ కార్యలయంలో నిర్వహించారు. ట్రస్ట్ వ్యవస్థాపకుడు వై..శ్రీరామ చంద్రమూర్తి మాట్లాడుతూ సమిష్టి కుటుంబాలు దేశ ప్రగతి మూలం అనీ భారతీయ ఆచార వ్యవహారాలులో ఉమ్మడి కుటుంబంకు ప్రాధా న్యత ఉందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న విశ్వ సాహితీ కోశాధికారి, నాట్య గురువు డాక్టర్ కిరణ్మయి మన కళలు సంస్కృతిల గురించి తెలిపారు. విశ్వ సాహితీ స్థాపకుడు పోతుకూచి సాంబ శివ రావు స్మారక సాహితీ అవార్డ్స్ కవుల కు బహుకరించారు .గాయకులు లక్ష్మి రేవతి ఇందిర కల్యాణి మంజుల తదిత రులు పాటలతో ఆకట్టు కోగా అనిక , చతుర్య నాట్య అంశాలు ప్రదర్శించారు. సంస్థ సభ్యులు శ్రీదేవి, ప్రకాష్ రావు సౌజన్య సహన రా మా గౌడ్ పాల్గొన్నారు.

ధార్మిక భావన భారతీయ సంస్కృతిలో భాగం

- శ్రీశైలంలో నిర్మిస్తున్న కాటేజ్‌లకు విరాళం అందించిన సురేష్



నవతెలంగాణ-అంబర్‌పేట

ధార్మిక విధానాన్ని కొనసాగించడం భారతీయ సంస్కృతిలో భాగమని బీజేపీ ఓబీసీ మోర్చా నేషనల్ సోషల్ మీడియా మెంబర్ పెరిక సురేష్ అన్నారు. మంగళవారం శ్రీశైలం దేవస్థానంలో పెరిక సంఘం నిర్మిస్తున్న 57 కాటేజ్‌లు నిర్మాణం కోసం విరాళం అందజేశారు. ఈ సందర్భంగా పెరిక సురేష్ మాట్లాడు తూ దైవచింతనతో పాటు గుడి, బడుల వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. సామాజిక కార్యక్రమంలో భాగంగా నల్గొండ పార్లమెంట్ పరిధిలోని శిథిలావస్థలో ఉన్న 100గుళ్లలో దూపదీప నైవద్యం కోసం ఆర్థిక సహాయం, 100 బడులలో మౌళిక వసతుల కల్పించేందుకు ఆర్థిక సహాయం అందించ నున్నట్లు చెప్పారు. 28గుళ్ళ, 11 స్కూళ్లకు ఆర్థికసాయం అందించామని వివరించారు.

CHANGE OF NAME

రాసుమల్ల స్మిత తండ్రి పద్మారావు, ఇంటి నెం: 3-3-59, ఓల్డ్ మల్లాపూర్, ఉప్పల్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, విద్యార్హత : ఎస్ఎస్‌సి, వృత్తి: గృహిణీ అను నేను ఇక మీదట రాసుమల్ల సుమ భర్త రాసుమల్ల రాజుగా పరిగణించాలి. తల్లిదండ్రుల తప్పిదం వల్ల స్కూల్ రికార్డ్సులో జరిగిన పొరపాటును సరిదిద్దుట కోసం..

IN THE HIGH COURT FOR THE STATE OF TELANGANA
AT: HYDERABAD
CRL.P.NO. 11172 OF 2022

BETWEEN:
Sri Priya ...Petitioner
AND
The State of Telangana And another ...Respondents

TO
S.Bandeppa S/o.Ravulappa, aged about 39 years, Occ:Govt. Teacher R/o.H.No.2-2-24/1, Saipur, Tandur, Vikarabad District.

Please take notice that the above named petitioner filed the CRL.P.NO.11172 of 2022 to quash the proceedings in C.C.No.59 of 2020 on the file of the Court of Hon'ble Judicial First Class Magistrate at Tandur, Vikarabad District. The notices sent to by RPAD were returned un-served.. Thus, the Hon'ble High Court permitted the petitioner to serve notice to you by way of publication and the matter stands posted **on12-03-2024** for your appearance through your advocates or personally.

KRISHNA KISHORE KOVVURI
ADVOCATE
Counsel for the Petitioner
10-11-741/C/A/42, Opp.Tennia Court, Moosarambagh, Dilsukh Nagar Hyderabad-500036.

IN THE COURT OF THE HON'BLE XII ADDL. JUNIOR CIVIL JUDGE.
AT: RAJENDRANAGAR.
O.S.NO.54 OF 2023

BETWEEN:
D.Narsing Rao & 4 others ...Plaintiffs.No.1 to 4
AND
The Mandal Revenue Officer, Rajendranagar, R.R District ...Defendant

To,
All Concerned

Please take notice that the above named plaintiffs have filed the above suit for declaration to declare the plaintiffs as Legal Heirs of Late.D.Gandama who expired **on 28.11.2011**, seeking issuance of legal heir certificate in their favour being only legal heirs.

If any person(s) have any Interest in the above matter and having any kind of objection in issuance of legal heir certificate may filed their objections before the Hon'ble court **on 26.02.2024 at about10.30 AM** in person or through an advocate, if no objection is received by the court the matter will be decided as exparty.

//BY ORDER OF THE COURT//
E.SHIVA KUMAR
ADVOCATE
#2-39, Village Thodupally. Shamshabad Mdl., R.R.Dist-509325, Cell:7659085385,

---

IN THE COURT OF THE HON'BLE III SENIOR CIVIL JUDGE, R.R.DISTRICT
AT: L.B. NAGAR
I.A.NO.09 OF 2020
IN
O.S.NO.667 OF 2014

BETWEEN:-
Jakkula Chinna Narsimha ...Petitioner/Plaintiff
AND
Smt.J.Kishtamma & others ...Respondents/Defendants

To
8)Jakkula Srisailam, S/o.Late Yadaiah, aged about 40 years, Occ: Agriculture
9)Jakkula Ramulu, S/o.Late J.Yadaiah, aged about 35 years, Occ: Agriculture Sl.No.8 & 9 are R/o.Piglipur village, Hayatnagar Mandal, R.R.District. ....Respondent /Defendant No.8 & 9

Please take Notice that the above-named Petitioner /Plaintiff has filed the above suit for Partition and separate possession against the Respondents/ Defendants and in which the above said IA No.09 OF 2020, filed for to appointing Advocate Commissioner to divide the Schedule of Property, and the same is posted for your appearance i.e. Respondent/Defendant No.8 & 9 **on 29-02-2024 at 10:30 a.m.**, on the above said court. As such, please make it convenient to attend either in person or through an Advocate.Failing which, the matter will be decided as Exparte.

//BY ORDER OF THE COURT//
D.VENKAT REDDY
ADVOCATE.
Office at: H.No.11-8-157/A, Road No.9, Kranthinagar, Kothapet, Hyderabad.Mobile:9948097075.

IN THE COURT OF THE HON'BLE I ADDL. DIST JUDGE, MALKAJIGIR DISTRICT
AT: MALKAJIGIRI
A.S.No.155/2022

BETWEEN:
Smt.Kankanala Survarna ......Appellant
AND
R.Bal Reddy & another ...Respondents

To,
R.Bal Reddy S/o.Ram Reddy, Aged about 45 years, Occ: Business, R/o.H.No.2-47, Kakatiya Nagar, Habsiguda, Hyderabad. ...Respondent No.1

NOTICE

Take notice that the Appellant filed the above Appeal No.155/2022, which stands posted to **22-02-2024** for appearance of you,. You are therefore required to appear before the Hon'ble I Addl.Dist Judge, Malkajigiri District, at Malakajigiri on that day **at 10:30 Am** in person or through an advocate without fail. In case, you fail to appear, on that day the matter will be decided in your absence.

//BY ORDER OF THE HON'BLE COURT//
M.MURALI
ADVOCATE,
Vayupuripuri Colony, ECIL, M.M.Dist.

IN THE COURT OF THE IX ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE:R.R.DISTRICT::AT L.B.NAGAR.
I.A.NO. 658/2022
IN
O.S.No.634/2022

BETWEEN:-
Mr.Srinivas Goud. ....PETITIONER/PLAINTIFF.
AND
Lambada Kamli and others. ...RESPONDENTS/ DEFENDANTS.

To,
14.T.Naresh Kumar, S/o.Bal Reddy, Aged about 61 years, Occ:-Business, R/o.H.No.51, MIGH, Mehdipatnam, Hyd-28.
15.C.Abhimanya Reddy, S/o. Giridhar Reddy, Aged about 41 years, Occ;-Business, R/o.H.No.6-3-631/1, Khairatabad, Hyderabad.
(RESPONDENT Nos.14 & 15 /DEFENDANT Nos.14 & 15)

Please take notice that the Petitioner/Plaintiff above named has instituted the aboveI.A.No. 658/2022 in O.S.No.634/2022 against you and others for grant of interim injunction restraining the Respondents from interfering with the peaceful possession and enjoyment of the suit schedule property. You are hereby summoned to appear in the above case before this Hon'ble Court in Person or by a Pleader on the 21st day of February, 2024 at 10-30 A.M., to answer the same, failing which the court will be disposed of exparte.

// BY ORDER OF THE COURT //
CH.RANGA,
ADVOCATE,
H.NO.1-8-522, S.V's Papaiah Estate, Chikkadpally, Hyderabad-20.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE: MEDCHAL-MALAKAJGIRI DISTRICT::
AT: MEDCHAL
O.S.No.165 OF 2022

Between;
Mohammed Ahmed Khan @ Shaik Hymad Khan ...PLAINTIFF
AND
V.Satyanarayana Raju and another ...DEFENDANTS

To:
1. V.Satyanarayana Raju S/o Venkata Soma Raju, Aged 87 years, Occ: Business,
2. V.Appala Raju s/o Venkata Soma Raju, Aged 76 years, Occ: Business,
Both are R/o Shamirpet Village and Mandal, Medchal-Malkajgiri District-500101 ...Defendants

Take notice that the above-named Plaintiff has filed the above suit against the defendants seeking Perpetual Injunction to restrain the interference into the non-agricultural land admeasuring Ac.0-16 guntas equivalent to 1936 sq.yards, situated in Sy.No. Sy. No. 1291/Part(D) of Shamirpet Village and Mandal, Medchal-Malkajgiri District. That despite several attempts to serve summons upon you, turned futile and as such the Hon'ble Court was pleased to order, permitting the counsel to serve the summons on you by way of substitute service and the matter stands posted to 01-04-2024 for your appearance. Therefore, you are hereby directed to appear before the Hon'ble Court on 01-04-2024 at 10:30 a.m. either in person or through advocate, failing which the matter will be decided exparte, basing on the records available. (As per the orders of the Hon'ble Court)

Sd/-
PAPAIAH PEDDAKULA,
Amreen Fathima,
ADVOCATES,
Flat No.202, Classic Emerald Apartment, Behind Joy-Alukkas, Durga Nagar, Panjagutta, HYDERABAD-500082. Cell: 9949925057.

IN THE COURT OF HON'BLE IX ADDITIONAL CHIEF JUDGE, CITY CIVIL COURTS,
AT: HYDERABAD.
I.A.NO.1843 OF 2018
IN
O.S.NO.441 OF 2014.

BETWEEN:
Smt.A.Sharvani & 2 others ....Petitioner/Plaintiffs
And
Smt.R.Indira Balasubrahmanyam & others ...Respondents/Defendants.

To:
1.Smt.R.Kalpana W/o.Mr.Mani kantan, D/o.Late Sri R.V.Balasubra hmanyam, ...Respondent No.3
2.Smt.R.Kanchana,W/o.Mr. P.Arvind, D/o Late R.V.Balasubra hmanyam ...Respondent No.4
Both R/o.Flat No.103, 'A' Block, Nandanam Apartments, Fateh Sultan Lane, Nampally,Hyderabad.

WHEREAS the Petitioner aforementioned filed a suit under Section.26 and Order 7 Rule 1 and 2 of CPC for partition and Injunction, the above I.A.No.1843/ 2019 filed to set-aside the abatement order **dt. 12-07-2018.**

You both are required to appear in the Court on **D/7 th March, 2024 at10-30 a.m.**, Forenoon in person or by a Pleader duly instructed and able to answer all material questions relating to the above proceedings. In default of such appearance on the aforesaid day, the Petition will be heard and determined in your absence.

(BY ORDER OF THE COURT)
K.V.RAMARAJU &
Y.SIVA GOPAL
ADVOCATES,
Flat No.201, 2 nd Floor Krishna Apartments, Road No.1, KPHB Colony Kukatpally,Hyd-500085. Tel: 9440470639 &98480 51546.

IN THE COURT OF THE IX ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE:R.R.DISTRICT::AT : L.B.NAGAR.
I.A.NO. 657/2022
IN
O.S.No.634/2022

BETWEEN:-
Mr.Srinivas Goud. ....PETITIONER/PLAINTIFF.
AND
Lambada Kamli and others. ...RESPONDENTS/ DEFENDANTS.

To,
14.T.Naresh Kumar, S/o.Bal Reddy, Aged about 61 years, Occ:-Business, R/o.H.No.51, MIGH, Mehdipatnam, Hyd-28.
15.C.Abhimanya Reddy, S/o. Giridhar Reddy,Aged about 41 years, Occ;-Business,R/o.H.No.6-3-631/1, Khairatabad, Hyderabad.
(RESPONDENT Nos.14 & 15 /DEFENDANT Nos.14 & 15)

Please take notice that the Petitioner/Plaintiff above named has instituted the above I.A.No. 657/2022 in O.S.No. 634/2022 against you and others for grant of interim relief restraining the Respondents from alienating the suit schedule property to any 3rd parties. You are hereby summoned to appear in the above case before this Hon'ble Court in Person or by a Pleader on the 21st day of February, 2024 at 10-30 A.M., to answer the same, failing which the court will be disposed of exparte.

// BY ORDER OF THE COURT //
CH.RANGA,
ADVOCATE,
H.NO.1-8-522, S.V's Papaiah Estate, Chikkadpally, Hyderabad-20.

PUBLIC NOTICE

The general public are hereby informed that **1) Smt. Paladugu Blessy, W/o P.Vijay Kumar,** aged about 29 years, Occ: Housewife, R/o H.No. 13-211, NLB nagar, Near Abdulkalam Statue, Qutbullapur, Medchal-Malkajgiri District, and 2) Sri. Paladugu Vijay Kumar, S/o Sri. P. David Raju, about 34 years, Occ: Business, R/o H.No. 8-3- 194/4, Vengal Rao Nagar, Yousufguda, Hyderabad, have approached M/s Shriram Finance Ltd, Basheerbagh Branch Hyderabad for depositing their title deeds under Sale Deed vide Doc. No. 3024/2021 Dt:-21-01-2021 by way of equitable mortgage in respect of schedule property for securing their future liability towards the loan amount. If any person or persons are having any objections, right, claim, title, interest over the schedule property they shall approach the undersigned with certified copies of documents in support of their claim within (7) Seven days from today, failing which the loan amount will be sanctioned to 1) Smt. Paladugu Blessy, W/o P.Vijay Kumar and 2) Sri. Paladugu Vijay Kumar, S/o Sri. P. David Raju have approached M/s Shriram Finance Ltd, Basheerbagh Branch and no claim or no objection of any nature thereafter will be entertained thereafter. Hence the notice.

SCHEDULE OF THE PROPERTY

All that part and parcel of the House bearing No. 13-211 (PTIN No. 1152 200541), with a Plinth area of 100.0 Sft., ACC Roof, on land admeasuring 107.0 Sq. Yds, or its equivalent to 89.45 Sq.Mtrs, in Sy. No. 217, situated at NLB Nagar, Gajularamaram Village, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, and bounded as follows:
North : 6'0 Wide Road
South Mini Industrial area
East : House No. 13-210 belongs to D.Balaiah.West : House No. 13-212 belongs to late Bramhachary

For NomosVistas, The Lawyers,
Govardhan Venu,
Advocate & CEO
C-701 Skyline & Sterling Residency, Basheerbagh, Hyderabad 29.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE: IBRAHIMPATAN
R.R.DISTRICT
AT. IBRAHIMPATAN
O.S.NO. 93 OF 2023

Between:
B.Jagadeshwar & others ....Plaintiffs
And
L.Nagabushanam .....Defendant

To,
L.Nagabushanam S/o Narsimha, aged 82 years, occ:Business, R/o Bodduppal village, Uppal Mandal, R.R.District. ...Defendant.

Please take notice that the above named plaintiff has filed the above said suit against you for a suit for for perpetual injunction in respect suit schedule property before the above Hon'ble court and the above said suit vide O.S.No.93 OF 2023 is Posted on.21-02-2024 for your appearance and written statement.

Therefore you are hereby requested to appear in the above said suit proceedings either in the above said suit proceedings either in person or through an advocate **on.21-02-2024** at 10:30am before the above Hon'ble court, otherwise the matter will be diced in your absence as per law.

//BY ORDER OF THE HON'BLE COURT//
D. JAGAN
T. SAIKUMAR
G. BHANU KUMAR
Advocates
Ibrahimpatan, R.R.Dist.
Cell No.9849072118

IN THE COURT OF HON'BLE XX JUNIOR CIVIL JUDGE
CITY CIVIL COURT
AT: HYDERABAD
I.A.NO.145 OF 2023
IN
O.S.NO.396 OF 2014

BEWEEN:
K.Bikshapathi & Another ...Petitioner/Plaintiff
AND
Smt.Ashamma Died per LRaj ...Respondent/ Defendant

To,
2.Smt. Anuradha, W/o.Laxman, aged about 35yrs,Occ:Household,
4.Laxman, S/o.Kurmaiah, aged about 38 years, Occ: Business, Both are R/o.H.No.5-5-343/6/B, 1st Floor, Patel Nagar, Nampally, Gandhibhavan, Hyderabad-
5.K.Yadaiah, S/o.Late Kurmaiah, aged about 64 years, Occ: Pentioner, R/o.H.No.5-5-343/6/B, 1st Floor, Patel Nagar, Nampally, Gandhibhavan, Hyderabad-
6.K.Devender, S/o.Late Kurmaiah, aged about 42 yrs,Occ:Business, R/o.H.No.5-5-258, Patel Nagar, Nampally, Gandhibhavan, Hyderabad-5000 01.

Please take notice that in the above named Plaintiffs filed the above I.A. to restoration of the suit. As such the above suit and I.A. is posted **on01-03-2024** for your appearance the concern persons or here by the directed to appear either in person or through an advocate before the said court **at 10.30 AM.** failing which the case will be heard and decided in your absent.

(BY THE ORDER OF THE HON'BLE COURT)
SD/-
A.RAJENDER KUMAR
ADVOCATE
Office at H.NO.3-6-368, Flat No. 409, Garonda Mitra Apartments, Street NO.10 Himayathnagar, Hyderabad-29, Cell # 9866570292

IN THE COURT OF THE HON'BLE CHIEF JUDGE, CITY CIVIL COURT
AT : HYDERABAD
CMA.NO. 59 OF 2023

BETWEEN:
M/s.NeoGlobe Tours &Travels ...Appellant
AND
IRCON Infrastructures & Services Limited and another ...Respondent

To,
The Estate Officer, Secunderabad Division, SSRLY, Secunderabad ...The Respondent No.2

It is hereby notice to the General Public that the Petitioner i.e., **M/s. Neo Globe Tours and Travels** had filed a case vide C.M.A.No.59 of 2023 on the file of Hon'ble Chief Judge, City Civil Courts at Hyderabad. The Hon'ble Court iss ued summons to the **Respondent No.2 i.e., The Estate Officer, Secunderabad Division, SSRLY, Secunderabad.** Even in spite of number of notices to the Respondent No.2, the Respondent No.2 never turn up to the court. Hence the Appellant in the above case had filed a petition before the Hon'ble Court to issue substitute summons to the Respondent No.2. The Hon'ble court ordered to issue summons to the Respondent No.2 by way of publication in Daily News Paper. Hence this is for the information to the Respondent No.2 to appear in the Hon'ble Court by the next date of hearing i.e, **dt: 19-02-2024, at 10.30 am** in person or through their Counsel otherwise the matter will be decided in your absence.

//BY THE ORDER OF THE COURT//
S.SHARATH KUMAR
ADVOCATE
R/o. 2-56-33-6/a, Sainagar, Madhapur, Hi-Tech City, Hyderabad- 500 081. M: 7330858085

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL.JUNIOR CIVIL JUDGE: IBRAHIMPATAN:
R.R.DISTRICT
AT: IBRAHIMPATAN
I.A.No.50 OF 2023
IN
O.S.NO. 93 OF 2023

Between:
B.Jagadeeshwar & others ...Petitoiners/Plaintiffs
AND
L.Nagabushanam ...Respondent/Defendant

To,
L.Nagabushanam S/o Narsimha, aged 82 years, occ: Business, R/o Bodduppal village, Uppal Mandal, R.R.District ...Respondent/Defendant.

Please take notice that the above named Petitioner/plaintiff has filed the above said suit against you for a suit for perpetual injunction in respect suit schedule property vide OS.No.93 of 2023 and also filed Petition U/O.39 Rule 1 and 2 r/w sec.151 of CPC for not to interfere into the suit schedule of property vide I.A.No.50 of 2023 in OS.No.93 of 2023 before the above Hon'ble court and the above said I.A.No.50 of 2023 in O.S.No.93 OF 2023 is Posted on. 21-02-2024 for your appearance and counter.

Therefore you are hereby requested to appear in the above said I.A., proceedings either in the above said suit proceedings either in person or through an advocate on. **21-02-2024 at 10:30am** before the above Hon'ble court, otherwise the matter will be diced in your absence as per law.

//BY ORDER OF THE HON'BLE COURT//
D. JAGAN
T. SAIKUMAR
G. BHANU KUMAR
Advocates
Ibrahimpatan, R.R.Dist.
Cell No.9849072118.

IN THE COURT OF THE HON'BLE, II ADDL.JUNIOR CIVIL JUDGE-CUM-II ADDL. METROPOLITAN MAGISTRATE,
AT: MALKAJGIRI
O.S.NO. 72 OF 2024

BETWEEN:
1.Manemma Kaddi W/o.Late. Ramanna Kaddi,aged about 65 years, Occ: House wife,
2.Kaddi Ravi Kesari S/o.Late. Ramanna Kaddi, aged about 45 years, Occ: Software Engineer.
3.Smt.Rajini Kaddi @ Rajini Gill W/o.Sujit Gill D/o.Late Ramanna Kaddi aged about 41 years, Occ: House wife. R/o.B301, Salarpuriya Sancity, Opp: Wipro Corp.Office, Doddakannalli, Bengaluru, Karnataka-560035.
4.Rakesh Kaddi S/o.Late. Ramanna Kaddi, aged about 40 years, Occ: Pvt.Employee Sl.No.1, 2 &4 are R/o.H.No.1-4-180, C-25/2 BHEL, Colony, Opp:Layola Degree College, Old Alwal, Medchal-Malkajgiri District-T.S-500010 ...Plaintiffs
AND
1.The Tahasildar,Alwal Mandal, Medchal - Malkajgiri District.
2.ALL CONCERNED ...Defendants

To
2.ALL Concerned ....Defendant No.2

Please take Notice that the above said Plaintiffs are filed the above suit for Declaration to declare the Plaintiffs as the Legal heirs of Late Ramanna Kaddi against the Defendants in respect of the suit Schedule of Property, in which if any person or persons having any claim, interest or objections they may appear before the above said court on26-02-2024 at 10.30 a.m., as such please make it convenient to attend either in person or through an advocate, failing which, the matter will be decide Ex-Parte.

//BY ORDER OF THE COURT//
N.NISHIKANTH VARMA
ADVOCATE.
H.No.2-2-644/A/1,Street No.14, BaghAmberpet,Hyderabad-500013 Mobile No. 9550294502.

IN THE COURT OF THE HON'BLE III SENIOR CIVIL JUDGE, R.R.DISTRICT
AT: L.B.NAGAR
I.A.NO. 10 OF 2020
IN
O.S.NO.667 OF 2014

BETWEEN:-
Jakkula Chinna Narsimha ...Petitioner/Plaintiff
AND
Smt.J.Kishtamma &others ...Respondents/Defendants

To
8)Jakkula Srisailam, S/o.Late Yadaiah, aged about 40 years, Occ: Agriculture
9)Jakkula Ramulu, S/o.Late J.Yadaiah, aged about 35 years, Occ: Agriculture
Sl.No.8 &9 are R/o.Piglipur village, Hayatnagar Mandal, R.R.District. ...Respondent /Defendant No.8 &9

Please take Notice that the above-named Petitioner /Plaintiff has filed the above suit for Partition and separate possession against the Respondents/Defendants and in which the above said IA No.10 OF 2020, filed for Passing the Final Decree Proceedings, in respect of suit schedule Property and the same is posted for your appearance i.e.Respondent/Defendant No.8 & 9 **on 29-02-2024 at 10.30 a.m.**, on the above said court. As such, please make it convenient to attend either in person or through an Advocate. Failing which, the matter will be decided as Exparte.

//BY ORDER OF THE COURT//
D.VENKAT REDDY
ADVOCATE.
H.No.11-8-157/A, Road No.9, Kranthinagar, Kothapet, Hyderabad. Mobile :9948097075.

IN THE COURT OF THE HON'BLE II ADDL.JUNIOR CIVIL JUDGE MEDCHAL-MALKAJGIRI DIST, UPPAL
AT: L.B.NAGAR
O.S.NO.2731 OF 2022

BETWEEN:
B.VIJAYA LAKSHMI ...Plaintiff
AND
A.PADMALATHA and other ...Defendants

To
1.ADIGOPULA.PADMALATHA, W/o.A.PHANEEDRA Aged about 43 years, Occ:Business ,C/o. S.JAGADEESH, R/o.H.NO.4-130-28, Huda Sai Nagar, Vanasthali puram, Hyderabad
2.ADIGOPULA.MOUNIKA, D/o A.PHANEEDRA,W/o.S.JAGADEESH, Aged about 25 years, Occ:Pvt Job, R/o.H.NO.4-130-28, Huda Sai Nagar, VanasthalipuramHyderabad ...DEFENDANTS

Take notice that the above named Plaintiff has instituted the above said OS.No.2731/2022 against the above said defendants. Both You are the defendants no.1 & 2 were hereby summoned to appear before this Hon'ble Court in person on DT:**12-03-2024 at 10.30.am.**In default of your appearance on the day aforementioned, the EP will be heard and determined in your absence.

//BY ORDER OF THE COURT//
M.RANGA SWAMY
COUNSEL FOR PLAINTIFF

BEFORE THE HON'BLE SENIOR CIVIL JUDGE-CUM-ASSISTANT SESSIONS JUDGE,
RANGA REDDY DIST.
AT: KUKATPALLY, R.R.DIST, TELANGANA
I.P.NO. 25 OF 2022

BETWEEN:
Pechetti Venkata Ramakrishna ...Petitioner
AND
K.Suni Babu & others ...Respondent No 1 to 2

1.Sri Chode Anil Kumar, S/o.Not known, (R-3) Aged Major, Occ: Business, R/o.New Vivekananda Nagar, Near Neuton High School Kukatpally. Hyderabad-500018 Cell:8885527531
2.Sri.Peta Prasad Babu, S/o.Not known, (R-4), Aged Major, Occ: Business,R/o.H.No.14-1-211/5/5/3, Parwath nagar Allapur, Borabanda, Nr.Gym Hyderabad 500081 Cell: 8142121763
3.Sri.Kasi Viswanatham, S/o.Not known, (R-5), Aged Major, Occ: Business, R/o.Pragathinagar, Nr. Ramalayam Kukatpally, Hyderabad 500075, Cell: 9110340382
4.Sri.Harish Kumar, S/o.Not known (R-7), Aged Major, Occ: Business R/o.H.No.3-153/1, Mallikipuram Opp BSNL Office, Kadalivari Group East Godavari, AP-533253 Cell: 9493779283
5.Sri.Srisailam,S/o.Not known, (R-8), Aged Major, Occ: Business R/o.Plot No.274,New Vivekananda Nagar Allapur, Borabanda, Hyderabad 502 500018 Cell: 9849874201, 8074822580
6.Sri.Naidu, S/o.Not known, (R-10) Aged Major, Occ: BusinessR/o.Plot No.274, New Vivekananda Nagar Allapur, Borabanda,Nr.Sri saiDurga Rice Traders, Hyderabad 500018 Cell: 9848733559
7.Sri Sridhar Yadav, S/o.Notknown, (R-11) Aged Major, Occ: Business R/o.Plot No. 274,NewVivekananda Nagar Allapur, Borabanda, Nr.Sri saiDurga Rice Traders Hyderabad 500018, Cell: 9133084562
8.Sri Akarapu Srinivas, S/o.Not known, (R-12) Aged Major, Occ: Business,R/o.H.No.14-1-211/5/5/3, Parvath Nagar Allapur, Borabanda, Nr.Gym Hyderabad 500081 Cell: 7702547778
9.Sri Mahender Reddy, S/o.Not known, (R-13) Aged Major, Occ: Business, R/o.Plot No.274, New Vivekananda Nagar Beside Newton HighSchool, Sri Sai Durga Rice Traders Borabanda, Hyderabad-500018, Cell: 9030121163
10.Sri Pechetti Varada Raju, S/o Not known.(R-14)Aged Major, Occ: Business, R/o.No.3706, New MIG, Tellapur, Near Water Tank Rama chandrapuram,Hyderabad- 502032 Cell: 9908743668
11.Smt Shubhashini, W/o.Not known, (R-17) Aged Major, Occ: Housewife, Cell:
12.Sri.Madhu, S/o.Not known, (R-18), Aged Major, Occ: Business R/o.H.No.3-30/9, NewVivekananda Nagar Allapur, Hyderabad- 500081 Cell:7893545185
13.K.Krishna, S/o.Not Known (R-22) Aged Major, Occ: Business R/o Nr.Kakinada Bridge Kakinada Cell:7993593185
14.CH.Durga Prasad, S/o.Not Known (R-24) Aged Major, Occ: Business R/o.H.No.6-281A, Bank Colony Chinthal, Cell:9347709393
15.Darshan Sri Sivallal (R-25) Sweet Shop, Near Borabanda Bust Stand Hyderabad

Please take notice that the above named Petitioner have filed the above I.P.No.25/2022 for Petition Filed on behalf of the Petitioner U/s. 10 & 7 of the Provincial Insolvency Act 1920 and Rule 28 of the T.S. against the Respondents. Thereby the Hon'ble Court was pleased to order notices to the Respondent No.3,4,5,7,8,10,11,12,13,14,17,18, 22,24 and 25 by way of this publication and the above matter is stand posted **on 07.03.2024.**

You are hereby required to appear in this Court o**n the 7th day of March 2024 at 10:30 A.M.** this forenoon in person or by pleader duly instructed able to answer all material questions relating to the above proceedings.

And also notice that in the default of your appearance on the above said day the issue will be settled and that the position heard and determined in your absence you shall also bring with you or send by your pleader any do payment which the petitioner desire to inspect the documents on which intend to repay in support of defence you are required.

(BY ORDER OF THE HON'BLE COURT)
SD/-
MD.KHASIM RAZEE
D.ARUN KUMAR
ADVOCATES,
Chandanagar, R.R.Dist Telangana Cell: 9948660785

'మాయ మాటలతో మోసం చేయడానికి కేసీఆర్ ప్రయత్నం'



నవతెలంగాణ-బడంగ్‌పేట్

మాజీ కేసీఆర్ మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేయటానికి ప్రయత్నం చేస్తున్నారని కాంగ్రెస్ మహేశ్వరం నియోజకవర్గం ఇన్‌చార్జి కిచ్చాన్నగారి లక్ష్మారెడ్డి విమర్శించారు. మంగళవారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అనాడు కృష్ణా జలాలు వాటా కోసం ట్రైబ్యునల్ మీటింగ్‌కు వెళ్లని కేసీఆర్ సర్కార్ ఇప్పుడు మళ్లీ మాయమాటలు చెబుతున్నారని మండి పడ్డారు. పదేండ్లు ఫామ్ హౌస్‌లో పడుకున్నారా అని ప్రశ్నించారు. కాళేశ్వరం కట్టి లక్షన్నర కోట్లు వృధా చేసి కృష్ణా, గోదావరి జలాల వాటాను ఆంధ్రకు కట్టబెట్టి ఇప్పుడు కాంగ్రెస్ సర్కార్‌పై పిట్టలదొర మాటలు చెప్పడం సిగ్గు చేట్టన్నారు. కేసీఆర్‌ను జనం నమ్మే స్థితిలో లేరని ఎద్దేవా చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల కోసం కేసీఆర్ జిమ్మిక్కులు, సభలు సమావేశాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ప్రాణహిత, చేవెళ్ల ప్రాజెక్టుకు మంగళం పాడి రంగారెడ్డి జిల్లాను ఏడారి చేశారని మండిపడ్డారు. బీఆర్ఎస్ గల్లీలో లేదు.. ఢిల్లీలో లేదని, ఎంపీ ఎన్నికలతో కారు షెడ్డుకు పోవటం ఖాయమన్నారు.

ఘనంగా ఉప్పల శ్రీనివాస్‌గుప్తా 27 వ వివాహ వార్షికోత్సవం



నవతెలంగాణ-నాగోల్

రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మెన్, ఐవీఎఫ్ జాతీయ కార్యనిర్వాక అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తా 27వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఆయ సతీమణి తో కలిసి హైదరాబాద్ నగరంలోని అబ్దులాపూర్ మెట్, పెద్దఅంబర్ పేటలో ఉన్న వారి గోదాములోని శ్రీ ఎల్లమ్మ అమ్మ వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

జంట కార్పొరేషన్లలో కలెక్టర్ గౌతమ్ పర్యటన



నవతెలంగాణ-బోడుప్పల్

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సమీకృత వ్యర్థాల శుద్ధీకరణ పార్క్‌ను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్, మేయర్ జక్క వెంకట్‌రెడ్డి, కమిషనర్ ఇస్లావత్ నమ్మతో కలిసి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా మేయర్ నగర పరిధిలో తడి, పొడి, చెత్తను వేరు చేసి ఇండ్ల వద్దనే సేకరిస్తున్నట్లు తెలిపారు. తడి చెత్త నుంచి సేంద్రియ ఎరువును, పొడి చెత్తను రీసైక్లింగ్ ద్వారా పునర్వి వినియోగించే విధానాన్ని కలెక్టర్‌కు వివరించారు. ఇక్కడ ఏర్పాటు చేసిన బ్రికెట్, స్క్వీజింగ్ మిషన్ల విధానాన్ని ఇతర మున్సిపాలిటీలు అనుసరించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు హసీన, మేనేజర్ జ్యోతి, ఏఈ భిక్షపతి పాల్గొన్నారు.

బోడుప్పల్‌లో..

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టం గౌతమ్ బోడుప్పల్‌లో పర్యటించారు. హుడా లక్ష్మీ నగర్ పార్క్‌ను సందర్శించి నిర్మాణంలో ఉన్న వెజ్, నాన్ వెజ్ మార్కెట్ ను పరిశీలించారు. అనంతరం డంపింగ్ యార్డు (సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ పార్క్) సందర్శించి చెత్త సేకరణ విధానాన్ని తెలుసుకున్నారు. ఆ చెత్తను జవహర్ నగర్‌కు తరలించుటకు అనుసరిస్తున్న విధానాన్ని అడిగారు. ఈ కార్యక్రమంలో నగర పాలక కమిషనర్ వేణుగోపాల్ రెడ్డి, మేనేజర్ నాగేంద్ర బాబు, డీఈఈలు బాల మురళీ, శారద, సానిటరీ ఇన్‌స్పెక్టర్ నారాయణ రెడ్డిలు పాల్గొన్నారు.



వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ గౌతమ్

గిరిజన బాలికపై 'లాంగ్ డ్రైవ్ కార్స్' దాష్టీకం

- జాబ్ మానేసినందుకు కిడ్నాప్, దాడి
- మేడిపల్లి పీఎస్ పరిధిలో ఘటన
- స్టేషన్ ముందు గిరిజన సంఘాల ధర్నా





నవతెలంగాణ-బోడుప్పల్

లాంగ్ డ్రైవ్ కార్స్ యాజమాన్యం గిరిజన అమ్మాయిపై దాష్టీకానికి దిగింది. తమ సంస్థలో పనిచేసే సిబ్బందికి పనికి తగిన వేతనం సరిపోవడం లేదని జాబ్ మానేసిన వారిని లాంగ్ డ్రైవ్ కార్స్ యాజమాన్యం కిడ్నాప్ చేసి భౌతిక దాడులకు పాల్పడ్డారు. అంతేకాదు కులం పేరుతో దూషించి భయభ్రాంతులకు గురి చేశారని బాధితులు వాపోయారు. ఇంత జరిగినా బాధితులకు న్యాయం చేయాల్సిన పోలీసులు దాడులకు పాల్పడిన వారి పక్షాన నిలుస్తున్నారని, బాధితుల పక్షాన మేడిపల్లి పోలీసు స్టేషన్ ముందు గిరిజన సంఘాలు ధర్నాకు దిగాయి.

బంధించి.. విచక్షణా రహితంగా దాడి

మేడిపల్లి పీఎస్ పరిధిలోని లాంగ్ డ్రైవ్ కార్స్ పేరిట ఓ వ్యక్తి వ్యాపారం నిర్వహిస్తున్నాడు. ఇందులో బిజిలి రీషిత, వెంపాటి మధుమిత, డీ.సాయి తరుణ్, యోగి, సమీర్, ఒబేర్‌లు లాంగ్ డ్రైవ్ కార్స్‌లో వివిధ హోదాల్లో పని చేస్తున్నారు. అయితే యాజమాన్యం పనిలో ఇబ్బందులు పెడుతుంటే అది నచ్చక అక్కడ జాబ్ మానేశారు. అయితే పని మానేసిన వారు తమ కంపెనీ పక్షాన కాకుండా వేరే వారికి ప్రమోషన్స్ చేస్తున్నారని భావించిన లాంగ్ డ్రైవ్ కార్స్ యాజమాన్యం గత ఆదివారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో వారిని బంధించి తమకు సంబంధించిన ఓ గోడౌన్‌లో బంధించి ముగ్గురు మహిళలు, ఐదుగురు బౌన్సర్లతో కలిసి విచక్షణ రహితంగా దాడి చేశారు. ఈ విషయం ఎక్కడైనా చెప్పితే మీపై బ్రోతల్, గంజాయి సరఫరా, డ్రగ్స్ కేసు పెట్టి జైలుకు పంపిస్తామని భయభ్రాంతులకు గురి చేశారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో చేసేదేమీ లేక తమకు తెలిసిన వారికి విషయం చెప్పి ఆస్పత్రిలో చికిత్స చేయించుకొని మేడిపల్లి పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదుకు స్పందించని పోలీసులు యాజమాన్యం పక్షానే ఉండడంతో గిరిజన సంఘం నాయకులు పోలీస్ స్టేషన్ ముందు ఆందోళనకు దిగారు. దీంతో స్పందించిన పోలీసులు ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటి కేసు నమోదు చేశామని తెలిపారు.

సమగ్ర దర్యాప్తు జరిపించాలి

గిరిజన అమ్మాయి, ఇతర సిబ్బందిపై దాడికి పాల్పడిన లాంగ్‌డ్రైవ్ కార్స్ యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షుడు కొర్ర శరత్ నాయక్ డిమాండ్ చేశారు. మేడిపల్లి పీఎస్ ముందు బాధితులతో కలిసి ఆందోళన నిర్వహించిన ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అసలు నిందితులను తప్పించి ఇతరులపై కేసులు నమోదు చేసేందుకు పోలీసులు ప్రయత్నాలు చేస్తున్నారని వాపోయారు.

కార్మిక శాఖ నిబంధనలు వారికి అసలే పట్టవు..

లాంగ్ డ్రైవ్ కార్స్ యాజమాన్యం పూర్తిగా కార్మిక శాఖ నిబంధనలకు తూట్లు పొడుస్తూ వ్యాపారం కొనసాగిస్తుంది. అమ్మాయిలను ఉద్యోగంలో తీసుకుని ఉదయం 9 నుంచి రాత్రి తొమ్మిది గంటల వరకు పని చేయించుకోవడం.. ఎప్పుడైన డ్యూటీకి రావడంలో ఆలస్యం అయితే జీతంలో కోత పెట్టడం అసలు సెలవులే లేకుండా కఠినంగా వ్యవహరించడం, ఈఎస్ఐ, పీఎఫ్ లాంటి సౌకర్యాలు కల్పించకపోవడం లాంటి నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారు. మరీ ఇలాంటి కంపెనీలపై కార్మిక శాఖ అధికారులు స్పందిస్తారా లేదా చూడాలి.

వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలి

- మేడ్చల్ జిల్లా ఏడీఏ వెంకట్రామిరెడ్డి
- శామీర్‌పేటలో వరి పంట పరిశీలన



నవతెలంగాణ-శామీర్‌పేట

రైతులు వ్యవసాయ అధికారుల సూచనల మేరకు మెలుకులు పాటించి వరిపంట రోగాల బారిన పడకుండా నష్ట నివారణ చర్యలు తీసుకోవాలని మేడ్చల్ జిల్లా ఏడీఏ వెంకట్రామిరెడ్డి రైతులకు సూచించారు. మంగళవారం శామీర్‌పేట మండలంలోని వివిధ గ్రామాల్లో ఏడీఏ వెంకట్రామిరెడ్డి, మండల వ్యవసాయ అధికారి రమేష్‌తో కలిసి వరి పంట పొలాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఏవో రమేష్ మాట్లాడుతూ.. వరి పంటలో కాండం తొలిచే పురుగు ఉధృతం అవుతుందని, దాన్ని నివారించడానికి నారుమడిలో నాటు వేసే వారం రోజుల ముందు కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు ఒక కిలో వేయాలని తెలిపారు. నాటు వేసిన 15 రోజులలో కాకాప్ హైడ్రోక్లోరైడ్ గుళికలు 10కిలోలు లేదా పెటెరా (కోరంతా నిలిప్రోలు(గులికలు నాలుగు కిలోలు ఇసుకలో కలిపి చల్లాలి. పురుగు ఉధృతి అధికంగా కనిపిస్తే కార్టప్ హైడ్రోక్లోరైడ్ 400 గ్రాములు ఎకరాకు లేదా కొరోజన్ 60 ఎం.ఎల్ ఎకరాకు, ఐసో సైక్లోసిరం 120 ఎం.ఎల్ ఎకరాకు ఏదైనా ఒక మందు పిచికారి చేయాలని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో రవి యాదవ్, రైతులు ప్రభాకర్‌రెడ్డి, జనార్ధన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటించాలి



- నాగోల్ ఆర్టీవో సురేష్‌రెడ్డి

నవతెలంగాణ-ఉప్పల్

ప్రతి ఒక్కరూ విద్యార్థి దశలోనే రోడ్డు నియమ నిబంధనలను పాటించాలని నాగోల్ ఆర్టీవో సురేష్‌రెడ్డి అన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ఉప్పల్ జోష్ స్కూల్‌లో నిర్వహించిన సమావేశానికి ఎంవీఐలు రవీందర్ రెడ్డి, స్వప్నలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్టీవో మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ రోడ్డు సేఫ్టీ గురించి తెలుసుకుని బాధ్యతగా ఉండాలని సూచించారు. దేశంలో ప్రతి నిమిషానికి ఒక రోడ్డు ప్రమాదం జరుగుతుందని తెలిపారు. ప్రతి మూడు నిమిషాలకు ఒకరు మృతి చెందుతున్నారని పేర్కొన్నారు. రోడ్డు నిబంధనలను పాటిస్తే ప్రమాదాలను అరికట్టవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం, విద్యార్థులు పాల్గొన్నారు.

సమాజ సేవే వాసవీ క్లబ్ లక్ష్యం : భానురి నర్సింహులు

- మేడ్చల్ వాసవీ క్లబ్ అధ్యక్షుడిగా తాళ్లపల్లి రమేష్‌గుప్తా



నవతెలంగాణ-మేడ్చల్

సమాజానికి సేవ చేయడమే వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ వారి లక్ష్యమని వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ గవర్నర్ భానురి నర్సింహులు అన్నారు. మంగళవారం మేడ్చల్ పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో మేడ్చల్ వాసవీ క్లబ్ అధ్యక్షుడిగా వి.ఎన్ తాళ్లపల్లి రమేష్ గుప్తా ఏకగ్రీవంగ ఎన్నికయ్యారు. ఆయనతో డిస్ట్రిక్ట్ గవర్నర్ నర్సింహులు ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం వంకమామిడి రాజేందర్ మాట్లాడుతూ వాసవీ క్లబ్‌లో వైశ్యులు ఉంటారని తెలిపారు. కానీ సంస్థ ద్వారా అన్ని కులాలు, వర్గాల ప్రజలకు సేవలు అందించడమే వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. నూతన అధ్యక్షుడు తాళ్లపల్లి రమేష్ గుప్తా మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో అధ్యక్షుడిగా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. వాసవీ క్లబ్ సూచించిన విధి, విధానాలను పాటిస్తూ సేవా కార్యక్రమాలు చేపడతానన్నారు. కార్యదర్శులుగా గోలి లక్ష్మణ్, తాళ్లపల్లి నాగేష్‌ను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నుకున్న సభ్యులను పలువురు శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాసవీక్లబ్ ఫౌండర్ తాళ్లపల్లి చంద్రశేఖర్, తాళ్లపల్లి శ్రీనివాస్, కృష్ణమూర్తి, మందుముల రవికుమార్, క్లబ్ సభ్యులు, దితరులు పాల్గొన్నారు.

అల్వాల్‌లో వ్యభిచార నిర్వాహకురాలి అరెస్టు

నవతెలంగాణ-అల్వాల్

ఇంటిని అద్దెకు తీసుకుని వ్యభిచారం నిర్వహిస్తున్న మహిళను అరెస్టు చేసిన ఘటన మంగళవారం అల్వాల్ చోటు చేసుకున్నది. ఎస్సై సురేష్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన జగదీశ్వరి (40) ఓల్డ్ అల్వాల్‌లోని ప్రశాంత్ నగర్ లో ఓ ఇంటిని అద్దెకు తీసుకుని రెండు వారాలుగా ఉంటుంది. ప్రతి రోజూ ఇతర ప్రాంతాల నుంచి యువతులను రప్పించి తనకు అంతకుముందు పరిచయం ఉన్న వ్యక్తులకు సమాచారం ఇస్తూ వ్యభిచారం చేయిస్తున్నది. విషయం తెలుసుకున్న పోలీసులు నిర్వాహకురాలిని అరెస్టు చేసి కేసు నమోదు చేశారు.

మురుగు నీటి సమస్యను పరిష్కరించాలి



నవతెలంగాణ-అల్వాల్

మురుగు నీటి సమస్యను త్వరగా పరి ష్కరించాలని కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డి అధికారులకు సూచించారు. మురుగునీటి సమస్యలను పరిష్కరించాలని ఎంఈఎస్ కాలనీ, ఎన్‌కే రెసిడెన్సీ వాసులు మంగళ వారం ఫిర్యాదు చేశారు. దీంతో కార్పొరేటర్ అధికారులతో కలిసి మురుగు నీటి సమస్యను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం డబ్ల్యూ ఎస్ఎస్‌బీ వర్క్ ఇన్‌స్పెక్టర్ శేఖర్, మల్లేష్‌గౌడ్, ప్రేమ్, పులిరాజు, ప్రశాంత్, అరుణ్, సందీప్, కన్నగౌడ్, హనుమంత్ తదితరులు ఉన్నారు.

చలో నల్గొండ సభకు తరలిన బీఆర్ఎస్ నాయకులు





నవతెలంగాణ-మేడ్చల్

కృష్ణా జలాలల్లో తెలంగాణ రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయంపై ప్రజలకు తెలియజేసేందుకు నల్గొండలో మాజీ సీఎం కేసీఆర్ నేతృత్వంలో తలపెట్టిన భారీ బహిరంగ సభకు మేడ్చల్ నుంచి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సుదర్శన్, మాజీ సర్పంచ్ రాజమల్లారెడ్డిల ఆధ్వర్యంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండానే రాష్ట్రాన్ని వేరొకరికి అప్పజెప్పి ప్రయత్నం చేస్తున్నదని మండిపడ్డారు. ఎంతో మంది అమర వీరులు ప్రాణత్యాగం చేసి సాధించుకున్న రాష్ట్రానికి అన్యాయం చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. వెళ్లిన వారిలో మండల కోఆప్షన్ సభ్యులు యూనీస్ పాషా, గౌస్ పాషా, సత్యనారాయణ, నరేందర్, నాయకులు మహేష్, కరుణాకర్, సంజీవయ్య, నారాయణరెడ్డి, ప్రవీణ్ కుమార్, వెంకట్, విగ్నేష్, నరసింహ, భిక్షపతి ఉన్నారు.

ఉప్పల్‌లో..



ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నాయకత్వంలో తెలంగాణ హక్కుల పరిరక్షణ కోసం తలపెట్టిన చలో నల్గొండ సభకు చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, డివిజన్ అధ్యక్షులు పల్లె నర్సింగరావు ఆధ్వర్యంలో డివిజన్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు బయలుదేరారు. చిల్కానగర్ డివిజన్ నుంచి తరలిన బస్సును ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జెండా ఊపి ప్రారంభించారు.

కాప్రాలో..

కృష్ణా బేసిన్ ప్రాజెక్టులను కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డ్‌ను కేంద్ర ప్రభుత్వానికి అప్పగిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న తెలంగాణ వ్యతిరేఖ వైఖరిని ఖండిస్తూ చలో నల్గొండ కార్యక్రమంలో భాగంగా నల్గొండలో జరిగే బహిరంగ సభకు మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మల్లాపూర్ డివిజన్ నాయకులు , కార్యకర్తలతో బయలుదేరారు.





మహిళా సేవాదళ్ జాయింట్ సెక్రెటరీగా ఉమా మహేశ్వరి యాదవ్



నవతెలంగాణ- నేరేడ్‌మెట్

కాంగ్రెస్ తెలంగాణ ప్రదేశ్ మహిళా సేవాదళ్ జాయింట్ సెక్రెటరీగా ఉమా మహేశ్వరి యాదవ్ నియామకం అయ్యారు. మంగళవారం ఆమెకు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, పోతుల వినోద్ యాదవ్, బీకే శ్రీనివాస్,తదితరులున్నారు.

గాదం రాములు యాదవ్ అంత్యక్రియలో పాల్గొన్న సుధీర్‌రెడ్డి



నవతెలంగాణ-మేడ్చల్

బీఆర్ఎస్ పూడూరు గ్రామ మాజీ అధ్యక్షుడు గాదం రాములు యాదవ్ సోమవారం గుండెపోటుతో మృతి చెందారు. కాగా మంగ ళవారం కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు, పార్టీ నాయకుల మధ్య అశ్రునాయలతో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి అంత్యక్రియలో పాల్గొని రాములు యాదవ్ మృతదేహనికి నివాళులర్పించారు. అంత్యక్రియ ల్లో జిల్లా గ్రంథాలయాల సంస్థ మాజీ చైర్మెన్ భాస్కర్ యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ సత్యనారాయణ, మాజీ వైస్ ఎంపీపీ ఎస్.నర్సింహారెడ్డి, మాజీ సర్పంచులు బాబు యాదవ్, నర్సింహా యాదవ్, కోలా వెంకటేష్, బీఆర్ ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, ఎంపీటీసీ రఘు, మాజీ ఎంపీటీసీ పుట్నాల భార్గవి, కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ మాజీ అధ్యక్షుడు సింగరేణి పోచయ్య, మల్లెల కృష్ణ యాదవ్, తుపాకుల కృష్ణ, పుట్నాల నర్సింహ, జనార్ధన్‌రెడ్డి, మాజీ వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో 'జీవ పరిణామక్రమం' అనే అంశంపై సదస్సు



నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో ప్రముఖ శాస్త్రవేత్త చార్లెస్ డార్విన్ జయంతి సందర్భంగా కుషాయిగూడ గవర్నమెంట్ హై స్కూల్‌లో 'జీవ పరిణామ క్రమం' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా చార్లెస్ డార్విన్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం హెచ్ఎం బాపురెడ్డి మాట్లాడుతూ..శాస్త్రవేత్తల పుట్టినరోజున వారు చేసిన పరిశోధనలు తెలుసుకోవడం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అనంతరం ప్రముఖ రచయిత పి.బిచారి మాట్లాడుతూ చార్లెస్ డార్విన్ అనేక ప్రయత్నాలు చేయటం ద్వారా ఆరిజన్ ఆఫ్ థీసెస్ సమాజం ముందుకు తీసుకురాగలిగారని చెప్పారు. చార్లెస్ డార్విన్ బైబిల్‌తో ఓడలో ప్రయాణించి గెలాపొగస్ దీవులలో ఆగినప్పుడు అక్కడ జీవ జాలం శకలాలు సేకరించి వాటిలోని సారూ ప్యత భిన్నత్వాలను గమనించి అనేక ప్రయోగాలు చేసి ప్రకృతిలోని జీవజాలం ఒక జీవి నుంచే ఉద్భవించాయని తెలిపారు. కోట్ల సంవత్సరాల పాటు పరిణామం చెందుతూ తన రూపాలను మార్చుకుంటూ వచ్చిందన్నారు. నాచురల్ సెలక్షన్ ద్వారా ప్రాణకోటి పరిణామం చెందిందని రుజువులతో నిరూపించారని చెప్పారు. చార్లెస్ డార్విన్ మతంలో చెప్పిన విధంగా ఒక వారంలో సృష్టి జరగలేదని ఇదంతా కోట్లాది సంవత్సరాల పరిణామ క్రమం అని వెలుగెత్తిచాటారని గుర్తు చేశారు. ఆనాటి క్రిస్టియన్ మతం అనేక మంది శాస్త్రవేత్తలని నిర్బంధాలు గురిచేసి హతమార్చిందన్నారు. చార్లెస్ డార్విన్ పై కూడా నిర్బందకాండను ప్రయోగించారని పేర్కొన్నారు.

ఈ సదస్సులో ప్రముఖ విద్యావేత్త జయప్రకాష్, సామాజిక ఉద్యమ నాయకులు జి. శివరామకృష్ణ, స్ఫూర్తి గ్రూప్ నాయకులు శ్రీమన్నారాయణ, స్ఫూర్తి గ్రూపు నాయకులు, కుషాయిగూడ గవర్నమెంట్ స్కూలు పూర్వ విద్యార్థి రహీం ప్రసంగించారు. స్ఫూర్తి గ్రూపు బాధ్యులు గొడుగు యాదగిరిరావు హెడ్మాస్టర్ బాపురెడ్డికి పి.బి చారి రచించిన విశ్వం జీవం మానవుడు పుస్తకాలను బహుమతిగా అందజేశారు. అసిస్టెంట్ హెడ్మాస్టర్ రంగారెడ్డికి లైబ్రరీ పుస్తకాలు ఇచ్చారు.



'సింగిరెడ్డి ధనపాల్ రెడ్డిని కాంగ్రెస్‌లో చేర్చుకుంటే ఊరుకునే ప్రసక్తే లేదు'



నవతెలంగాణ-కాప్రా

బీఆర్ఎస్ నాయకుడు, మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి ధనపాల్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంటే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని కాంగ్రెస్ నేతలు స్పష్టం చేశారు. మంగళవారం ఈసీఐఎల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు కె. సీతారాం రెడ్డి, కొత్త అంజిరెడ్డి, బొజ్జా రాఘవరెడ్డి, పెద్ది శ్రీనివాస్ గుప్తా, గడ్డం యాదగిరి, సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, కాసుల పోశయ్య గౌడ్‌లు మాట్లాడుతూ.. గత పదేండ్లుగా బీఆర్ఎస్‌లో అధికారాన్ని అనుభవించి కాంగ్రెస్ పార్టీపై లేనిపోని ఆరోపణలు చేసిన ధనపాల్ రెడ్డి బీఆర్ఎస్ అధికారం కోల్పోగానే కాంగ్రెస్‌లోకి వస్తానంటే చూస్తూ ఎలా ఊరుకుంటామని అన్నారు. గతంలో కాంగ్రెస్‌లో ఉన్న ధనపాల్ రెడ్డి తన ఆస్తులను కాపాడుకోవడం కోసమే బీఆర్ఎస్ పార్టీలో చేరారని వారు విమర్శించారు. ధనపాల్ రెడ్డి పార్టీలో చేరడం వల్ల పార్టీకి ఎలాంటి ఉపయోగం లేదన్నారు. ఎక్కడ అధికారం ఉంటే అక్కడికి వెళ్లే నాయకులతో ఎలాంటి ఉపయోగం ఉండదన్నారు. ధనపాల్‌రెడ్డిని పార్టీ లోకి తీసుకుంటే పార్టీ కార్యాలయం గాంధీభవన్ ఎదుట ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి, మల్కాజిగిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు దృష్టికి తీసుకువెళ్తామని వారు తెలిపారు.

గాంధీ పార్కులో సమస్యలను పరిశీలించిన కార్పొరేటర్



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మల్కాజిగిరి చౌరస్తాలోని గాంధీ పార్కులో నెలకొన్న సమస్యలను సోమవారం స్థానిక కార్పొరేటర్ వి.శ్రవణ్ కుమార్ పరిశీలించారు. ఈ పార్కులో చెత్తా చెదారం ఉందని వచ్చిన ఫిర్యాదుపై స్పందించారు. వెంటనే కార్పొరేటర్ ఎస్‌ఫఏ ఎల్లయ్య, వర్క్ ఇన్‌స్పెక్టర్ రమేష్‌లతో కలిసి పార్కులోని చెత్తను తొలగింప చేశారు. వెటర్నరీ ఆస్పత్రి డాక్టర్ స్వాతి నూతన వాటర్ ట్యాంక్‌ను ఏర్పాటు చేయాలని కార్పొరేటర్‌ను కోరడంతో వెంటనే ట్యాంక్‌ను ఏర్పాటు చేయించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ స్వాతి, సునీల్ యాదవ్, ఎల్లయ్య రమేష్, రవి, పరమేష్, శ్రీకాంత్ తది తరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్
బుధవారం ఫిబ్రవరి 14, 2024 www.navatelangana.com

అనాధ బాలికలకు ముజీబ్ ఆర్థిక చేయూత



నవతెలంగాణ-సిటీబ్యూరో

టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని(ముజీబ్) అనాధ పిల్లలకు ఆర్థిక చేయూత అందించారు. మంగళవారం అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా కరీంనగర్ జిల్లా రామడుగు మండలం వెంకట్రావు పల్లికి చెందిన అనాధ బాలికలు అక్షర, కృషితకు సంబంధించిన విషయాన్ని వివిధ మాధ్యమాల ద్వారా తెలుసుకుని చలించిన ఆయన తక్షణ సహాయం కింద పదివేల రూపాయల నగదు ఆర్థిక సహాయం అందజేశారు. రానున్న రోజుల్లో ఆ పిల్లల పై చదువుల కోసం తాను ఎల్లప్పుడూ ముందుంటానని ఈ సందర్భంగా ముజీబ్ తెలియజేశారు. అక్షర, కృషితకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని మనసారా ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నట్టు తెలిపారు.

'గృహజ్యోతి పథకాన్ని సద్వినియోగించుకోవాలి'



నవతెలంగాణ-బాలానగర్

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన గ్యారంటీలో భాగంగా ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి తెలిపారు. బాలానగర్ డివిజన్లోలో గృహ జ్యోతి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం కోసం దరఖాస్తు చేసుకున్న లబ్దిదారుల నుండి విద్యుత్ అధికారులతో కలిసి కరెంట్ బిల్, సంబంధిత పత్రాలను కాంగ్రెస్ ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి పరిశీలించారు. గృహజ్యోతి పథకాన్ని సద్వినియోగించుకోవాలన్నారు. ఈ నెల 15 వరకు సంబంధిత సిబ్బంది నుంచి అవసరమైన పత్రాలను సమర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి డిస్ట్రిక్ట్ ఫిషేర్మన్ కమిటీ వైస్ చైర్మెన్ ఆకుల నరేందర్, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రసన్నకుమార్, చెన్నయ్య, రాజు, సత్యం,నాగేష్,విద్యుత్ అధికారులు పాల్గొన్నారు.

16న సమ్మెను జయప్రదం చెయ్యండి



- ఏఐటీయూసీ ఆటో యూనియన్ అధ్యక్షుడు ఉమా మహేష్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ఈ నెల 16న నిర్వహించ తలపెట్టిన సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ ఆటో యూనియన్ అధ్యక్షుడు ఉమా మహేష్ అన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ ఏఐటీయూసీ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో షాపూర్‌నగర్ నుంచి ఐడీపీఎల్ వరకు ఆటో ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష,కార్యదర్శి స్వామి,శ్రీనివాస్‌లు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించగా ఐడీపీఎల్ వద్ద జరిగిన సమావేశానికి హరినాథ్ అధ్యక్షవహించారు. ఈ సందర్భంగా ఉమ మహేష్, సీఐటీయూ అధ్యక్షుడు అశోక్ మాట్లాడుతూ బీజేపీ మోడీ అధికారంలోకి వచ్చాక కార్పొరేట్ వ్యక్తులైన ఆధాని,అంబానికి లాభం చేకూరేలా చేసి రైతులను, కార్మికులను మోసం చేస్తున్నారని విమర్శించారు. రైతుల లాభాలను రెట్టింపు చేస్తానని చెప్పిన మోడీ.. రైతుల ఖర్చులను మాత్రం రెట్టింపు చేసి ఎలాంటి ఆదాయం పెరగకుండా మరింత దిగజారేలా చేసారన్నారు. ధరలు తగ్గాలంటే మోడీని రానున్న ఎన్నికల్లో ఓడగొట్టాలని దానికి సంకేతంగా జరిపే సమ్మె లో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు రాములు, ఆటో యూనియన్ నాయకులు రాజకుమార్,ఎల్లస్వామి, పూర్ణచందర్, గోపి, ప్రభాకర్, కరుణాకర్‌లు పాల్గొన్నారు.

మున్సిపల్ కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులందరికీ

గ్రాట్యుటీ పెన్షన్ సౌకర్యం కల్పించాలి

- సీఐటీయూ మేడ్చల్ జిల్లా నాయకులు ఎం.చంద్రశేఖర్







నవతెలంగాణ-దుండిగల్

మున్సిపల్ కార్మిక ఉద్యోగులందరికీ పర్మినెంట్ చేయాలని గ్రాట్యుటీ పెన్షన్ సౌకర్యం కల్పించాలని సీఐటీయూ మేడ్చల్ జిల్లా నాయకులు ఎం.చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 16వ తేదీ దేశవ్యాప్త కార్మిక సమ్మె -గ్రామీణ భారత్ బంద్ సందర్భంగా నిజాంపేట్ కార్పొరేషన్ కమిషనర్, మేయర్‌లకు తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ తరపున సమ్మె నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ కేంద్ర ప్రభుత్వ కార్మిక ప్రజా రైతు వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా కార్పొరేట్ మతతత్వ విధానాలను ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. నిత్యావసర వస్తువులపై ధరలు విపరీతంగా పెరిగాయని పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెరగటం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికులు చాలీచాలని వేతనాలతో జీవిస్తున్నారన్నారు. సొంత సొంత ఇల్లు లేని వారికి ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ కార్యదర్శి ఎస్ ఎల్లమ్మ నాయకులు పూర్ణ గంటి స్వామి వెంకటన్న శ్రీను లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు పరీక్ష తేదీ ఖరారు

నవతెలంగాణ-సిటీబ్యూరో



టెక్నికల్ అసిస్టెంట్ కోర్సు డ్రాయింగ్ లోయర్ గ్రేడ్ అండ్ హయ్యర్ గ్రేడ్ పరీక్షలు, టైలరింగ్ అండ్ ఎంబ్రాయిడరీలో లోయర్ గ్రేడ్, హయ్యర్ గ్రేడ్ పరీక్షలు ఈ నెల 24 నుంచి 27వ తేదీ వరకు నిర్వహించనున్నట్టు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా విద్యాధికారి విజయకుమారి తెలిపారు. ఈ పరీక్షలు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 :30 వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 :30 వరకు జరుగుతాయని తెలిపారు. టైలరింగ్ ఎంబ్రాయిడరీ లోయర్ గ్రేడ్, హయ్యర్ గ్రేడ్ పరీక్షలు ఉదయం 10 నుంచి 1 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతాయని చెప్పారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ హాల్‌టికెట్లను www.bse.telangana.gov.in ద్వారా డౌన్‌లోడ్ చేసుకుని పరీక్షకు హాజరు కావాలని కోరారు.

ఫీజు చెల్లింపు తేదీలు ఖరారు..

2023-24 విద్యా సంవత్సరానికి గాను తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా ఎస్ఎస్‌సీ, ఇంటర్మీడియట్ చదవడం కోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఈ ఏడాది ఏప్రిల్‌లో జరిగే ప్రభుత్వ పరీక్షల కోసం ఫీజు చెల్లించడానికి తేదీలు ఖరారు అయినట్టు డీఈఓ విజయకుమారి తెలిపారు. అపరాధ రుసుం లేకుండా ఈ నెల 12 నుంచి 21వ తేదీ వరకు, రూ.25 అపరాధ రుసుంతో ఈ నెల 22 నుంచి 27వ తేదీ వరకు, రూ.50 అపరాధ రుసుంతో ఈ నెల 28 నుంచి మార్చి 4వ తేదీ వరకు టీఎస్ ఆన్‌లైన్ లేదా మీసేవా సెంటర్‌లో మాత్రమే చెల్లించాలని తెలిపారు.

'రిజిస్ట్రేషన్, రెన్యువల్ రుసుం సగం తగ్గింపు'

నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ వైద్య మండలికి కొత్తగా ఎన్నికైన సభ్యులు ఎన్నికలకు ముందు ఇచ్చిన ఒక ముఖ్యమైన హామీని నెరవేర్చారు. వైద్య మండలిలో రిజిస్ట్రేషన్, రెన్యువల్‌తోపాటు అనేక కార్యకలాపాలకు చెల్లించే రుసుమును దాదాపు సగానికి తగ్గిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో వైద్య మండలికి చెల్లించాల్సిన దాదాపు ప్రతి రుసుమూ అధికంగా ఉంది అని, వైద్యులు, వైద్య విద్యార్థుల వద్ద అంత అధిక మోతాదులో డబ్బులు తీసుకోవడం సమంజసం కాదు అనే ఉద్దేశంతో రుసుం తగ్గిస్తున్నట్టు సర్వసభ్య సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్టు తెలంగాణ రాష్ట్ర వైద్య మండలి చైర్మెన్ డాక్టర్ మహేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

అందరి సహకారంతోనే అభివృద్ధి సాధ్యం



- కార్పొరేటర్ కొలుకుల జగన్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

జగద్గిరిగుట్ట డివిజన్ ప్రజల సహాయ సహకారాలతోనే అభివృద్ధి సాధ్యపడుతుందని స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీలో సీసీ రోడ్డు పనులను కాలనీ వాసులతో కలిసి ఆయన ప్రారంభించి పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రోడ్డు పనుల్లో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించి ప్రజలు ఇబ్బందులు పడకుండా పనులు వేగవంతంగా చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గంగా సంతోష్, ప్రభాకర్, వనం శీను, అంజయ్య, పరశురాం, గిరిబాబు, భూపతి రెడ్డి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనపై ప్రజలకు నమ్మకం పోయింది: కార్పొరేటర్ కొలుకుల జగన్

అమలుకు నోచుకోని ఆరు గ్యారెంటీల పథకాలు ప్రవేశపెట్టి కాంగ్రెస్ అధికారంలో వచ్చిన రెండు నెలల్లోనే ప్రజలను మోసం చేస్తున్నదని, కాంగ్రెస్ ప్రభుత్వ పాలన పట్ల ప్రజలకు నమ్మకం పోయిందని జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన నల్గొండ భారీ బహిరంగ సభకు కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నుంచి ఎమ్మెల్యే కేపి.వివేకానంద్,జగద్గిరిగుట్ట, రంగా రెడ్డి నగర్,గాజులరామారం డివిజన్ ల కార్పొరేటర్లు కొల ఎకుల జగన్,రావుల శేషగిరి ల ఆధ్వర్యంలో ఆయా ప్రాం తాల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలు తరలి వెళ్లారు.



ప్రజా సమస్యల పరిష్కారానికే మొదటి ప్రాధ్యానత

- కాంగ్రెస్ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండి రమేష్



నవతెలంగాణ - బాలానగర్

సీఎం రేవంత్ రెడ్డి ఆదేశానుసారం కాంగ్రెస్ కూకట్ పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండి రమేష్ ముఖ్యనాయకులతో కలిసి మంగళవారం ఫతేనగర్ డివిజన్‌లోని ఇందిరా గాంధీ నగర్, ప్రభాకర్ రెడ్డి నగర్ కాలనీలలో విస్తృతంగా పర్యటించి అక్కడ నెలకొన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల వివరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తొందరగా పరిష్కారం అయ్యేవిధంగా చూస్తామని చెప్పారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తినా సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షుడు నాగిరెడ్డి, డివిజన్ అధ్యక్షుడు కుక్కల రమేష్, టీపీసీసీ ప్రోటో కాల్ సెక్రటరీ సూరజ్ తివారి, కాంటెస్టెడ్ కార్పొరేటర్ కుక్కల రాజు ముదిరాజ్, నియోజకవర్గ యూత్ వైస్ ప్రెసిడెంట్ చిటకోరు కృష్ణ, అబ్దుల్ బాకీ తదితరులు ఉన్నారు.



వికలాంగులకు ఉచితంగా క్షౌర సేవలు..

- మానవత్వాన్ని చాటుకుంటున్న పంబి శ్రీనివాస్ నాయి

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

బంగారు తెలంగాణ సంకల్ప శక్తి సేవా సమితి ఫౌండర్ పంబీ శ్రీనివాసు నాయీ ఆధ్వర్యంలో 65వ సేవా కార్యక్రమంలో భాగంగా మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పల్లవి ఆశ్రమంలో 40 మంది వికలాంగులకు ఉచితంగా క్షౌరసేవలు నిర్వహించారు. బంగారు తెలంగాణ సంకల్ప శక్తి సేవా సమితిని స్థాపించి వచ్చే జూన్ 2 నాటికి 10 ఏండ్లు పూర్తి కానుంది. ఇప్పటికి వరకు 65 ఆశ్రమాలలో దాదాపుగా 11,000 మంది అనాథలు, వద్ధులు, వికలాంగులకు ఉచితంగా క్షౌరసేవలు అందించారు. ఈ సందర్భంగా సహకరించిన వారందరకీ పంబి శ్రీనివాస్ నాయి ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో ఉచిత క్షౌరసేవలను అన్ని జిల్లాల్లో విస్తరించి మరిన్ని సేవా కార్యక్రమాలను చేయాలని సంకల్పించామన్నారు.

కూన శ్రీశైలం గౌడ్‌కు ఆహ్వాన పత్రిక అందజేత



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్‌ను షాపూర్ నగర్ లోని వారి నివాసం వద్ద ఎస్సార్ నాయక్ నగర్ లోని శ్రీ పెద్దమ్మ (పోచమ్మ) తల్లి దేవస్థాన కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ఆలయ 11వ వార్షిక మహోత్సవానికి ఆహ్వానించారు. దూలపల్లి లోని ఎంఎస్‌వి యంగ్ ఎంటర్ప్రైజెస్ ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీ ప్రారంభోత్సవానికి ఆ సంస్థ ప్రతినిధులు శ్రీశైలం గౌడ్‌ను ఆహ్వానించారు.

శ్రీ మల్లికార్జున స్వామి జాతర ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద మెట్ కానిగూడ శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఈనెల 25, 26, 27 తేదీలలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న శ్రీ మల్లికార్జున స్వామి జాతర ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే కేపీ వివేకానంద మంగళవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మల్లికార్జున స్వామి దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలన్నారు. జాతరకు హాజరయ్యే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ సభ్యులు, పాక్స్ డైరెక్టర్ పరీశె శ్రీనివాస్ యాదవ్, సభ్యులు సత్యనారాయణ యాదవ్, గోపాల్ యాదవ్, బాలరాజ్ యాదవ్, మహేందర్ యాదవ్, భీమ్ యాదవ్, శ్రీశైలం యాదవ్, సంపత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం: గూడ ఐలయ్య గౌడ్



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కాంగ్రెస్ ప్రజల ప్రభుత్వమని ఐ.ఎన్.టి.యు.సి. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడా ఐలయ్య గౌడ్ అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా 6 గ్యారంటీలు దిగ్విజయంగా అమలు చేస్తుందని తెలిపారు. జగద్గిరిగుట్ట విద్యుత్ సబ్ స్టేషన్ లో గృహజ్యోతి పథకం కింద దరఖాస్తు చేసుకున్న ఫారాలను అధికారులతో కలిసి మంగళవారం ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ మాట తప్పని మడిమ తిప్పని ప్రభుత్వమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ఏర్పడిన ప్రజాపాలనలో ప్రతీ పేదవాడికి మేలు జరుగుతుందని పునరుద్ఘాటించారు. బీఆర్ఎస్ దొరల, దోపిడి పాలన అంతం చేసిన ప్రజలకు ధన్యవా దాలు తెలియజేస్తున్నట్టు చెప్పారు. మన రాష్ట్రంలో ఇప్పటికే ఆరు గ్యారెంటీలో రెండు గ్యారెంటీ అమలు అవుతున్నాయని మహిళలకు ఉచిత బస్సు గ్యారంటీని చూసి బి.ఆర్.ఎస్ నాయకులు బాధపడుతున్నారని ఆటో కార్మికులను రెచ్చగొడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో రెండు లక్షల ఉద్యోగాల భర్తీ వలన నిరుద్యోగ యువత జీవితాలు బాగుపడతాయని, ఇల్లు లేని నిరుపేదలకు గృహ జ్యోతి పథకం త్వరలోనే మొదలవుతుందని రాబోయే రోజుల్లో ఇందిరమ్మ రాజ్యం,సోనియా గాంధీ,రాహుల్ గాంధీ నాయకత్వం ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్రంలో ప్రధాని మోడీ మతోన్మాద ప్రభుత్వం ఓడించి పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ కు మద్దతు పలకాలని పిలుపునిచ్చారు. మాజీ కౌన్సిలర్ గూడవరమ్మ,రేవంత్ రెడ్డి యువసేన నాయకులు గూడ సాయి ప్రవీణ్ గౌడ్, వాంటే మురళి, మహిళా నాయకురాళ్లు జె.మంగ, సులోచన, తిరుపతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఉప్పెనై ఉద్యమిద్దాం...

- ఎమ్మెల్యే కేపీ.వివేకానంద
- 'చలో నల్లగొండ'కు తరలిన గులాబీ శ్రేణులు





నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ఉప్పెనై ఉద్యమిద్దాం... తెలంగాణ ప్రజల ప్రయోజనాలను కాపాడుకుందాం అనిఎమ్మెల్యే కేపీ.వివేకానంద పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ "చలో నల్లగొండ" భారీ బహిరంగ సభకు ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేల అధ్వర్యంలో భారీగా కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ శ్రేణులు తరలి వెళ్లారు. నియోజకవర్గంలోని 8 డివిజన్లు, నిజాంపేట్ కార్పొరేషన్, కొంపల్లి - దుండిగల్ మున్సిపాల్టీల నుంచి ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు , హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, నిజాంపేట్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్, దుండిగల్ మున్సిపాలిటీ చైర్మెన్, వైస్ చైర్మెన్, అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కేపీహెచ్‌బీ : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆధ్వర్యంలో నల్లగొండలో నిర్వహించిన భారీ బహిరంగ సభకు హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు, మహిళా నాయకురాళ్ళు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం నుంచి తెలంగాణ సాగునీటి హక్కులను కాపాడుకోవాలన్నారు. కష్ణా బేసిన్ ప్రాజెక్టులను కష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు కేంద్ర ప్రభుత్వానికి కాంగ్రెస్ ప్రభుత్వం అప్పగిస్తుందని.. ఈ వ్యతిరేక వైఖరిని ఖండించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

దుండిగల్ : తెలంగాణ మాజీ సీఎం, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ నల్లగొండ జిల్లాలో మంగళవారం తలపెట్టిన భారీ బహిరంగ సభకు దుండిగల్ మున్సిపాల్టీలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యలయం నుంచి బీఆర్ఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే వివేకానంద్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ శ్రేణులు భారీ కాన్వాయ్‌తో తరలి వెళ్లారు. తరలివెళ్లిన వారిలో బీఆర్ఎస్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ, బీఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు పార్టీశ్రేణులు ఉన్నారు.



ప్రారంభమైన శ్రీవారి 53వ బ్రహ్మోత్సవాలు

- ప్రముఖుల పూజలు.
- నేడు శ్రీవారి కళ్యాణం



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

జగద్గిరిగుట్ట డివిజన్, జగద్గిరిగుట్ట కొండపై శ్రీవారి 53 వ బ్రహ్మోత్సవాలు మంగళవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం వేకువజాము నుంచే విశ్వక్సేనారాధన,పుణ్యావచనం,రక్షాబంధనం,వేద పారాయణం, ఆరగింపు,హారతి మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వినియోగ,కార్యక్రమాలు ఆలయ ప్రధాన అర్చకులు మాడభూషిని రామాచార్యులు నేతృత్వంలో విశిష్ట పూజా కార్యక్రమాలు చేశారు. ఈ ఉత్సవాలకు కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి,శేరిలింగంపల్లి, ఎమ్మెల్యేలు. కేపీ.వివేకానంద్ మాధవరం కృష్ణారావు, అరికెపూడి గాంధీ,మల్లారెడ్డి హెల్త్ సిటీ చైర్మెన్ డాక్టర్ చామకూర భద్రారెడ్డితో పాటు పలువురు ప్రముఖులు హాజరై శ్రీవారికి ప్రత్యేక పూజలు చేశారు. అతిథులను స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్, దేవాలయ ఈవో. కృష్ణమాచార్యులు, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు స్వాగతం పలికారు. అనంతరం వారిని సన్మానించారు. బుధవారం 12 గంటలకు స్వామి 'తిరు కళ్యాణ మహోత్సవం' జరుగుతుందని ఈవో తెలిపారు. అనంతరం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం కమిటీ, ఆర్యవైశ్య సంఘం,స్థానిక ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్, ఆధ్వర్యంలో అన్నదాన కార్యకార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని అధికారులు,పాలకమండలి సభ్యులు విజ్ఞప్తి చేశారు.భక్తులకు అసౌకర్యాలు కలగకుండా సకల సదుపాయాలు ఏర్పాటు చేశామని,ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో పటిష్టమైన బందోబస్తు, నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మెన్ ఏ.వేణుగోపాల్,ధర్మకర్తలు రేగురి ప్రవీణ్ గుప్తా,పి. సమ్మయ్యయాదవ్, జి.పాపిరెడ్డి, ఈ.వెంకటేష్,బండ అనిత మహేందర్,బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లగోపుల బాబుగౌడ్ తోపాటు పలు పార్టీలకు చెందిన నాయకులు,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

దిల్‌సుఖ్‌నగర్‌లో తోపుడు బండ్ల తొలగింపు



నవతెలంగాణ - మలక్‌పేట్

దిల్‌సుఖ్‌నగర్ కోణార్క్ సినిమా హాల్ దగ్గర ట్రాఫిక్ సమస్య పెరుగుతుంది. ఈ సమస్యను పరిష్కరించేందుకు ఆ ప్రాంతంలో అడ్డుగా ఉన్న తోపుడు బండ్లను పోలీసులు మంగళవారం తొలగించారు. తర్వాత ఆ బండ్లను జీ హెచ్ఎంసీకి తరలించారు. ఎన్నో ఏండ్లుగా ఈ ప్రాంతంలో వ్యాపారం చేస్తున్నామని చిరు వ్యాపారులు తెలిపారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ఉండే స్థలాన్ని చూపాలని చిరువ్యాపారులు కోరుతున్నారు.



హస్తినాపురం డివిజన్ సాగర్ జాతీయ రహదారిపై మురుగు నీరు పారుతోంది. దీంతో వాహన దారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సాగర్ రోడ్ పై ఉన్న రాఘవేంద్ర హొటల్ నుండి ఒక పైప్ ద్వారా మురుగు నీరు రోడ్డుపైకి వదులుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్యను వెంటనే పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

నవతెలంగాణ - హస్తినాపురం



పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

- మేయర్ పారిజాత నర్సింహారెడ్డి

నవతెలంగాణ-బడంగ్‌పేట్

సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గ పరిధి బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 15వ డివిజన్‌లో ఉన్న అర్చిడ్ కాలనీలో చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం డిప్యూటీ మేయర్ ఇబ్రమ్ శేఖర్, మైనార్టీ చైర్మన్ అఫ్జల్‌తో కలిసి మేయర్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఎంతో కృషి చేస్తుందన్నారు. రోడ్డు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

ఫస్ట్ రియాల్టీ కాన్‌క్లేవ్ అండ్ ఎక్సలెన్స్ అవార్డులు-2024

నవతెలంగాణ-సిటీబ్యూరో

నగరంలోని నోవాటెల్ కన్వెన్షన్ సెంటర్‌లో ఫస్ట్ రియాల్టీ కాన్‌క్లేవ్ అండ్ ఎక్సలెన్స్ అవార్డ్స్-2024 మొదటి ఎడిషన్ ముగిసింది. హైదరాబాద్ రియల్ ఎస్టేట్‌కు చెందిన ప్రముఖులు, నాయకులు దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ ప్రొఫెషనల్‌లు నాలెడ్జ్ షేరింగ్ కాన్‌క్లేవ్‌లో చేరారు. సాయంత్రం అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అన్నూరాగ్ బాత్రా, చైర్మన్, బీడబ్ల్యూ బిజినెస్ వరల్డ్ మీడియా గ్రూప్, ఫౌండర్, ఎక్సేంజ్ 4



మీడియా గ్రూప్ తన ప్రారంభ ప్రసంగంలో రియల్ ఎస్టేట్ రంగం, హైదరాబాద్ రియల్ ఎస్టేట్ వృద్ధికి కేంద్రంగా ఉండటం గురించి తన సానుకూల భావాలను పంచుకున్నారు. గత దశాబ్దంలో హైదరాబాద్ దేశంలోనే ప్రముఖ రియల్ ఎస్టేట్ మార్కెట్‌గా ఎదిగిందని, శరవేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. రియాల్టీ సెగ్మెంట్ల అంతటా, వృద్ధి కనిపిస్తుంది. రియాల్టీ రంగం పరిపక్వత నగరాన్ని పెట్టుబడిదారులకు ఆకర్షణీయమైన గమ్యస్థానంగా మారుస్తోందన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

- కార్పొరేటర్ రంగా నరసింహా గుప్త



నవతెలంగాణ - చైతన్యపురి

చైతన్యపురి డివిజన్‌లోని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని కార్పొరేటర్ రంగా నరసింహా గుప్త అన్నారు. ఈ మేరకు మంగళవారం స్థానికులు, అధికారులతో కలిసి కార్పొరేటర్ మారుతినగర్ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతినగర్ కాలనీలో కొత్త యూజీడీ డ్రయన్ లైన్స్, వాటర్ లైన్స్ , కొత్త రోడ్స్ అవసరం ఉన్న దృష్ట్యా ఎస్టిమేషన్ చేసి, పనులు మొదలు పెట్టాలని అధికారులను ఆదేశించారు.

కాలనీలో ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకొస్తే..పరిష్కరించేందుకు తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ ఏఈ రోహన్ రెడ్డి, ఇంజినీరింగ్ ఏఈ పార్వతి, వర్క్ ఇనిస్పెక్టర్ రత్న సాయి, వాటర్ వర్క్స్ ఇనిస్పెక్టర్ సురేందర్, జవాన్ శ్రీకాంత్, శ్రీరాములు కాలనీవాసులు శ్రీనివాస్ కృష్ణ, ఉపేందర్, శివ, అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రేమే ఒక మాయ

- డా.హిప్నో పద్మా కమలాకర్, డా.పద్మజ, డా.పి.స్వరూపా రాణి



నవతెలంగాణ-సిటీబ్యూరో

నేటి టీనేజీకి ప్రేమ ఒక మాయలా కనిపిస్తుందని ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షురాలు డా.హిప్నో పద్మా కమలాకర్, డా.పద్మజ, డా.పి.స్వరూపా రాణి అన్నారు. ఫిబ్రవరి 14 నా ప్రేమికుల రోజు సందర్భంగా మంగళవారం డా.హిప్నో కమలాకర్స్ మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆ మాయలో పడి చాలా మంది తనువు చాలిస్తున్నారని వాపోయారు. ఈ నేల మీద మన ఉనికి సార్థకం కావాలంటే మనం ఎవరో ఒకరిని ప్రేమించాలన్నారు. చేతిలో చెయ్యివేసి, బరువైన క్షణాల్ని పంచుకునేందుకు జీవితంలో ఏదో ఒక చోట ఎవరో ఒకరు ఉండాలన్నారు. ఆ ప్రేమ స్పర్శ లేనిదే జీవితం లేదన్నారు.-1-4-3, హార్ట్ సింబల్, ప్రేమ, కాదల్, ఇష్క్, మొహొబత్, ఇవన్నీ టీనేజి పిల్ల లను ఉరూతలూగిస్తూంటాయన్నారు. ఈ ప్రేమకు నిర్వచనం ఏమిటో ఇంతవరకూ ఎవరూ కనిపెట్టలేని ఒక శాస్త్రీయ సత్యమన్నారు. యుక్తవయసులోకి వచ్చినవారికి ఒళ్ళు జలదరింపచేసే పదం ఒకటే "ప్రేమ"అన్నారు. క్రష్ భావాలు పెద్ద వాళ్ళల్లోకూడా అల్లుకుంటూ సాగే సంబంధంగా పరిగణించవచ్చునని తెలిపారు . ఈరోజుల్లో ప్రేమ వ్యామోహం లో మోసగించడం, మోసపోవడం ఎక్కువయ్యాయిని ఆవేదన వ్యక్తం చేశారు. చాలా మంది యువతులు తమ ప్రేమ కన్నా రేపటి కెరీర్ వ్యవహారాలకే ప్రాధాన్యత ఇవ్వడం ఆనందించే విషయమన్నారు. ప్రేమనేది ఎదుటివారు బాగుండాలని కోరుకునే విధంగా ఉండాలన్నారు.ప్రతి ఒక్కరిలో హాస్యం, ఓపెన్ మైండ్, భద్రత భావం ఉంటే ప్రేమ ఎప్పుడూ అద్భుతమైనదేనన్నారు.

మద్యం మత్తులో యువకుడిపై దాడి



నవతెలంగాణ- మలక్‌పేట్

మద్యం మత్తులో ఓ యువకుడిపై దాడి జరిగిన ఘటన దిల్‌సుఖ్‌నగర్‌లో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..మలక్‌పేట్‌లోని ఓ టెంట్‌హౌజ్‌లో జమీర్, శ్రీనివాస్‌లు పనిచేస్తున్నారు. సోమవారం రాత్రి దిల్‌సుఖ్‌నగర్‌లో సినిమాకి వెళ్ళారు. బయటకి వచ్చి సినిమా హాలు ఎదుట మద్యం సేవించారు. ఆ సమయంలో ఇద్దరికి మాట మాట పెరిగి ఘర్షణ పడ్డారు. ఈ నేపథ్యంలో జమీర్ మద్యం సీసా పగులగొట్టి శ్రీనివాస్‌పై దాడి చేశారు. అతనికి తీవ్ర గాయాలు కావడంతో జమీర్ అక్కడి నుండి పరారయ్యారు. గాయాలతో ఉన్న శ్రీనివాస్ చాదర్ఘాట్ పరిధిలో ఉన్న చెర్మస్ సమీపానికి వచ్చి కుప్పకులాడు. గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు శ్రీనివాస్‌ను ఉస్మానియా హాస్పిటల్‌కు చికిత్స నిమిత్తం తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

భవన నిర్మాణ కార్మికుడు మృతి

నవతెలంగాణ -నాగోల్

ప్రమాదవశాత్తు ఓ భవన నిర్మాణ కార్మికుడు మృతిచెందాడు. ఈ ఘటన నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..మహబూబ్‌నగర్ జిల్లా చీమలగుంటపల్లికి చెందిన పెద్దపూడి వెంకటేశ్వర్(40) తన భార్య, పిల్లలతో కలిసి సరూర్‌నగర్ డివిజన్ సాయి నగర్‌లో నివాసం ఉంటున్నాడు. భవన నిర్మాణంలో కాంక్రీట్ కార్మికునిగా మేసన్ నయిబ్ రసూల్ వద్ద పనిచేస్తున్నాడు. ఈ నెల 5న పసుమాముల గ్రామంలోని రేణుక వెంచర్లో జరుగుతున్న భవన నిర్మాణ స్లాబ్ పనికి వెంకటేష్ తన భార్యతో కలిసి వెళ్లాడు. స్లాబ్ పూర్తైన తర్వాత మేస్త్రి నయిబ్ రసూల్ కాంక్రీట్ లిఫ్టులో నుండి కర్రను తీసేయాలని వెంకటేశ్వర్‌కు చెప్పాడు. దానికి తీస్తుండగా ప్రమాదవశాత్తు కాలుజారి అక్కడ ఉన్న ఇటుకలలో పడిపోయాడు. దీంతో ఆయన మెడకు తీవ్ర గాయాలయ్యాయి. అతని భార్య లక్ష్మి అక్కడి కార్మికుల సహాయంతో అతన్ని దిల్‌సుఖ్‌నగర్‌లోని కమల ఆసుపత్రికి తీసుకెళ్లింది. ప్రాథమిక వైద్యం అందించిన అక్కడి వైద్యులు.. మెడ నరాలు పూర్తిగా దెబ్బతిన్నాయని వెంటనే నిమ్స్‌కు తరలించాలని సూచించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి సోమవారం అతను మృతిచెందాడు. గాయపడిన నా భర్తకు తగిన వైద్యం అందించడంలో నిర్లక్ష్యం వహించి, మృతికి కారణమైన రసూల్ నయిబ్, ఇంటి యజమాని నాగేశ్వరరావుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మృతుని భార్య లక్ష్మి ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి



- జీహెచ్ఎంసీ ఎంప్లాయిస్ యూనియన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఆలేటి ఎల్లయ్య

నవతెలంగాణ -హయత్‌నగర్

ఈ నెల 16న జరిగే దేశ వ్యాప్త కార్మిక సమ్మె, గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని జీహెచ్ఎంసీ ఎంప్లాయిస్ యూనియన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఆలేటి ఎల్లయ్య కార్మిక, ఉద్యోగ, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలకు పిలుపునిచ్చారు. జీహెచ్ఎంసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో హయత్ నగర్ ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర మంగళవారం కరపత్రాలను విడుదల చేవారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది ఏండ్లు గడుస్తున్నా రైతాంగ, కార్మిక వర్గ, ప్రజల సమస్యలను పరిష్కరించలేదని అన్నారు.

